**విజయవాడ క్రైం,అక్టోబరు 1,ప్రభాతవార్త:** ఈ నెల 2వ తేదీ నుండి దసరా శరన్నవరాత్రులు జరుగనున్న సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు పేర్కొ న్నారు. హైదరాబాద్ నుండి చెన్నై వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్,నార్కెట్ పల్లి,నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగు రాళ్ళ, అద్దంకి,మేదరమెట్ల మీదుగా చెన్నైకు చేరుకోవాలని తెలిపారు. తేలిక వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రింగ్,గొల్లపూడి వై జంక్షన్,స్వాతి జంక్షన్, కనకదుర్గ ఫ్లై ఓవర్,పిఎన్‌బిఎస్ ఇన్‌గేట్, కృష్ణలంక హైవే,వారధి జంక్షన్,కనకదుర్గమ్మ వారధి,తాడేపల్లి మీదుగా చెన్నైకు వెళ్ళాలని తెలిపారు. చెన్నై నుండి హైదరాబాద్‌కు వెళ్ళే భారీ వాహనలు మేదరమెట్ల,అద్దంకి, పిడుగురాళ్ళ, మిర్యాలగూడ,నల్గొండ,నార్కట్‌పల్లి,హైదరాబాద్‌కు చేరుకోవాలన్నారు. తేలిక పాటి వాహనాలు చెన్నై,గుంటూరు, తాడేపల్లి, కనకదుర్గ వారధి,కృష్ణలంక హైవే,కనకదుర్గ ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్,గొల్లపూడి వై జంక్షన్,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాదు నుండి విశాఖకు వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్, ఇబ్రహీంపట్నంరింగ్,జి.కొండూరు,మైలవరం,నూజివీడు,హనుమాన్‌జంక్షన్,ఏలూరు,విశాఖపట్నం చేరుకోవాలన్నారు. హైదరాబాద్ నుండి విశాఖకు వెళ్ళే తేలికపాటి వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రిగ్,గొల్లపూడి వై జంక్షన్,అటికిన్‌సన్ హైస్కూలు రోడ్, ఊర్మిళానగర్, కబేళా సెంటర్,సివిఆర్ ఫ్లై ఓవర్,వైవి రావ్ ఎస్టేట్ సర్కిల్,పైపుల రోడ్,కండ్రిక జంక్షన్,ఓఆర్ఆర్ బొడ్డపాడు ఆర్‌యుబి,ఔటర్ రింగ్ రోడ్,ముస్తాబాద,బీబీ గూడెం,చిన్న అవుటపల్లి,16వ నెంబరు జాతీయ రహదారి మీదుగా విశాఖకు చేరుకోవాలని తెలిపారు. విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు వెళ్ళే భారీ వాహనాలు వాహనాలు ఏలూరు,హనుమాన్‌జంక్షన్, నూజివీడు,మైలవరం,జి.కొండూరు,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళాలని తెలిపారు. విశాఖ నుండి హైదరాబాద్‌కు వెళ్ళే తేలికపాటి వాహనాలు విశాఖపట్నం,ఏలూరు, హను మాన్‌జంక్షన్,గన్నవరం, చైతన్య టెక్నోస్కూలు కటింగ్,కోనయ్య చెరువు,బీబీ గూడెం, ముస్తాబాద,నున్న ఆర్‌యుబి సర్వీస్ రోడ్,కండ్రిక జంక్షన్,పైపుల రోడ్,వైవిరావ్ ఎస్టేట్,పాముల కాలువ ఓఆర్ఆర్ ఆర్‌యుబి సర్వీస్ రోడ్,షబాద్ ఆర్‌యుబి సర్వీస్ రోడ్,గొల్లపూడి వై జంక్షన్,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోవాలని తెలిపారు. విశాఖ నుండి చెన్నై వెళ్ళే భారీ వాహనాలు విశాఖపట్నం,హనుమాన్‌జంక్షన్ బైపాస్,గుడివా,పామర్రు,అవనిగడ్డ,పెనుమూడి వంతెన ,రేపల్లె,బాపట్ల,చీరాల, త్రోవగుంట,ఒంగోలు మీదుగా చెన్నైకు వెళ్ళాల న్నారు. తేలికపాటి వాహనాలు విశాఖపట్నం, గన్నవరం నిడమానూరు,రామవరప్పాడు రింగ్,మహానాడు జంక్షన్,బెంజి సర్కిల్ పాత ఫ్లై ఓవర్,స్క్రూ బ్రిడ్జి,వారధి జంక్షన్,కనకదుర్గ వారధి జంక్షన్,తాడేపల్లి మీదుగా చెన్నై వెళ్ళాలని తెలిపారు. ఒకవేళ రామవరప్పాడు రింగ్ వద్ద భారీ ట్రాఫిక్ ఉంటే అక్కడి నుండి ఎనికేపాడు పావని కటింగ్,తాడిగడప 100 అడుగుల రోడ్,తాడిగడప సెంటర్,ఎంజి రోడ్,బెంజి సర్కిల్,స్క్రూ బ్రిడ్జి,వారధి జంక్షన్,కనకదుర్గ వారధి జంక్షన్,తాడేపల్లి మీదుగా చెన్నై వైపుకు మళ్ళించబడతాయని ఆయన స్పష్టం చేశారు. చెన్నై నుండి విశాఖ వెళ్ళాల్సిన భారీ వాహనాలు చెన్నై,ఒంగోలు ,త్రోవగుంట,చీరాల,బాపట్ల,రేపల్లె,పెనుమూడి వంతెన,అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్‌జంక్షన్ బైపాస్,ఏలూరు మీదుగా విశాఖపట్నంకు చేరుకోవాలని తెలిపారు. తేలికపాటి వాహనాలు చెన్నై, విశాఖపట్నం, గుంటూరు,కనకదుర్గ వారధి, వారధి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిల్ న్యూ ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్, రామవరప్పాడు రింగ్,నిడమానూరు,


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/ bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

SCAN ME

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-10-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL8091069, 8676853. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8687816, 8810228. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7390338, 8568993, 8618908, 8713348, 8767072, 8766065, 8794681, 8813934, 8835607. శృంగవరపు - కోట; PBW6SGL8435762, 8643852, 8755711, 8823005. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL8825681. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL8678371, 8678529, 8766040, 8778159. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 8409605, 8584993, 8643536, 8643305, 8656209, 8676567, 8676807, 8693596, 8805550, 8808864. వైజాగ్ - మధురవాడ; PI93SGL8701150, 8752931. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL8657524, 8674089, 8754322, 8766703, 8809840, 8838835, 8838641, 8838979, 8834919, 8839665. (14-10-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL8627765, 8675177. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8514025, 8532586, 8551528, 8572076, 8579655, 8658277, 8671369, 8808183. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PE01SGL8544391, 8550441, 8619103, 8682888, 8699067, 8707769, 8775759, 8790752, 8807278. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL8184632, 8566730, 8644511, 8665889, 8694732, 8806215. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8217376, 8217207, 8571133, 8567892, 8601079, 8606330, 8624773, 8628293, 8629805, 8625047, 8658436, 8658168, 8660576, 8672500, 8688981, 8722381, 8741627, 8749958, 8749478, 8749677, 8768241, 8780464, 8791292, 8813633, 8825706, 8826053, 8836996, 8835880, 8840383, 8840156, 8835968, 8834886. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL8527581, 8593423, 8619438, 8674813, 8695131, 8712872, 8763908, 8808915, 8808319. వైజాగ్-పాత గాజువాక; PB47SGL8577679, 8671528, 8723920, 8766592, 8767027, 8812990, 8805372, 8826549, 8834292, 8834508, 8835509, 8837255, వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL8555792, 8608241, 8617131, 8624291, 8629060, 8643631, 8656381, 8729542, 8729905, 8729777, 8729685, 8736658, 8765222, 8809835. (15-10-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL8527531, 8814125, 8834548. గుడివాడ; P563SGL6282590, 8606708, 8602416, 8615138, 8615512, 8615763, 8626569, 8642941, 8662338, 8707442, 8764225, 8826416. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL8712863, 8773510. సుళ్ళూర్‌పేట-పాండు రంగ స్ట్రీట్; PBW7SGL8528398, 8565821, 8570590, 8616563, 8623980, 8714023, 8737061, 8765997, 8796725, 8808339, 8806199, 8822480. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8565857, 8571955, 8581240, 8665096, 8686232, 8688655, 8728042. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8544281, 8550728, 8644994, 8678526, 8740590, 8754336, 8756485, 8806585, 8827626, 8827371, 8828047. విజయవాడ-మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8606261, 8709291, 8768063, 8768362, 8807145. వైజాగ్ - బీజీఎల్; P408SGL8525874, 8532826, 8529020, 8543377, 8540063, 8545496, 8541648, 8540605, 8545350, 8550809, 8552883, 8580110, 8603789, 8613758, 8617494, 8616454, 8652234, 8652584, 8688012, 8688289, 8707143, 8723441, 8735924, 8751186, 8762107, 8793594, 8811892, 8826729, 8827783, 8827787, 8838586, 8842160, 8841757, 8839004, 8838709. వైజాగ్-డాబాగార్డెన్స్; PI55SGL8549627, 8583525, 8589912, 8666171, 8666456, 8780310. వైజాగ్-పెందుర్తి; PI92SGL8424505, 8543309, 8539729, 8571543, 8582512, 8614303, 8641667, 8654281, 8668481, 8661469, 8677436, 8683954, 8685777, 8683303, 8689863, 8694489, 8713183, 8715869, 8736991, 8737473, 8751959, 8757022, 8748018, 8749931, 8767483, 8766934, 8761789, 8805075, 8818933, 8838772, 8838639, 8834748, 8837349. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL8566110, 8811843. (16-10-24) చీరాల-సంత బజార్; P6R9SGL8531896, 8570665, 8662335, 8662483, 8677094, 8676695, 8677209, 8676883, 8780222, 8787989. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL8551170, 8706475, 8808032. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8279550, 8585433, 8619258, 8695597, 8809121, 8810691. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL8534005, 8615241, 8615026, 8628185, 8717142, 8715154, 8753742, 8769631, 8769495, 8765731, 8781246, 8827376, 8841442. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8554283, 8725425, 8808226, 8808440, 8836965. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8672343, 8672577, 8775349. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; P525SGL8069632, 8604142, 8750915, 8789997, 8838298. జయంవాడ-భవానీపురం; PMB1SGL8539497, 8571622, 8780380. విజయవాడ-గురునానక్ కాలోనీ; PGH4SGL8543427, 8551106, 8639051, 8735257, 8837308. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8617357, 8645893, 8663306, 8701758, 8778968. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8552240, 8555684, 8694979, 8712181, 8713849, 8725850, 8812125. (17-10-24) జంగారెడ్డిగూడెం-ఏలూరు మైన్ రోడ్; PU29SGL8540561, 8571854, 8641064, 8644548, 8665382, 8711194, 8723891, 8726832, 8749941, 8795284, 8795131, 8794899, 8807785, 8838880, 8835322, 8835502. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL8628324, 8628217, 8628062, 8661719, 8766389, 8810454. నెల్లూరు; P468SGL8320471, 8551164. పీలేరు - కడప రోడ్; PEG3SGL8584141, 8583771, 8584259, 8612465, 8644923, 8658935, 8671842, 8775721, 8776197, 8792107, 8835673, 8834726, 8835537. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8542413, 8569935, 8565952, 8592814, 8619253, 8638820, 8699998, 8714181, 8742379, 8755709, 8826277, 8839626. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL8690485, 8684926, 8688306, 8755391. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8227042, 8526158, 8603191, 8684493. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8187871, 8189864, 8191930, 8212183, 8607439, 8724957, 8735594, 8736717, 8750090, 8766023, 8764182, 8774274. వైజాగ్- కూర్మన్నపాలెం; PI57SGL8552057, 8605752, 8672120, 8688163, 8725736, 8738048, 8735591, 8748125, 8794690, 8805850, 8823695. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8616483, 8642082, 8645001, 8748151. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8528528, 8531754, 8601574, 8618583, 8696160, 8700973, 8790333, 8792697. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL8574233, 8574572, 8605544, 8599992, 8619147, 8628652, 8695519, 8742837, 8792616, 8810903. (18-10-24): గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8822247. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL8664143, 8666332, 8663896, 8823839, 8838227, 8839238. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 8539551, 8565218, 8591314. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL8533828, 8537572, 8551789, 8591684, 8591080, 8601382, 8668260, 8673078, 8673716, 8677682, 8683913, 8684584, 8684720, 8683554, 8697939, 8698143, 8694586, 8836941, 8837703, 8839173. తుని - సినిమా రోడ్; PBW9SGL8590772, 8592550, 8667496, 8667936, 8708551, 8740894, 8814647. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8651986, 8790298. (21-10-24) నరసారావుపేట్-అరుండేల్‌పేట్; P6W7SGL8614217, 8612255, 8614757, 8614870, 8614423, 8645855, 8642744, 8672055, 8675877, 8677215, 8688893, 8697720, 8697226, 8714879, 8736518, 8752607, 8752058. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8687406, 8722970. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL8297692, 8618168, 8734610. (22-10-24): GUDUR; గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL8738556, 8752402. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8812630. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL8738693. తిరుపతి; P442SGL8223622, 8538995, 8538740, 8542480, 8542321, 8542029, 8538870, 8557111, 8707061, 8707649, 8778854. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL8600408, 8825785.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



# ఇష్టారాజ్యంగా బదలీలు చేస్తే మేము చూస్తూ ఊరుకోవాలా?

## ఆనం అరుణమ్మ ఫైర్

### వాడి వేడిగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మీడియా సమావేశం

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలోని చైర్ పర్సన్ చాంబర్‌లో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఆగస్టు 17వ తేది నా బదిల కోసం రాష్ట్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని అందుకు సంబందించి నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన బదిలీలలో గత సిఈవో కన్నమ నాయుడు, గత డిప్యూటీ సిఈవో బి. చిరంజీవి బదిలీలలో భాగంగా ఎంపిడివోల బదిలీలను తమ దృష్టిలో ఉంచి నోట్ ఫైల్ పై అప్రూవల్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. పరిపాలన అధికారులు సీనియర్ నాయకులు, జూనియర్ సహాయకులు మిగతా సిబ్బంది యొక్క నోట్ ఫైల్ తమ వద్దకు అప్రూవల్‌కు పెట్టలేదని ఆ విషయం అడగగా ఫైల్ పంపిస్తామని చెప్పి పంపకుండా పరిపాలన అధికారులు సీనియర్ నాయకులు బదిలీలు సిఈవో, డిప్యూటీ సిఈవో కొత్తగా నియమింపబడి వారిని కూడా వారి వ్యక్తిగత అవసరాలను బదిలీల జీవో తర్వాత పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను కూడా ఆ బదిలీలో చేర్చడం జరిగిందని చైర్ పర్సన్ తెలియజేశారు. ఈ విషయం అడిగినందుకు గాను బదిలీల నోట్ ఫైల్ అధ్యక్షులుకి పెట్టకుండా వారే బదిలీలు చేసి అధ్యక్షులు సంతకం లేకుండా నోట్ ఫైల్‌ను బదిలీల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఆదేశించారు. ప్రతి ఒక్క నోట్ ఫైల్ పై జడ్పీ చైర్ పర్సన్ సంతకం తప్పనిసరిగా ఉండాలని లేకుంటే ఆ నోట్ ఫైల్ చెల్లుబాటు కాదని అరుణమ్మ తెలిపారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ గౌరవాన్ని భంగం కలిగించిన వారి చర్యలను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ని, పంచాయితీరాజ్ కమిషనర్, పంచాయితీరాజ్ శాఖ వారి దృష్టికి లేఖలు ద్వారా తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైతే అధికారులు ఈ అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీలను రద్దు చేయవల్సిందిగా కోరారు. యధావిధిగా జడ్పీ చైర్ పర్సన్‌కి, రాజ్యాంగ బద్ధంగా సంప్రదించిన అధికారులను యధావిధిగా కొనసాగించాలని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో మర్రిపాడు జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కొండాపురం జడ్పిటిసి వెంకట్రావు, ఆత్మకూరు జడ్పిటిసి ప్రసన్న, గూడూరు జడ్పిటిసి యామిని, పెళ్లకూరు జడ్పిటిసి ప్రిస్కిల్లా, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీనెయ్యి ఘటనలో 'సిట్' విచారణకు బ్రేక్!

## - అందరి దృష్టి సుప్రీంకోర్టు రేపటి తీర్పుపైనే

**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... ఏడు కొండల వేంకటేశ్వర స్వామి లడ్డూప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ అయ్యిందనే వివాదం రేగడంతో విచారణకు రాష్ట్రప్రభుత్వం నియమించిన "ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)' 'బ్రేక్ పడింది. భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ కల్తీనెయ్యికేసులో ఆధారాలు లేవనే నెపంతో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలతో దర్యాప్తు వేగవంతం చేసిన సిట్ అధికారాలకు తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ స్వయంగా రాష్ట్ర డిజిపి సిహెచ్.ద్వారకతిరుమలరావు మంగళవారం మధ్యాహ్నం తిరుమలలో కీలక ప్రకటన చేశారు. మూడురోజులు సిట్ విచారణనుండి తప్పుకుందన్నారు. ఆ తరువాత 3వతేదీ గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చే తీర్పు ఆధారంగా కల్తీనెయ్యి ఘటనపై సిట్ బృందంలోని అధికారులు దర్యాప్తు చేయాలా? స్వయంప్రతిపత్తసంస్థ(సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో)తో విచారణ చేయిస్తారా అనేది తెలుస్తుందని అన్నారు. డిజిపి స్వయం ప్రకటనతో కల్తీనెయ్యి బాగోతంపై విచారణ ఆగిపోయినట్లేనని టిటిడి వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలపై వైసిపి నాయకులు సానుకూలంగా స్పందించి ,కల్తీనెయ్యి బాగోతంలో జంతువుల కొవ్వులు కలపడం, ఇతరత్రా ఆహారపదార్థాల నూనె కలిపారనే ఆరోపణలు తప్పని వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు అనుగుణంగా టిటిడిలో కల్తీనెయ్యి కేసు విచారణను స్టాప్ చేశామని కొన్నిగంటల్లోనే మంగళవారం మధ్యాహ్నం డిజిపి కీలక ప్రకటన ఇప్పుడు టిటిడి ,శ్రీవారిభక్తుల్లో పలు రకాల అనుమానాలకు చర్చకు దారితీసింది. సుప్రీంకోర్టులో గురువారం విచారణ చేపట్టి వెలువడించనున్న తీర్పు ఇప్పుడు కీలకంగా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూవిషయంలో రాజకీయాలు చేయొద్దంటూ సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వానికి సూచించడం మరింత ప్రత్యేకతగా మారింది. ఇప్పుడు కల్తీనెయ్యిఘటనపై గత మూడురోజులుగా సిట్ బృందంలోని గుంటూరు ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం డిఐజి గోపీనాథజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు,తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, ముగ్గురు డిఎస్పీలు, నలుగురు సిఐలు తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్ల




పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్ల సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టిసారించారు. వీటిపై సంబంధిత విభాగం అధికారులు, ఉద్యోగులను విచారణ చేసి కీలకమైన సమాచారం కూడా రాబట్టారు. ఇదే సమయంలో పోటులో పనిచేసే వైష్ణవ బ్రాహ్మణులు ,తమిళనాడులోని దిండిగల్ ఏఆర్ డైరీ పరిస్థితులపై అధ్యయనం చేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును పలువురు ఆశ్రయించడంతో విచారణ చేసి కల్తీనెయ్యి ఘటనపై ధర్మాసనం చేసిన వ్యాఖ్యలతో సిట్ దర్యాప్తు కొనసాగిస్తే తలెత్తే పరిణామాలపై ఊహించిన ప్రభుత్వం వెంటనే తాత్కాలికంగా విచారణకు బ్రేక్ వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, రాష్ట్రప్రభుత్వం న్యాయవాదులు చేసిన సూచనలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజిపి తెలిపారు. గురువారం చేపట్టే విచారణతో ఇచ్చే తీర్పుపై సిట్ దర్యాప్తు ఆధారపడి ఉంటుందని ఆయన తేల్చేశారు. మరోవైపు రాష్ట్రప్రభుత్వం కూడా ఎంతో పవిత్రమైన లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనె కలిపి కల్తీనెయ్యి వినియోగించారని దీనిపై సిబిఐ దర్యాప్తుకు అభ్యంతరాలు లేవని సూచాయప్రాయంగా అభిప్రాయాన్ని స్పష్టం చేసిన సమయంలో సిట్ దర్యాప్తు నిలుపుదల మాత్రం కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే విష యంపై సుప్రీంకోర్టు వ్యాఖ్య లతో..."కింకర్తవ్యం ఏమిటీ! ?కల్తీనెయ్యి వివాదం విచారణ లో "సిట్"కు ప్రత్యామ్నాయం వస్తుందా?? అనే ప్రత్యేక కథనం "వార్త"మంగళవారం ప్రచు రించింది. ఇదే నిజం చేస్తూ డిజిపి ద్వారక తిరుమల రావు కీలక ప్రకటన స్పష్టత నిచ్చింది. ఇప్పుడు తిరుమలలో దేవుని లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగి స్తుండటంతో 3.50లక్షల లడ్డూలు రుచిగా, నాణ్యతగా ఉన్నాయని లక్షలాదిమంది శ్రీవారి భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు కోకొల్లలుగా చేసిన విషయం విదితమే. కల్తీనెయ్యి ఘటనపై సుప్రీంకోర్టు ధర్మాసనం కేసు పూర్వా పరాలు పరిశీలించి, విచారణ అనంతరం వెలు వడించనున్న తీర్పుదేశంలోని శ్రీవారి భక్తుల్లోనేగాక తిరుమలతిరుపతి దేవస్థానం ఉద్యోగుల్లో కూడా ఉత్కంఠగా మారింది.

# పొన్నేరీ భూముల్లో తాటి చెట్లు తొలగించాలి

## ఆలయ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం, భూములను పరిశీలించిన ఇఒ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన భూములకు పొన్నేరి భూములు కోట్లు రూపాయలు విలువ చేస్తాయని అభిప్రాయపడ్డారు.వాటిని కాపాడటానికి మంగళవారం తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, ఇఇ మురళీధర్‌రెడ్డి,ఎఇఒ సతీష్‌మాలిక్‌లు పొన్నేంరి భూములను పరిశీలించారు.అక్కడ రెవెన్యూ అధికారి,గ్రామ సర్పంచ్‌లతో కలసి పరిశీలించారు.ఆలయ ఆస్తుల పరిరక్షనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పొన్నేరి భూములు విలువైనవని వాటిని కాపాడటానికి ఎంతో భారంగా మారిందని అభిప్రాయపడ్డారు. అక్కడ ఉన్న తాటిచెట్లు ఫలసాయాన్ని ఇవ్వటం లేదని,ఆలయానికి ఎలాంటి ఆదాయాలుండటం లేదన్నారు.



పొన్నేరి భూములను పరిశీలిస్తున్న ఇఓ చంద్రశేఖర్ ఆజాద్,పక్కన ఇఇ మురళీధర్ రెడ్డి

**పొన్నేరి భూముల పరిరక్షణకు చర్యలు : ఇఓ** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన పొన్నేరి భూముల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకకుంటున్నట్లు ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. ఈ భూములకు సంబంధించి తాను స్వతహాగా పరిశించినట్లు తెలిపారు.ఇక్కడ భూముల విలువ కోట్లలో ఉంది. అయితే ఇక్కడ భూముల పక్కన పోర్టులు ఉండటంతో భూముల విలువ పెంచటానికి మధ్యలో 60అడుగుల రోడ్డుకు గతంలో అనుమతించినట్లు రికార్డులున్నాయని తెలిపారు.దీంతో భూముల విలువ అంచనా కట్టలేకున్నామన్నారు.కాగా తమ భూముల్లో 'తాటి చెట్లు' తొలగించాల్సి ఉందన్నారు. అవి తొలగిస్తే భూముల ద్వారా కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు ఎస్వీవి రామ్‌కుమార్, సురేంద్ర,ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 10గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది.

# పుణ్యక్షేత్రంలో ముస్తాబౌతున్న వాసవి అమ్మవారి ఆలయాలు

## రూ.30లక్షలతో మెట్లదారి పైకప్పు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నవరాత్రి మహోత్సవాలకు ముస్తాబౌతుంది.ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత వచ్చే మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి భారీ ఎత్తున నిర్వహించాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.దాంతో అధికారులు పరుగులు తీస్తున్నారు. కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్ళు మెట్లు దారిపై భక్తుల సౌకర్యార్థం ఎండలైనా వానలైనా ఇబ్బంది లేకుండా రూఫ్ వేస్తున్నారు. దాంతో ప్రత్యేక ఆకర్షణగా ఉంది. ఆలయానికి అనుబంధంగా ఉన్న అమ్మవారి ఆలయాలైన ముత్యాలమ్మగుడి,బంగారమ్మ గుడి,ఆలయంలోని మూలవిరాట్టు ముందు బొమ్మల కొలువును ప్రత్యేకాకర్షణలతో తీర్చి దిద్దాలని ఆదేశించారు.ఈ ఏర్పాట్లలో ఆలయ సిబ్బంది తలమునకలై ఉన్నారు.

**వాసవి అమ్మవారి ఆలయాలు ముస్తాబు:** శ్రీకాళహస్తిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాలు దసరా ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి. పట్టణంలోని బహదూరుపేట, కొత్తపేట, బజారువీధుల్లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్ల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసారు.ఇప్పటికే ఈ ఆలయం వద్ద పెద్ద పెద్ద చలువ పందిళ్ల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు. ఉత్సవాల్లో ఏ రోజు ఏ రోజు ఏ అలంకారం చేయాలో ఖరారు చేసారు.ఈ ఆలయాల్లో పాలకమండలితో పాటు వాసవి మహిళా సంఘం వాసవి యువజన సంఘం సంయుక్తంగా కార్యక్రమాలను విజయవంతం చేయటానికి ప్రణాళికలు రూపొందించారు.

**కనకాచలంపై ప్రత్యేక ఏర్పాట్లు:** దసరా ఉత్సవాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వేలాది మంది మహిళా భక్తులు పాల్గొంటారు. ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లును మంగళవారం ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఇఇ మురళీధర్‌రెడ్డితోనూ దేవస్థానం అధికారులతో కలసి పరిశీలించారు.ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మెట్లకు రూ.30లక్షలతో రూఫింగ్ చేయిస్తున్నారు.ఈ పనులు దాదాపూ పూర్తి కావచ్చింది.అలాగే కొండపై వెలసిన అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతితో ముస్తాబు చేసారు. కూలింగ్ పేయింటింగ్ వేయించారు. కొండపైనే కాకుండా మార్గమధ్యలో మండపం వద్ద కూడా మంచినీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కొండపైకి వచ్చే భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని దేవస్థానం సిబ్బందికి ఆదేశించారు.అంతేకాక పొంగళ్ళు పెట్టుకునే భక్తులకు అభిషేకాల్లో పాల్గొనే వారికి సాధారణ దర్శనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాల అమలుకు అధికారులు పరుగులు తీస్తున్నారు.



దుర్గమ్మకొండపైకి వెళ్ళె మెట్లపై రూఫ్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

# సిట్ కొనసాగుతుందా? సిబిఐ వస్తుందా!

**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది హిందు భక్తులు పవిత్రంగా,విశ్వాసంతో మొక్కి పూజించే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సమానంగా భావించే లడ్డూప్రసాదాల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే విషయం



శ్రీవారి భక్తులను కలవరపెట్టింది. ఈ సంచలన అంశంతో కేవలం ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లోనేగాక టిటిడి ఉద్యోగుల్లో కూడా అలజడి రేకెత్తించింది. అదే సమయంలో రాష్ట్రప్రభుత్వం కూడా కొన్ని ఆధారాలతో లడ్డూలకు కల్తీనెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. రెండువారాలుగా కల్తీనెయ్యిఘటన దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలను ,శ్రీవారిభక్తులను ఊపేస్తోంది. దీనిపై నిజానిజాలు తేల్చేందుకు ప్రభుత్వం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నుండి కల్తీనెయ్యి ఎలా జరిగింది, ఎప్పుడు, ఏ సంస్థ టెండర్‌దారుడు సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, ఇతరత్రా పదార్థాల నూనె కలిపారనే వివరాలు సేకరించింది. ఈ కల్తీనెయ్యి పరీక్షలను గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ(పరిశోధనశాల)నుండి సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని,అయితే కొన్ని రకాల ఆహారపదార్థాల నూనెలు కలిపారనేది టిటిడి అధికారులు వెల్లడించారు. ఇప్పుడు ఆ పరీక్షా ఫలితాల నివేదికలతో బాటు కల్తీనెయ్యితో తయారుచేసిన లడ్డూలను కూడా గుజరాత్‌లోని ల్యాబ్‌లోనే పరీక్షించి రిపోర్టులు తెప్పించుకున్నారనేది విశ్వసనీయ సమాచారం. ఈ అంశంపై టిటిడి వర్గాల్లో కూడా బలమైన విషయం చర్చజరుగుతోంది. కల్తీనెయ్యి లడ్డూలను కూడా గతంలోనే టిటిడి అధికారులు పరీక్షలకు పంపారనేది ఇప్పుడు గుప్పుమంటున్న విషయం. ఈ నివేదికలు ఆధారంగానే కల్తీనెయ్యి బాగోతం వెలుగు చూసిందనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదం తయారీలో గత ప్రభుత్వంలోని టిటిడి అధికారులు ,పోటులో కార్మికులు జంతువుల కొవ్వునూనె వాడారనే ఆరోపణలపై ఏర్పాటైన సిట్ తమస్థాయిలో గత మూడురోజులుగా విచారణ వేగవంతంచేసింది. సిట్ బృందంలోని ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్పీ హర్షవర్ధనరాజుతోబాటు మరో ఆరుమంది సభ్యులు కల్తీనెయ్యి బాగోతంపై అన్ని కోణాల్లో విచారణ చేసి కీలక ఆధారాలు సేకరించారని తెలుస్తోంది.తిరుమల లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర, ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తారు. లడ్డూధర 50రూపాయలు పెంచినా నాణ్యత లేదనేది గత ఐదేళ్ళలో భక్తుల అపరిమిత ఆరోపణలు. 175గ్రాముల బరువున్న లడ్డూలు గతంలోనే రోజుకు 3.50లక్షల వరకు తయారుచేశారు. 2021వ సంవత్సరం మార్చివరకు టిటిడికి లడ్డూల కోసం కర్నాటక మిల్క్‌ఫెడేషన్‌కు చెందిన కెఎంఎఫ్ నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా చేసింది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది. ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యి సరఫరా చేసుకునే టిటిడి నెయ్యినాణ్యత పరీక్ష ల్యాబ్ తిరుమలలోనే ఉంది.

తిరుమల లడ్డూలను నాణ్యతగా, రుచిగా తయారుచేయడంలో పోటువిభాగం కీలకం. అందిన ముడిసరుకులతో నాణ్యతగా, రుచిగా తయారుచేసేది వైష్ణవబ్రాహ్మణులే. పోటుపై తొలిరోజునుండే సిట్ బృందం దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూందీ కీలకం, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేస్తున్నారన్నారు.

# రేపు తాడిపత్రికి జెసి ప్రభాకర్‌రెడ్డి రాక

## - దసరా తర్వాత వెళ్తానంటున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి - వేడెక్కనున్న తాడిపత్రి రాజకీయం

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రిలో మళ్లీ రాజకీయం వేడెక్కే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే , తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఈ నెల మూడో తేదిన తాడిపత్రికి వస్తున్నారు. రెండు నెలల తర్వాత జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకు వస్తుండడంతో జిల్లా సరిహద్దు ప్రాంతమన గుత్తి సమీపంలోని బాటలో శుక్లమ గుడి వద్ద భారీ స్వాగతానికి ఆయన మద్దతు దారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డికి కొన్నేళ్ల క్రింద బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. రెండు నెలల కింద మళ్లీ గుండె సమస్యలు రావడంతో స్టంట్‌లు వేయించుకున్నట్లు తెలిసింది. కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోనే గత రెండు నెలల నుంచి విశ్రాంతి తీసుకుంటున్నారు. అప్పుడప్పుడు వీడియో సందేశాల ద్వారా తాడిపత్రి ప్రాంతం గురించి, రాజకీయాలు గురించి జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చారు.




వేదికపై ముఖ్య అతిథి బిఐఎస్ బి సుబ్రమ్మాణ్యం రెడ్డి, బిఐఎస్ అధికారులు

# తిరుపతిలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ మంగళవారం తిరుపతిలోని ఏకాంత్‌బ్లిస్‌లో ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మా షేర్డ్ విజన్ ఫర్ ఏ బెటర్ సస్టైనబుల్ డెవలెప్‌మెంట్ గోల్ 9 ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపై సాంకేతిక సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిడిఆర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ బి సుబ్రహ్మణ్యరెడ్డి పాల్గొని బిఐఎస్ ప్రాధాన్యతను ప్రస్తుతించారు. ఇతర ముఖ్య అతిథులుగా తిరుపతి కార్మిక శాఖ డిప్యూటి కమీషనర్ ఓంకారరావు, చిత్తూరు జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటి ఛీఫ్ ఇన్సెపెక్టర్ రామకృష్ణారెడ్డి. వక్తలుగా తిరుపతి ఐఐటి ఇంటర్నేషనల్ ఆఫీసర్ ఎస్‌బి హర్షవర్ధన్‌రెడ్డి, ఐఎస్‌బి మాస్టర్ టీచర్ డా వేంకట హర్షవర్ధన్ పాల్గొని ప్రసంగించారు. బిఐఎస్ సైంటిస్ , డిప్యూటి డైరెక్టర్ వివేక్‌వర్ధన్‌రెడ్డి ప్రసంగిస్తూ స్థిరమైన లక్ష్యాల సాధనకు ప్రమాణాల ఏర్పాటు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. కార్మిక ఆరోగ్యం, భద్రతలపై భారతీయ ప్రమాణాలను ఆయన వివరించారు. బిఐఎస్ యాప్ ద్వారా ఈ ప్రమాణాలను అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డి/జాయంట్ డైరెక్టర్ రమాకాంత్‌సాగర్, స్టాండర్డ్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ, పలువురు బిఐఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీకి నోటిఫికేషన్ జారీ

## - దరఖాస్తుల స్వీకరణ

**ఒంగోలు, ప్రభాతవార్త** :ఏపీ నూతన మద్యం పాలసీ నోటిఫికేషన్ జారీ చేసింది ప్రభుత్వం. వైఎస్ జగన్ సర్కార్ తీసుకొచ్చిన ప్రభుత్వ మద్యం పాలసీ విధానానికి స్వస్తి చెప్పాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ప్రభుత్వ మద్యం షాపులు మూత పడి ఈనెల 12వ తేదీ నుండి ప్రైవేటు మద్యం షాపులు అందుబాటులోకి రానున్నాయి. దసరా పండుగకు ముందే మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని ఇప్పటికే ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. సోమవారం అర్ధరాత్రి కొత్త మద్యం షాపులకు నోటిఫికేషన్ జారీ కావడంతో మంగళవారం నుండి 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. 11న 3396 షాపులకు లాటరీ తీస్తారు. దరఖాస్తు రుసుం రూ.2లక్షలుగా నిర్ణయించింది ఎక్సైజ్ శాఖ. లైసెన్స్ ఫీజులు రూ.50 నుంచి రూ.55 లక్షలు కొత్త పాలసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల కాళపరిమితితో నూతన మద్యం పాలసీకి ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేశారు. మంగళవారం ఉదయం 11గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తును ఆన్‌లైన్, ఆఫ్ లైన్ రెండు విధానాల్లో చేసుకునే వెసులుబాటు ఉంది. కాగా జిల్లాలో మద్యం వ్యాపారంపై కొంత మంది కూటమి నాయకులు అధిక ఆసక్తి చూపిస్తున్నారు. కొత్త పాలసీ ప్రకారం మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో బినామి పేర్లలో వాటిని దక్కించుకుని మద్యం వ్యాపారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలన్నది వారి ఆలోచనగా తెలుస్తోంది. దీనికి సహకరించాలంటూ ఎక్సైజ్ శాఖలో కొంత మంది అధికారులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ప్రచారం సాగుతుంది. అంతే కాదు ఇటీవల బదిలీల్లో సిఫార్సు లు లేఖలు ఇచ్చిన సందర్భంలోనే ఈ ప్రతిపాదనను వారు ముందుంచారని చెప్తున్నారు. మద్యం విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని అమలు చేసేందుకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ప్రైవేటు వ్యాపారులకు అప్పగించేలా కొత్త పాలసీని రూపొందించింది. దీని ప్రకారం జిల్లాకు 195 దుకాణాలు కేటాయించనున్నారు. అందుల్లో 14 దుకాణాలు కల్లుగీత కార్మికులకు, మిగిలిన వాటికి లాటరీల ద్వారా దుకాణం పొందవచ్చు. దుకాణం కోసం దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫీజు కింద రూ.2లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దుకాణం దక్కని పక్షంలో ఆ మొత్తం తిరిగి ఇవ్వరని కూడా స్పష్టం చేసింది. లైసెన్స్ ఫీజును ఏడాదిలో ఒకే సారి కాకుండా దశల వారీగా చెల్లించే వెసులుబాటును కల్పించడంతో దుకాణాలకు పోటీ ఎక్కువ అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు కూటమి పార్టీలో చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇటీవల ఎక్సైజ్ శాఖలో బదిలీలు జరిగిన సందర్భంలో అస్వదీయులైన అధికారులను కీలక పోస్టుల్లో నియమించేలా సిఫార్సు లేఖలు అందజేశారు. ఒక జిల్లా స్థాయి అధికారికి పలు ఆరోపణలు ఉన్నప్పటికి ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు ఆ వ్యక్తినే జిల్లా అధికారిగా తీసుకుని రావడానికి సిఫార్సు లేఖలు ఇవ్వడానికి విశేషం.

అదే సమయంలో దుకాణాలు తమకు వచ్చేలా సహకరించాలని కొందరు షరతు విధించినట్లు ప్రచారం జరుగుతుంది. బినామీలతో దుకాణాలకు దరఖాస్తు చేయిస్తామని కీలకమైన ప్రాంతాల్లో షాపులు దక్కేలా సహకరించాలని వారిని కోరినట్లు చెప్తున్నారు.

2-10Pg5.qxd:2-10Pg5.qxd 1/1/02 6:05 AM Page 1






# అమెరికా అధ్యక్ష ఎన్నికలకు 'మహా మంగళ'వారం

### అనేక దశాబ్దాలుగా అచ్చివచ్చిన రోజు

### నవంబరు మొదటి సోమవారం తర్వాత రోజునే దేశవ్యాప్తంగా పోలింగ్

### ఒకే రోజున ఎన్నిక జరగడానికి వీలుగా చట్టం అమలు

**వాషిగ్టన్, అక్టోబరు 1:** దశాబ్దాల కాలంనుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ప్రతినిధుల సభలకు జరుగుతున్న ఎన్నికలు కేవలం మంగళవారం రోజు మాత్రమే జరుగుతున్నాయి. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందనడానికి సుదీర్ఘ కథనమే ఉంది. వాస్తవానికి ఎన్నికల తేదీలు రాష్ట్రాలవారీగా కూడా మార్పులుంటాయి. కానీ 1845లో ఒక చట్టాన్ని ఆమోదించి అమెరికా పాలకులు అమలుకు తెచ్చారు. ఒకే రోజు దేశం మొత్తం ఎన్నిక జరిగే విధంగా చట్టాన్ని అమలుకుతెచ్చారు. మొదటగా ఈ చట్టాన్ని అధ్యక్ష ఎన్నికల్లో అమలుచేసారు. ఆ తర్వాత ఇదే చట్టాన్ని ప్రతినిధుల సభ ఎన్నికలకు కూడా అమలుచేసారు.ఇక అప్పటినుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు నవంబరు మాసం మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున మాత్రమే జరుగుతున్నాయి. ఇందుకు సుదీర్ఘ చరిత్ర కూడా లేకపోలేదు. 1845 నాటికి అమెరికా పూర్తిగా వ్యవసాయాధారిత దేశంగా కొనసాగుతోంది. రైతులు ఎక్కువ మంది వ్యవసాయ కార్మికులను పనుల్లోకి చేర్చుకునేవారు. ఎక్కువశాతం వ్యవసాయ పనులు ఉండటంతో నాట్లు వేయడం, కలుపుతీయడం, కోత,నూర్పిడి వంటి వాటితో బిజీగా ఉంటారు. పంటల సంరక్షణ తర్వాత నవంబరునెల మొత్తం వ్యవసాయ పనులు పూర్తి అయిపోతాయి. పైగా వాతావరణం కూడా అందుకు అనువుగా ఉంటుంది. అందువల్లనే నవంబరు మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజులననే అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. మరికొన్ని తేదీల్లో నిర్వహించాలని కూడా చూసారు. ఆదివారం అయితే అందరికీ సెలవు ఉంటుందని పోలింగ్ సంపూర్ణంగా ఉంటుందని భావించారు. అయితే ఆదివారం రోజున క్రైస్తవ భక్తులు ప్రార్థనలకు వెళుతుంటారు అందువల్ల ఓటింగ్శాతం అతి తక్కువగా ఉంటుందని ఆరోజును వదిలేసారు. ఇక పోగా బుధవారం అయితే అమెరికాలోని ఎక్కువ ప్రాంతాల్లో మార్కెట్ రోజుగా భావిస్తారు. రైతులంతా తమ వనయవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తెచ్చి విక్రయించుకుంటుంటారు. వీటికితోడు మార్కెట్లకు పోవడానికి ఒకరోజు సమయం కూడా అదనంగా పడుతుంది. గ్రామీణప్రాంతాల్లో అయితే సమీప పోలింగ్ కేంద్రం కొన్ని మైళ్ల దూరంలో కూడా ఏర్పాటవుతుంది. ఆటోమొబైల్ రంగం వృద్ధిచెందడానికి ముందున్న రోజుల్లో ఈ సుదూర పోలింగ్కేంద్రాలకు వెళ్లడం కూడా కష్టంగానే మారుతుండేది. అందువల్లప్రజలు ఆదివారం లేదా బుధవారాలను ప్రయాణరోజులుగా వినియోగించుకోని పక్షంలో ఎన్నికలరోజు సోమవారం లేదా గురువారాల్లో నిర్వహించకపోవడమే మంచిదన్న ఏకాభిప్రాయాన్ని సాధించారు. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా మంగళవారం అయితేనే అధ్యక్ష ఎన్నికలకు శ్రేయస్కరమని భావించి అధ్యక్ష ఎన్నికలను అప్పటినుంచి క్రమం తప్పకుండా నవంబరులో వచ్చే మొదటిసోమవారం తర్వాతరోజు అంటే మంగళవారం రోజున నిర్వహించడం అమలులోకి తెచ్చారు. నవంబరు ఒకటో తేదీన నిర్వహించవచ్చన్న భావనను పరిగణనలోనికి తీసుకున్నా అమెరికాలో అత్యధిక శాతం క్రైస్తవులు నవంబరు ఒకటవ తేదీని ఆల్సెయింట్స్డేగా భావిస్తారు. అలాగే వ్యాపారులు కూడా గత నెల వాణిజ్య చిట్టాపద్దులు లెక్కచూసుకోడానికి ప్రతినెలా ఒకటవ తేదీనే ఎంపికచేసుకుంటారు. అదువల్ల ఒకటవ తేదీ నిర్వహించడం కూడా సరికాదని ఆనాటి అమెరికా పాలకులు నిర్ణయించారు. మంగళవారం రోజు నిర్వహించడానికి కూడా కొందరు కొన్ని అడ్డంకులను ప్రస్తావించారు. ఇపుడు రోజులు మారాయని, రెండుశాతం కంటే తక్కువమంది అమెరికన్లు వ్యవసాయ రంగంలో ఉన్నారని, ఎక్కువమంది ఉద్యోగులు, కార్మికులు ఏడాది పొడవునా మంగళవారంరోజు కూడా పని చేస్తారని దీనివల్ల మంగళవారం పోలింగ్ నిర్వహణకు అడ్డంకులుతప్పవని వాదనలు వచ్చాయి. కొంతమంది అయితే వారాంతానికి ఎన్నికలు నిర్వహించుకోవడం మంచిదని సూచిస్తే మరికొందరు మంగళవారాన్ని మాత్రమే ఎన్నికల రోజుగా నిర్ణయించాలని సమర్థించారు. అంతేకాకుండా మంగళవారాన్ని అమెరికా మొత్తం ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని కూడా సూచించారు. అయితే ఈప్రతిపాదన కార్యరూపంలోకి రాకపోయినా ఇపుడు ఇమెయిల్ ద్వారాను, ముందుగా ఓటు హక్కు వినియోగించుకునే అవకా శాలు పెరగడంవల్ల ఎన్నికల రోజునే ఓటింగ్ వేయాలన్న ఆలోచనకు తక్కువ ప్రాధాన్యతలు వస్తూ ఉన్నాయి. మొత్తంగాచూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక శాతం నవంబరు మొదటిసోమవారం తర్వాతరోజున అంటే మంగళవారం రోజుననే ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ప్రతినిధుల సబకు ఓటింగ్కు కూడా ఈ మంగళవారం చట్టాన్ని అమలుచేసారన్నది కొందరు రాజకీయ పరిశీలకుల అధ్యయనంలో తేలింది.



# కొత్త ఎయిర్ చీఫ్ మార్షల్ బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భారత వాయుసేన అధిపతిగా ఎపిసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఉన్న ఎయిర్చీఫ్ మార్షల్ విఆర్చౌదరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. చౌదరి మూడేళ్లకాలం తర్వాత ఆ పదవి నుంచి వైదొలిగారు. ఎయిర్చీఫ్ మార్షల్ ఫ్లయింగ్ ఇన్స్ట్రక్టర్ అర్హతలున్న వ్యక్తి అయి ఉండాలి. టెస్ట్పైలట్గా అనుభవజ్ఞుడుగాను, ఐదువేల గంటలపాటు ఫ్లయింగ్ అనుభవం ఉండి ఉండాలి. ఫిక్స్డ్, రోటరి వింగ్ విమానాలను నడిపిన వ్యక్తి అయి ఉండాలి. ఆఫస్ మిగ్27 స్క్వాడ్రన్ను టెస్ట్పైలట్గా కొనసాగించారు. మిగ్ 20 మాస్కోశిక్షణ టీమ్కు నేతృత్వం వహించారు. 40 ఏళ్లపాటు ఆయనకు వాయుసేనలో సుదీర్ఘ అనుభవం ఉంది. నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్కు ప్రాజెక్టు డైరెక్టర్గా కూడా పనిచేసారు. అలాగే తేలికపాటి యుద్ధవిమానాలు తేజాస్ను ప్రవేశపెట్టేముందు సమగ్ర పరీక్షలు కూడా నిర్వహించారు. కొత్త విమానాలు వస్తే వాటి నిర్వహణ సామర్థ్యం కూడా పరిగణనలోనికి తీసుకుంటారు. కొత్త ఎయిర్మార్షల్ చీఫ్కు వీటన్నింటిపైనా అనుభవం ఉంది. అంతేకాకుండా సుదీర్ఘ పాలనానుభవంతోనే ఎయిర్చీఫ్ మార్షల్గా ఎపి సింగ్ ఎంపికయినట్లు తెలుస్తోంది,.

# 'కాంకర్ ది గలిలీ' దాడులకు హెజ్బుల్లా వ్యూహం

## అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం : ఇజ్రాయెల్

**జెరూసలేం, అక్టోబరు 1:** అక్టోబరు 7 తరహా దాడులకు వీలుగా హెజ్బొల్లా సన్నాహాలు చేసుకొంటోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. దక్షిణ లెబనాన్లో గ్రామాల్లోని ఇళ్లను రక్షణ చేసుకొని దాడులు చేయడానికి సిద్ధమైందన్నారు. 'ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని లెబనాన్ గ్రామాలను దాడులకు అనుగుణంగా సైనిక స్థావరాలుగా హెజ్బొల్లా మార్చేసింది. ఇక్కడి పథకానికి 'కాంకర్ ద గలిలీ' అని పేరు పెట్టింది. మా సరిహద్దుల్లో మరోసారి అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం' అని హగారీ పేర్కొన్నారు.

2006లో ఐక్యరాజ్యసమితి తీర్మానం 1701 ప్రకారం లిటాని నది దక్షిణ భాగంలో హెజ్బొల్లా సైనిక మోహరింపులపై నిషేధం ఉందని హగారీ గుర్తు చేశారు. ఈ ప్రాంతం లెబనాన్ దక్షిణ సరిహద్దుకు 30 కిమీ దూరంలో ఉందన్నారు. ఈ తీర్మానం చేసి 18 యేళ్లు దాటినా హెజ్బొల్లా దక్షిణ లెబనాన్లో ఆయుధాలతో తిరుగుతోందని విమర్శించారు. లెబనాన్ ప్రభుత్వం, ప్రపంచ ఇప్పటి వరకు హెజ్బొల్లాను మా సరిహద్దుల నుంచి దూరంగా పంపలేకపోయామని చెప్పారు. తమ కోసం ఆ పని తామే చేయక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. సోమవారం లెబనాన్ ప్రధాన మంత్రి నజీబ్ మికాతి మాట్లాడుతూ తాము 1701 తీర్మానాన్ని పూర్తిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. లెబనాన్ సైన్యాన్ని మాత్రమే లిటాని నది దక్షిణ భాగంలో మోహరిస్తామన్నారు.

**లెబనాన్లో అడుగుపెట్టిన 'డివిజన్ 98'**

ఇజ్రాయెల్ సైన్యంలో అత్యంత శక్తివంతమైన దళాల్లో ఒకటైన 'డివిజన్ 98' పారా ట్రూపర్ కమాండోలు సోమవారం రాత్రి దక్షిణ లెబనాన్లోకి అడుగుపెట్టారు.

దీనిని బ్రిగేడియర్ జనరల్ గయ్లెవి నాయకత్వం వహిస్తున్నారు. ఈ డివిజన్ హమాస్ గుండెకాయ వంటి 'ఖాన్ యూనిస్'ను ఆధీనంలోకి తెచ్చుకోవడంలో పనిచేసింది. డిసెంబరు 2023 నుంచి మార్చి 2024 వరకు అక్కడి పోరులో పాల్గొంది.

# మీరిప్పుడు డిజిటల్ అరెస్ట్ అయ్యారు!



## రూ.7 కోట్లు చెల్లించండి

## వర్ధమాన్ అధిపతికి సైబర్ టోపీ

**ముంబయి, అక్టోబరు 1:** సుప్రీంకోర్టు చీఫ్జస్టిస్ డివైచంద్రచూడ్గా ఫోజులిచ్చి వర్చువల్ కోర్టు హాల్ను ప్రతిబింబిచే విధంగా మాట్లాడి బోగస్ డాక్యుమెంట్లు చూపించి సాక్షాత్తూ వర్ధమాన్ గ్రూప్ యజమానినే బురిడీ కొట్టించిన సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనలో వర్ధమాన్గ్రూప్ అధిపతి ఎస్పీ ఓస్వాల్ ఏడుకోట్ల రూపాయలు మేరకు మోసపోయినట్లు ఆయనే స్వయంగా ఫిర్యాదు చేసాడు. ఆగస్టు 28, 29 తేదీల్లో ఓస్వాల్ గ్రూప్ అధిపతిని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకు గురిచేసి ఏడు కోట్లరూపాయలను అనేక ఖాతాలకు బదిలీచేయించుకున్నారు. పోలీసులు ఎట్టకేలకు గుర్తించి ఆ ఖాతాలన్నింటినీ స్తంభింపచేసి సుమారు ఐదుకోట్ల రూపాయల వరకూ రికవరీ చేయగలిగారు. 82యేళ్ల పారిశ్రామికవేత్త మాట్లాడుతూ సైబర్ ఒసగాళ్లు ఎంతగా తనను బెదిరించి సొమ్ములు ఎలా లాగేసుకున్నారో వివరించారు. మీపై మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో ఉందంటూ బెదిరింపులు ప్రారంభించినట్లు తెలిపారు. మొదట గతనెల 28వ తేదీ తనకు ఫోన్కాల్ వచ్చిందని మీరు 9నంబరు బటన్ ప్రెస్చేయకపోతే మీ ఫోన్ డిస్కనెక్ట్ అవుతుందని బెదిరించారు. తర్వాత 9 ప్రెస్చేస్తే ఆవిలవైపు వ్యకినత సిబిఐ కొలాబా ఆఫీసునుంచి మాట్లాడుతున్నట్లు చెప్పాడు. తనపేరిట కెనరాబ్యాంకు ఖాతా ఉందని చెప్పాడని అయితే ఆ ఖాతా తనది కాదని చెప్పినా మీపేరుమీదనే ఉందని ఈ ఖాతాపై కొన్ని ఆర్థిక అవకతవకలు జరిగాయని బెదిరించాడన్నారు. ఆ తర్వాత ఒక విడియోకాల్ కనెక్ట్చేసారని, .జెట్ ఎయిర్వేస్ ఛైర్మన్ నరేష్ గోయల్కేసుతో మీ బ్యాంకు ఖాతా లింక్ అయి ఉందని, మనీ లాండరింగ్కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారన్నారు. తనకు నరేష్ గోయల్ తెలియదని, ఆ ఖాతా తనది కాదని చెప్పినా వారు వినిపించుకోలేదని, మీ ఆధార్ వివరాలతో ఖాతా ప్రారంభించారన్నారు. తాను జెట్ఎయిర్వేస్లో ప్రయాణం చేసానని, గుర్తింపుకోసం చూపించి ఉండవచ్చని చెప్పానని ఓస్వాల్ చెప్పారు. తనను డిజిటల్ కస్టడీలో ఉంచినట్లు చెప్పారన్నారు. పూర్తిగా సహకరిస్తే ఈకేసునుంచి రక్షిస్తామని చెప్పారని, ఆదిశగా సహకరించాలని కోరారు. విడియోకాల్లో రాహుల్గుప్తా అనే వ్యక్తి తాను ప్రధాన విచారణ అధికారిగా చెప్పుకున్నాడని, నిఘాకు సంబంధించిన 70 రూల్స్ చెప్పాడని అంతేకాకుండా ప్రాధాన్యతా క్రమంలో దర్యాప్తు వెంటనే పూర్తిచేయాలని కోరుతూ లేఖ ఇవ్వాలని కోరారన్నారు.

తన బాల్యం, విద్యా, బిజినెస్ వివరాలు అన్నీ తెలుసుకు న్నారని, తన ఆస్తుల వివరాలు కూడా అడిగా రని, మా మేనేజర్ను అడిగి చెపుతానన్నారు. జాతీయ రహస్యాల చట్టంపరిధిలో కేసు ఉందని, ఎవ్వరికీ రివీల్ చేయవద్దంటూ బెదిరిం చారని, ఎవరికి చెప్పినా వెంటనే జైలుకుపోతా రన్నారు. సివిల్డ్రెస్లు వేసుకుని మెడలో ఐడి కార్డులు వేసుకున్నారని, వెనుకవైపు జాతీయ పతాకం కనిపించిందన్నారు. ఒక కోర్టురూమ్ను చూపించి చీఫ్జస్టిస్ డివైచంద్రచూడ్ ఈకేసు విచారణ చేస్తారని ఆదేశాలు జారీచేసారన్నారు. వాట్సాప్లో ఈ ఉత్తర్వులు పంపించారని, ఆ తర్వాత ఏడు కోట్లు వేరువేరు ఖాతాలకు డిపాజిట్ చేయాలని కోరారు. ఒక బోగస్ వారంట్ను కూడా ఓస్వాల్కు జారీ చేసారు. ఈడీ మోనోగ్రామ్, ఈడీ స్టాంపులు, ముంబయి పోలీస్ గుర్తులతో నీరాయ్కుమార్ సంతకంతో వచ్చిందని, ఇడి అసిస్టెంట్ డైరెక్టర్గా చెప్పుకున్నారని వివరించారు. మొత్తంగా దర్యాప్తు చేసిన ఆర్థికనేరాలు సైబర్ విభాగం మొత్తంగా 5.25కోట్లు రాబట్టగలిగారు. ఈ నేరంలో అంతర్రాష్ట్ర ముఠా ఉందని, ఇద్దరు నిందితులు అతను చౌదరి, ఆనంద్కుమార్లు అస్సాంలోని గువాహతినుంచి అదుపులోకి తీసుకున్నామని, వీరిద్దరు చిరువ్యాపారులన్నారు.

ఆనంద్కుమార్ విచారణలో తనకు సొమ్ములు అవసరమని, ఒక గ్యాంగ్ సభ్యులు తన ఖాతాను వినియోగించుకుంటామని, గేమింగ్ బహుమతుల నిధులు వేస్తామని, ఇం దుకు సంబంధించి వాటా వస్తుందని చెప్పారన్నారు. వెంటనే తన ఖాతాకు 9 కోట్ల 20లక్షలు వచ్చాయని, రెండుకోట్లు ఇస్తామ న్నారని ఆశచూపించినట్లు నిందితుల్లో ఒకరు చెప్పారు. మాస్టర్మైండ్ బ్యాంకు ఉద్యోగి రుమి కలితా కోసం గాలింపు చేపట్టారు. నిమ్మి భట్టా చార్య, అలోక్రంగి, గులామ్ ముర్తజా, జకీర్ల కోసం కూడా వేట ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసం పారిశ్రామికవేత్తకు భారీ మొత్తం టోపీ వేయడం ఇదే మొదటిసారి అని ముంబయి సైబర్ పోలీసులు వివరించారు.



# సోనమ్ వాంగ్చుక్ను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ సిఎం అతిశీ

## అడ్డుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్చుక్, ఆయన మద్దతుదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నిర్బంధంలో ఉన్న ఆయనను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఆప్ వర్గాలు వెల్లడించాయి. వాంగ్చుక్ ప్రారంభించిన యాత్ర లద్దాఖ్ నుంచి ఢిల్లీకి చేరుకునే క్రమంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. సింగు సరిహద్దులో ఢిల్లీ పోలీసులు వాంగ్చుక్తో సహా 120 మంది మద్దతుదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని వాంగ్చుక్ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆయనను కలిసేందుకు సిఎం అతిశీ బవానా పోలీస్ స్టేషన్కు వెళ్లగా ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. కాగా సోనమ్ వాంగ్చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్ప్రదేశ్కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. అయిదేళ్లక్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక వారి డిమాండ్లలో ప్రధానమైంది లద్దాఖ్ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించేకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. వాంగ్చుక్ను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్చుక్తో పాటు వందలమంది లద్దాఖీలను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ క్రమంలోనే ఆయనను కలిసేందుకు వెళ్లిన అతిశీని అడ్డుకున్నారు.



# లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారత జవాన్లు..

## పరిశీలిస్తామన్న కేంద్రం

**బీరుట్, అక్టోబరు 1:** ఇజ్రాయెల్, హెచ్బొల్లా మధ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరించినట్లు సెంటర్ ఫర్జాయింట్ వార్ఫేర్ స్టడీస్ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ అశోక్కుమార్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 120 కిలోమీటర్ల బ్లూలైన్ వెంబడి 600 మంది భారతీయ సైనికులను మోహరించారు. మన సైనికుల భద్రత చాలా ముఖ్యమైనది. ఆ ప్రాంతం నుంచి మన సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు. కానీ వారి శ్రేయస్సును తెలుసుకునేందుకు వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుంది. పశ్చిమాసియాలో భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు బహుముఖంగా ఉన్నాయి. ఇజ్రాయెల్తో మన సంబంధం ప్రత్యేకించి రక్షణ రంగంలో ముఖ్యమైనది. అయితే ఈ వివాదంలో ఇరాన్ భారత్కు సంబంధించిన విషయాలను క్లిష్టతరం చేస్తుంది. మా కనెక్టివిటీ ప్రాజెక్టులు ముఖ్యంగా చబహార్ పోర్టుకు ఇరాన్ కీలకం అని ఆయన పేర్కొన్నారు. ఇక, ఈ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే అది నేరుగా భారత్ ఆర్థికవృద్ధిని ప్రభావితం చేస్తుందని అశోక్కుమార్ అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్షీణిస్తే గల్ఫ్లో పనిచేస్తున్న 9 మిలియన్ల మంది భారతీయుల శ్రేయస్సు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. అదే విధంగా భారత్దేశీయ ఉత్పత్తులను రష్యా ఇతర వనరుల నుంచి దిగుమతులను పెంచడంతో సంభావ్య అంతరాలను తగ్గిస్తుందన్నారు. వివాదం ఎదురయ్యే ఏవైనా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ దౌత్యపరంగా నిమగ్నమై ఉండాలన్నారు.

# సర్పంచ్ కుర్చీకి రూ.2 కోట్లు.. వేలం పాటతో ఎన్నిక!

**చండీగఢ్, అక్టోబరు1:** పంజాబ్లో మరికొన్ని రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని స్థానాలు ఏకగ్రీవమైనట్లు ప్రకటనలు వచ్చాయి. అయితే ఈ పోలింగ్ ప్రక్రియతో సంబంధం లేకుండా ఓ గ్రామంలో సర్పంచిని వేలం పాటలో ఎన్నుకోవటం గమనార్హం. ఇందులోఈ పదవి ఏకంగా రూ. 2కోట్లు పలకడం తీవ్ర చర్చనీయాంశమైంది. గురుదాస్పుర్లోని హార్దోవల్ కలన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఊరి సర్పంచి పదవి కోసం వేలం పాట నిర్వహించారు. రూ.50 లక్షలతో వేలం మొదలవగా స్థానిక బిజెపి నేత ఆత్మాసింగ్ ఏకంగా రూ.2 కోట్లు పాడారు. గ్రామానికి ఎవరు ఎక్కువ నిధులు ఇస్తారో వారినే సర్పంచిగా ఎన్నుకుంటారని సదరు నేత చెబుతున్నారు. వేలం పాటకు గడువు ముగిసింది. ఇప్పటివరకు ఆత్మాసింగ్ మాత్రమే అత్యధిక బిడ్డింగ్ వేయడంతో ఆయననే సర్పంచ్గా ఏకగ్రీవం చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వేలం పాట ఎన్నికపై రాజకీయంగా తీవ్ర దుమారం మొదలైంది. ఇది బహిరంగ అవినీతి. ఇలాంటి ఎన్నిక అధికారికం కాదు. దీనిపై దర్యాప్తు చేసి బాధ్యులను జైలుకు పంపాలి అని కాంగ్రెస్ నేత ఒకరు డిమాండ్ చేశారు. ఇది వివాదాస్పదం కావడంతో దీనిపై దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు సర్పంచి ఎన్నికకు ఆత్మాసింగ్ నామినేషన్ దాఖలు చేయడం గమనార్హం.

అయితే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి పదవికి ఇలా వేలంపాట నిర్వహించడం ఇదే తొలిసారికాదట. ఇటీవల బఠిండాలోని గెహ్రి బత్తార్ గ్రామంలోనూ ఇలాగే వేలం ప్రక్రియ నిర్వహించగా అత్యధికంగా రూ.60 లక్షలు పలికినట్లు వార్తలు వచ్చాయి. అయితే విజేతపై అక్కడ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. పంజాబ్ వ్యాప్తంగా 13,237 సర్పంచి స్థానాలకు అక్టోబర్ 15న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లను సమర్పించేందుకు అక్టోబర్ 4వ తేదీ తుది గడువు. పోలింగ్ ముగిసిన తర్వాతే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# న్యాయం కంటే స్వేచ్ఛనే ఎంచుకున్నా: వికీలీక్స్ అసాంజె




**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** అమెరికా సైనిక రహస్యాలను బహిర్గతం చేశాడన్న ఆరోపణలపై జైల్లో ఉన్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె ఈ ఏడాది జూన్లో విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తొలిసారి మాట్లాడిన ఆయన తన స్వేచ్ఛను రక్షించేందుకు న్యాయ, చట్టపరమైన ప్రయత్నాలు సరిపోలేదని, అందుకే అమెరికా గూఢచర్య ఆరోపణలపై తన నేరాన్ని అంగీకరించారన్నారు. ఐరోపా పార్లమెంట్ చట్టసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన పలు కారణాలతో తాను జైలు నుంచి విడుదల కాలేదని, జర్నలిజం నేరాన్ని అంగీకరించినందునే తనకు స్వేచ్ఛ లభించిందన్నారు. నేను చివరకు అవాస్తవిక న్యాయం కంటే స్వేచ్ఛను ఎంచుకున్నా. జర్నలిజం, విశ్వసనీయ వర్గాల నుంచి సమాచార సేకరణ, వాటిని బహిర్గతం చేశానని అంగీకరించినందునే జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. జర్నలిజం నేరం కాదు. స్వేచ్ఛాయుత, సమాచార సమాజానికి మూలస్తంభం. ముఖ్య అంశం ఏమిటంటే తమ విధులను నిర్వర్తిస్తున్నందుకు జర్నలిస్టులను విచారించవద్దు అని ఐరోపా కౌన్సిల్లోని న్యాయ, మానవహక్కుల వ్యవహారాల కమిటీ ముందు జూలియన్ అసాంజె చెప్పారు. స్వేచ్ఛా దీపం ఆరిపోకుండా, సత్యాన్వేషణ కొనసాగేలా, కొందరి ప్రయోజనం కోసం ఎందరో గొంతుకలను అణచివేయకుండా చూసేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

2006లో వికీలీక్స్ను స్థాపించిన ఆస్ట్రేలియాకు చెందిన అసాంజె దాని ద్వారా అమెరికాకు సంబంధించిన అనేక సైనిక రహస్యాలను బయటపెట్టారు. ఇరాక్, అఫ్గన్లో అమెరికా సైన్యం దారుణాలు, మానవహక్కుల ఉల్లంఘనకు సంబంధించి కీలక సమాచారాన్ని బయటపెట్టడం సంచలనం రేపింది. దీంతో అమెరికా నుంచి ప్రాణభయం ఉందన్న కారణంతో లండన్లోని ఈక్వెడార్ రాయబార కార్యాలయంలో అసాంజె కొన్నేళ్లు ఆశ్రయం పొందారు. ఈక్వెడార్ ఆశ్రయాన్ని విరమించుకున్న తర్వాత బ్రిటన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం లండన్ జైల్లో ఉన్న ఆయన అమెరికాతో ఒప్పందంలో భాగంగా తన నేరాన్ని అంగీకరించడంతో ఏడాది జూన్లో విడుదలయ్యారు.

# ఆ భూములు వెనక్కి ఇచ్చేస్తున్నా

## సిద్దరామయ్య భార్య వెల్లడి



**బెంగళూరు, అక్టోబరు 1:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్న వేళ ఆయన సతీమణి పార్వతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ భూములను తిరిగి ముడా సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి స్పందించారు. రాజకీయ విద్వేషాలు, కుట్రలకు తన భార్య బాధితురాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు తెలిపారు. ముడా స్థలాల కేటాయింపులో భాగంగా మాకు వచ్చిన భూములను నా భార్య పార్వతి తిరిగి ఇచ్చేసింది. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ఫిర్యాదులు సృష్టించి నా కుటుంబాన్ని వివాదంలోకి లాగారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలన్నదే నా సిద్ధాంతం. కానీ నాపై జరుగుతున్న ఈ రాజకీయ కుట్రలు చూసి నా భార్య ఆవేదన చెందింది. అందుకే భూములను తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఇది నాకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ ఆమె నిర్ణయాన్ని నేను గౌరవిస్తున్నా. నాలుగు దశాబ్దాల నా రాజకీయాల్లో ఎలాంటి జోక్యం చేసుకోకుండా కుటుంబ బాధ్యతలకే పరిమితమైన నా భార్య ఇప్పుడు ఇలాంటి విద్వేష రాజకీయాలకు గురై మానసిక క్షోభను అనుభవిస్తోంది అని సిద్ధరామయ్య సుదీర్ఘ పోస్టు చేశారు. ముడా వివాదానికి సంబంధించి సిద్ధరామయ్యపై ఇడి కేసు నమోదు చేసిన వేళ ఆయన భార్య సోమవారం ఓ లేఖ విడుదల చేశారు. అవినీతి మరకలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న ముడాకు చెందిన 14 ఫ్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇంత రాద్ధాంతం చేస్తాయని ఊహించలేదు. నా భర్త గౌరవం, ఘనతకు మించి ఈ ఆదస్తులు పెద్దవి కావు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రా యం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబ సభ్యులతోనూ చర్చించకుండానే నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిది. ఈ ఆరోపణలు వినిపిం చిన రోజే ఈ నిర్ణయం తీసుకున్నా. అవసర మయితే దర్యాప్తుకు సహకరిస్తా. రాజకీయ రంగానికి దూరంగా ఉండే నాలాంటి ఆడవాళ్లను వివాదాల్లోకి లాగొద్దు అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, ఈ పరిణామాలపై ముడా కమిషనర్ స్పందించారు. ముడా ఆస్తు లను ఎవరైనా వెనక్కి ఇచ్చేస్తే మేం తీసుకుంటాం. దీనిపై మేం చర్చలు జరుపుతున్నాం అనివెల్లడించారు.

## ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

మధురవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త



అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా విశాఖజిల్లా ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న వృద్ధుల జనాభా ఎదుర్కొంటున్న అవకాశాలు సవాళ్లపై అవగాహన పెంచడానికి వృద్ధుల ఎదుర్కొంటున్న ఇబ్బం దులను పరిష్కారించడానికి విస్తృత సమాజాన్ని సమీకరించడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అంత ర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీష్ రావు ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండర్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలు మేరకు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా జెరియాట్రిక్ క్లినిక్ ద్వారా అక్టోబర్ నెలలో వేయి మంది వృద్ధులకు సమగ్ర వృద్ధాప్య అసెస్మెంట్‌ను నిర్వహించబడును అని తెలిపారు. ప్రతి పిహెచ్సి ఇలలో మెడికల్ ఆఫీసర్ అక్టోబర్ నెల వృద్ధులకు సంబంధించి వృద్ధాప్య సేవలపై అవగాహన కల్పించారు. వృద్ధాప్య శిబిరాలపై ఆరోగ్య విద్యను అందిస్తారు. వృద్ధులలో మానసిక ఆరోగ్య సమస్యలపై టెలిమానస్ సేవలపై అవగాహన కల్పించాలి. జిల్లా వృద్ధాప్య సిబ్బంది ఎనిసిడి మెడికల్ ఆఫీసర్ స్టాఫ్ నర్సు ఫిజియోథెరపిస్ట్ సిబ్బంది, ఎనిసిడిలు మానసిక ఆరోగ్య, శారీరక వైకల్యాలు వంటి ఆరోగ్య అవగాహన సమస్యలపై హెల్త్ టాక్ సెషన్‌లు నిర్వహించాలి.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగదీష్‌రావు సూచనలు మేరకు డా.నమత, మెడికల్ ఆఫసర్ సిబ్బందితో కలిసి రామాటాకీస్ దగ్గరలో ఉన్న గోల్డెన్ ఏజ్ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు బిపి షుగర్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మరికొంత మందికి మందులు పంపిణీ చేసియున్నారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్‌సిడి స్టాఫ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి 'వైజాగ్ ఓపెన్ 2024' గోల్ఫ్ టోర్నమెంట్

ఆరిలోవ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్ఠాత్మక ది ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పిజిటిఐ), విశాఖలో ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు 'వైజాగ్ ఓపెన్ 2024' పేరుతో గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు తెలిపారు. గోల్ఫ్ టోర్నమెంట్ సందర్భంగా ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌లో మంగళ వారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ప్రైజ్ మనీ కోటి రూపాయలు ఉంటుందన్నారు. ఈ టోర్నమెంట్‌కు హోస్ట్‌మెన్స్ ఈస్ట్ పాయింట్ గోల్ఫ్‌క్లబ్, అసోసియేట్ పార్ట్నర్స్‌గా ఆల్వార్ దాస్ గ్రూప్, ఎస్ ఆర్ కే ఇన్ఫ్రా, విజయనగర్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఎల్వీ వెంచర్స్ సహకారం అందిస్తున్నారని, ఈ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ అత్యున్నత ఈవెంట్ భారతదేశంలోని ప్రఖ్యాత గోల్ఫ్ ఆట గాళ్లు రానున్నారన్నారు. అంతేకాకుండా పలువురు దేశాల నుంచి గోల్ఫ్ ఆటగాళ్లు వస్తున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్‌ను ప్రఖ్యాత ఛానెళ్ల యూరోస్పోర్ట్, ఏబీపీ ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నీని ప్రపంచ వ్యాప్తంగా 30 మిలియన్ల మంది వీక్షిస్తారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న గోల్ఫ్ ఆటగాళ్లు నుంచి మంచి స్పందన వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. పిజిటిఐ ఉత్తమ్ సింగ్ ముండే మాట్లాడుతూ రెండోసారి ఈస్ట్ పాయింట్ గోల్ఫ్‌క్లబ్‌కి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని, కొత్త ఆటగాళ్లకు శిక్షణ ఇస్తున్నామని, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఈ సంతోషకరమైన సమయం ఆసన్నమైనదన్నారు. ఇదొక అద్భుతమైన ఘట్టంగా ఉంటుందని తెలిపారు.

## అతి పెద్ద ప్రారంభాన్ని అందుకున్న అమేజాన్ ఇండియన్ ఫెస్టివల్

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ విక్రేతలకు అసాధారణమైన ప్రారంభాన్ని ఇచ్చింది. మొదటి 48గంటల సమయంలో ప్రతి నిమిషంలో 1,5000 కి పైగా యూనిట్లను విక్రయించి స్మాల్ అండ్ మీడియం బిజినెస్‌స్ అత్యుత్తమైన వృద్ధిని చూపించింది. మొదటి 24గంటల సమయంలో ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ ద్వారా అత్యధిక సంఖ్యలో ప్రైమ్ సభ్యులు షాపింగ్ చేసినట్లు నమోదైంది. దఅమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ మొదటిలో రికార్డు స్థాయిలో 11కోట్ల కస్టమర్ సందర్శనలు నమోదు చేసింది. 80శాతం టైర్ 2మరియు చిన్న పట్టణాల నుంచి నమోదయ్యాయి. బహుళ శ్రేణులలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో ప్రైమ్ సభ్యులు షాపింగ్ చేసారు. సగటు రోజువారీ కొనుగోళ్ల కంటే మొదటి 24గంటలు ప్రైమ్ ఎర్లీ యాక్సెస్‌లో 8రెట్లు ఎక్కువగా కొనుగోలు చేశారు. దుస్తులు, స్మార్ట్‌ఫోన్లు సౌందర్య,రోజువారీ అవసరాలు సహా 3లక్షలకు పైగా విలక్షణమైన వస్తువులను ఇంకా ఎన్నో ఉత్పత్తులను ఆదేరోజు లేదా మరుసటి రోజు డెలివరీ చేయబడ్డాయి. అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ప్రభావం ఎక్కువగా ఉంది.

## మాస్సే ఫెర్గూసన్‌ను బ్రాండ్‌ను యాజమాన్య హక్కులను కలిగివున్న టఫే

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ప్రారంభమైనప్పటి నుంచి టఫే బలమైన స్వదేశీ ఆర్ అండ్ డి నాణ్యత నియంత్రణ వేసవ్యంలో భారతదేశంలో 500మందికి పైగా మోడల్లఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను అందించే మాస్సే ఫెర్గూసన్ బ్రాండ్ ను తయారు చేస్తుందని టఫే ప్రతినిధి చెప్పారు. అభివృద్ధి చేస్తుంది నిర్వహిస్తోందని మొత్తం 180,000ట్రాక్టర్ల వార్షిక ఉత్పత్తితో 100,000కంటే ఎక్కువ మాస్సే పెర్గూసన్ లు భారతదేశంలో టఫే ద్వారా తయారు చేయబడ్డాయన్నారు. దీనికి 3మిలియన్లకు పైగా హ్యాపీ కస్టమర్‌లు ఉన్నారన్నారు. భారతదేశంలో టఫే మాస్సే ఫెర్గూసన్ పర్యాయపదంగా కొనసాగుతున్నాయన్నారు. టఫే భారతదేశంలో రెండవ అతిపెద్ద ట్రాక్టర్ ఉత్పత్తిదారు, ప్రపంచంలో మూడవ అతిపెద్దగా ఈ స్థానాన్ని కొనసాగిస్తున్నారు. భారతదేశంలో 80శ పైగా అంతర్జాతీయ మార్కెట్ లలో రైతుల విశ్వాసాన్ని గెలుపొందడంలో నాణ్యతలో దాని విశ్వసనీయత తనకుటుంబ గుర్తింపు ను ఏర్పరచుకుందని 2వేల కంటే ఎక్కువ డీలర్లతో బలమైన పంపిణీ నెట్‌వర్క్ టఫే నాలుగు దిగ్గజ ట్రాక్టర్ బ్రాండ్లు ఐషర్ ట్రాక్టర్స్, ఐఎంటి లకు సమగ్రంతంగా తన మద్దతును అందిస్తున్నదన్నారు.

## ఇండియాలో బిఎండబ్ల్యూ గ్రూప్ రిటైల్ నెక్స్ట్ ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

భారతదేశంలో బిఎం డబ్ల్యూ గ్రూప్ ఇండియా రిటైల్ నెక్స్ట్ డీలర్‌షిప్‌లను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. రానున్న 36నెలల్లో 33నగరాల్లోని 56షోరూంలలో రిటైల్ నెక్స్ట్ సేవలు అందుబాటు లోకి వస్తాయి. విక్రమ్ పవాహ్ ప్రెసిడెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియాలో మేము లగ్జరీ అనుభవాన్ని పునర్నిర్వచించడం ద్వారా గేమ్‌ను మారుస్తున్నాము. ఇక్కడ భౌతికంగా డిజిటల్ ను వాతావరణంలో కలుస్తుందా అవి ఫ్యూచర్ థింకింగ్‌గా ఉంటాయి. భారతదేశంలో బీఎమ్‌డబ్ల్యూ లగ్జరీ అనుభవం గురించి మేము మా దృష్టిని విస్తరింపజేస్తున్నవు ఈ పోరవ దేశ వ్యాప్తంగా రోల్ అవుట్‌కు నాంది పలికింది. డీలర్ భాగస్వాములు బిఎండబ్ల్యూఇ అనుచంచలమైన అంకిత భావం ఇండియాలో రిటైల్ నెక్స్ట్ అందుబాటులోకి తీసుకురావడం కోసం 3సంవత్సరాల వ్యవధిలో గణనీయమైన పెట్టుబడిని పెడుతున్నందుకు మేము వారిని ఎంతో అభినందిస్తున్నాము అని తెలిపారు.

## నరెడ్కో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ప్రజా ప్రతినిధులతో నరెడ్కో మీట్ అండ గ్రీట్ నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్ మెంట్ కౌన్సిల్ ఉత్తరాంధ్ర జోన్, విశాఖ శాఖల సౌజన్యంతో ఎంవిపి నందు ప్రజాప్రతినిధులతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజా ప్రతినిధులను కలిసి విశాఖ చుట్టుపక్కల లేఔట్ లు, అపార్ట్మెంట్లు నిర్మాణం చేపడుతున్న నారెడ్కో సభ్యులందరూ కలిసి నిర్మాణరంగంలో వస్తున్నటువంటి పలు మార్పులు ప్రభుత్వం అందించవలసిన సహకారంపై తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ఈకార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర నరెడ్కో అధ్యక్షులు గద్దె చక్రధర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇంటి కలను, నివాస గృహాలు సమకూర్చడంలో ధరలో అందుబాటులో ఉండేలా నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విశాఖ ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ మౌలిక రంగ విస్తరణకు ప్రభుత్వం తోపాటు ప్రైవేటు రంగం కూడా కలిసి చేస్తే ఇంకా చాలా బాగా ఫలితాలు వస్తాయని తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలియజేశారు. ఉత్తరాంధ్ర జోన్‌లో నరెడ్కో సంస్థతో సంబంధం ఉన్న వీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పలాస, శాసనసభ్యురాలు గౌతు శిరీష, విశాఖ శాసనసభ్యులు రామకృష్ణ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సత్యనారాయణమూర్తి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. వీరు అందరూ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి విధాన నిర్ణయాలలో నెరెడ్కో సంస్థను కూడా భాగస్వామిని చేస్తామని తెలిపారు. నరెడ్కో తరపున ఉత్తరాంధ్ర జోన్ అధ్యక్షులు అన్నముని తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌లో ఒక కార్మికుడిని కూడా తొలగించడానికి వీలులేదు

### ప్రభుత్వ మద్యం దుకాణములో పనిచేస్తున్నా వారికి ఉపాధికల్పించాలి -వాలెంటీర్లకు 10వేలు ఇవ్వాలి : ఎమ్మెల్సీ బొత్ససత్యనారాయణ

విశాఖపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం బీచ్‌రోడ్డులో గల ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వైసీపీ ముఖ్య నాయకులతో కలసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తీసుకొని రావాలని ఆయన సూచించారు. ప్లాంట్‌లో 4వేల పైగా కాంట్రాక్టు ఉద్యోగులను తీసేయడం ఒక కుట్ర అని ఆయన దుయ్యబట్టారు. ప్లాంట్‌నుండి ఏ ఒక్కరినీ తొలగించ దానికి వీలులేదని ఎన్నికల ముందు కూటమి నాయకులు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బీజేపీ తరుపున నాయకులు ఏవైతే చెప్పారో ఆ మాటపై కట్టుబడి ఉండాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వం మద్యం షాపులలో పనిచేస్తున్నా వారికి ఉపాధికల్పించాలని ఆయన సూచించారు. సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇస్తామని చెప్పిన 10 వేలు ఇవ్వాలని డిమాండ్‌చేసారు. మద్యం రేట్లు తగ్గిస్తున్నామని చెప్పుతున్న ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచిందని ఏ నిత్యవసర వస్తూవులు కొనలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్‌నాథ్ , కరణం ధర్మశ్రీ, కెకె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మంగళవారం తెల్లవారు 6గంటలకు మొదలైన పింఛన్ల పండుగ ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఎలమంచిలి నియోజకవర్గం మునగపాకలో ఎస్సీ కాలనీ సంతబయల గోల్లపేట లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలా పెంచుతామన్న వెయ్యి రూపాయలు సంవత్సరానికి 250 చొప్పున కాకుండా ఒకే సారి వేయి రూపాయలు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కూటమి ప్రభుత్వానికి చెందుతుందని తెలియజేశారు. అలాగే ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికి ఫింఛన్ల అందించే కార్యక్రమం త్వరలోనే మొదలవుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్లు అందించే భాధ్యత మేము తీసుకుంటామని తెలియజేశారు. ఈకార్యక్రమలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునగపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ ఆడారి లక్ష్మణరావు బీలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సదరన్ కల్చరల్ ఫెస్ట్ వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

విశాఖలోని వి కన్వెన్షన్‌లో సదరన్ ఎడ్యూకేషన్ ఇనిస్టిట్యూషన్స్ యాన్యువల్ కల్చరల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా టిడిపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ లు హాజరైయ్యారు. ఈసందర్భంగా టీడీపీ ఏపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసంస్థ ద్వారా విదా ్యర్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు సైతం కల్పిస్తున్నారన్నారు. భవిష్యత్ లోమరిన్ని సంస్థలు స్థాపించాలని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం లక్ష్యసాదన లో ప్రతి ఒక్కరూ కష్టపడి విజయతీరాలకు చేరుకోవాలని అన్నారు. సదరన్ ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్మెంట్ పది సంవత్సరాల పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం సదరన్ గ్రూప్ సంస్థ చైర్మన్ సతీష్ పొన్నం అన్నారు. ఈకార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన స్టూడెంట్స్‌కు సర్టిఫికేట్లు అందజేశారు. సదరన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ స్టూడెంట్స్ మాన్యువల్ కల్చరల్ నిర్వహించిన ప్రధర్శనలు ఒదరినీ ఆలరించాయి.

## ఆఫ్టర్ సేల్స్ సర్వీస్‌లో ఒప్పో ఇండియా నెంబర్ -1

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

కౌంటర్‌పాయంట్ సర్వేలో ఆఫ్టర్ సేల్స్ సర్వీస్‌లో ఒప్పో ఇండియా నెంబర్ 1 స్థనాన్ని పోందింది. సమయానుకూల సమస్య పరిష్కరం, పారదర్శకత, బహుభాషా కమ్యూనికేషన్ సిబ్బంది నైపుణ్యం తదితర కీలక కొలమానాలలో ఒప్పో ఇండియా ముందంజలో ఉంది. రియల్ మీ, సామ్సంగ్ వివో జియోమీ వినియోగదారుల కు 13టైర్ 1, టైర్ 2 నగరాల్లో నిర్వహించారు. 62శాతం కస్టమర్ లు అమ్మకాల తర్వాత సర్వీస్ సెంటర్ అనుభవంతో చాలా సంతృప్తి.ఒప్పో ఇండియా మార్చి లోఒప్పో సెల్స్ హెల్ప్ అసిస్టెంట్ ను ప్రారంభించింది. ఈ డిజిటల్ సేవ వినియోగదారులను సేవా కేంద్రాన్ని సందర్శించకుండానే స్మార్ట్‌ఫోన్ సమస్యల పరిస్కరణ, తన కొత్త తరం 3.0 సర్వీస్ సెంటర్‌లు ప్రవేశపెట్టింది. అమ్మకాల తర్వాత పారదర్శక సేవా అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించింది.



## రేపటి నుండి ఎర్నిదుర్గ మహంకాళి నవరాత్రులు

### ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు ఆహ్వానం

ఆరిలోవ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి ఈశ్వరి దేవినగర్‌లో నాలుగు సంవత్సరాలుగా కప్పా అభిరామ్ గురుభవాని ఆధ్వ ర్యంలో అంగరంగ వైభంగా దసరా నవ రాత్రుల మహోత్సవాలు నిర్వహిస్తు న్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా 03వ తేది బుధవారం నుండి 12వ తేది శనివారం వరకు ఎర్నిదుర్గ మహంకాళి నవరాత్రుల మహోత్సవములు వైభవంగా నిర్వహించనున్నట్లు గురుభవాని అభిరామ్ తెలిపారు. తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబును మంగళవారం కలిసి ప్రత్యేకంగా ఆయన ఆహ్వానించారు. 16వ తేదిన భారీ అన్న సమారాధన కార్యక్రమం, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, అనుపు జరుగునున్నట్లు తెలిపారు.

## ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో 'పసిడి'తో మెరిసిన తెలుగుతేజం

జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త



గత నెల 27,28,29 తేదీల్లో మలేషియాలో జరిగిన 'మలేషియా ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటకాపల్లి గ్రామం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ములపర్తి ప్రకాష్‌రావు భారతదేశం తరుపున తైక్వాండో పోటీల్లో పాల్గొని భారతదేశానికి బంగారుపతకం సాధించారు. సీనియర్స్ వెయిట్ కేటగిరి అండర్ 80 కేజి విభాగంలో భారత్ తరుపున పాల్గొన్నారు. మొదటి ఫైట్ మలేషియా క్రీడాకారుడుతోపోటీపడి విజయం సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు ఎంట్రీ సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్‌లో బంగ్లాదేశ్ క్రీడాకారుడుతో పోటీపడి విజయం సాధించి డైరెక్ట్‌గా ఫైనల్‌కు చేరుకున్నాడు. ఫైనల్‌లో మలేషియా క్రీడాకారుడుతో పోటీపడి విజయం సాధించి పసిడిపతకంను సొంతం చేసుకున్నాడు. ఈ విజయంపట్ల తన గురువు డా.పాండ్రంగి రుక్మాకరరావు, స్పాన్సర్ చేసిన పెద్దలు విశాఖపట్నం 105 అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ దండెం పోలారావు, తిరుపతిరాజు, ఉషారాణి, విశ్వేశ్వరరావు,డిఎల్‌కె రావు అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రజాప్రతినిధులు, ఎఫ్‌బిసి క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంను పురస్కరించుకుని విశాఖ విమానాశ్రయానికి మలేషియా నుంచి విచ్చేసిన బంగారుపతక విజయధీరుడు ములపర్తి ప్రకాష్ రావును ఘనంగా సత్కరించి సాదర స్వాగతం పలికారు.

## 3న ప్రత్యేక సినీ సంగీత విభావరి

జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్వర్గీయ అమ్మ అప్పయ్యమ్మ, నాన్న నరసింహారావు, అన్న జెకె.ఆర్‌ల పేరిట ఏర్పాటు చేసిన 'అన్న' సంగీత, సాహిత్య, సేవా, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో దెందేటి అప్పయ్యమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమెకు నచ్చిన, మెచ్చిన సినీ పాటలతో స్వరార్చన సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సినీ సంగీత విభావరిని ఘనంగా నిర్వహించనున్నట్టు ప్రముఖ గాయకుడు డి.భూపతిరావు తెలిపారు. ఈకార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## గుండె పరిరక్షణకు వ్యాయామం అవసరం : డాక్టర్ సుజాత

జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త



గుండె పరిరక్షణకు వ్యాయామం అవసరమని ప్రముఖ కార్డియాలజీ వైద్య నిపుణురాలు డాక్టర్ వి.సుజాత తెలిపారు. వరల్డ్ హార్ట్‌డే వారోత్స వాల సందర్భంగా మంగళవారం బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం నుండి వైఎంసిఎ వరకు ఇండస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రముఖ గుండె వైద్యనిపుణులు, గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వాక్‌దాన్ నిర్వహించారు. ఈ ర్యాలీకి డాక్టర్ సుజాత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువగా గుండె సంబంధిత సమస్యలు,వ్యాధులు పెరుగు తున్నా యన్నారు. డాక్టర్ అనిల్‌కుమార్ మహాపాత్రో ప్రముఖ కార్డియోథొరాసిక్ వ్యాస్క్యులర్ అండ్ ఎండొవ్యాస్క్యులర్ సర్జన్ డా.హరివదన్‌లుక్కా.డాక్టర్ జాన్ ఎస్.వెస్లీ..ఇండస్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ ఎస్.శ్రీధర్ వైద్యులు, వైద్యనిపుణులు, వైద్యవిద్యార్థులు, వైద్య సిబ్బంది సుమారు 500 మందికి పైగా బీచ్‌వాకర్స్ పాల్గొన్నారు.

## వెలుగులో బదిలీల పర్వం : ఎపిఎం, సిసిలందరికీ బదిలీలు

కూనవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

కూనవరం మండలంలోని వెలుగు కార్యాలయంలో బదిలీల పర్వం మొదలైంది. ఎపిఎం, సిసిలం దరికీ బదిలీలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. కూనవరం మండలం ఎపిఎంగా పనిచేస్తున్న భాస్కరరావును వై.రామవరం మండలానికి బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన అక్కడ విధులలో చేరడం కూడా జరిగింది. గంగవరం ఎపిఎంగా పనిచేస్తున్న జేమ్స్‌ను ఇక్కడ బదిలీ చేయగా ఆయన వేరే జిల్లాకు వెళ్ళనున్నట్లు సమాచారం. దీంతో ఇక్కడ ఎపిఎంగా ఎవరు బాధ్యతలు స్వీకరించలేదు. అదేవిధంగా మండలంలో పనిచేస్తున్న నలుగురు సిసిలు కూడా రంపచోడవరం డివిజన్‌కు బదిలీ కావడం జరిగింది. దీంతో మండలంలోని వెలుగు ఎపిఎం, సిసిలందరికీ బదిలీలు కావడం గమనర్హం.

## మోడల్ విశాఖను తీర్చిదిద్దే బాధ్యత జివిఎంసి అధికారులు తీసుకోవాలి : ఎంపి శ్రీభరత్

విశాఖపట్నం,అక్టోబర్ 1, ప్రభాతవార్త

విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో గ్రేటర్ విశాఖ మున్సిపల్‌కార్పొరేషన్ డిపార్ట్మెంట్‌లు, అధికారులతో ఎంపిశ్రీభరత్ సమావేశమయ్యారు. గ్రేటర్ పరిధిలో త్రాగునీటి సమస్య, వీధి లైట్లు సమస్య మరింత ఎక్కువ అవుతుందిని, అంతేకాకుండా 136 బ్లాక్‌స్పాట్లలో ఖశ్చితంగా లైట్లను త్వరితగతిన అమర్చాలని ఎంపిశ్రీభరత్ అధికారులను ఆదేశించారు.ఎక్కడైతే వీధి లైట్లు సరిగ్గా పనిచేయట్లేదో అందుకు తగిన కారణాలను గుర్తించి, భవిష్యత్‌లో ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారు. త్రాగునీటి సమస్యపైన ఆయన మాట్లాడుతూ, త్రాగునీరు ర్పతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీరు కేవలం 30 నిమిషాలు మాత్రమే కొన్ని చోట్ల వస్తుందని ఆయనసమస్యను వెల్లడించారు. అందుకు అధికారులు స్పందించి అటువంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అంతేకాకుండా త్రాగునీరు 24 గంటలు వచ్చే విధంగా ప్రణాళికలు రచించాలిని అందుకు కావాలిసన వనరులను ఇప్పటి నుండే సమీకరించుకోవాలని తెలిపారు. క్రీడా ప్రాంగణాలను మరింత అభివృద్ధి చేస్తూ, విశాఖను క్రీడాకారులకు అనువైన వాతావరణం కల్పించలని అందుకు 'ఖేలో ఇండియా' నుండి కావాల్సిన సహకారాన్ని కేంద్రం నుడి అందచేసేందుకు తాను కృషి చేస్తానని శ్రీభరత్ అన్నారు. భవిష్యత్‌లో కొండవవాలు ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రక్షణగోడలు నిర్మించేందుకు కేంద్రప్రభుత్వం నుండి సహాయం కోరతామని శ్రీభరత్ ప్రకటించారు. భవిష్యత్‌లో ఎటువంటి తుఫాన్లు, భారీ వానలు వచ్చినా కొండవాలు ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఎటువంటినష్టం రాకుండా చర్యలు తీసుకుంటామని అఆయన అన్నారు. అందుకు తగిన పూర్తి వివరాలను తనకు పంపించాలని ఆయన జివిఎంసి అధికారులు కోరారు. ఆక్రమణలకు తావు ఇవ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపి శ్రీభరత్ అధికారులకు సూచించారు. ఇప్పటికే గత 20 సంవత్సరాల్లో ఎన్నో గెడ్డలు ఆక్రమణకు గురయ్యాయని అందువల్ల ఇప్పుడు ఎన్నో ఇబ్బందులకు ప్రజలు గురి అవుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఇటువంటి గెడ్డ ఆక్రమణలకు తావు ఇవ్వకుండా చుసూకోవాలని ఆయన టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన బకాయిలను తెచ్చేవిధంగా కృషి చేస్తామని శ్రీభరత్ హామీ ఇచ్చారు. ఆ నిధులు విశాఖపట్నం అభివృద్ధికి ఖర్చుచేస్తే విశాఖ ప్రజలకు మరింత ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. 2014-2109 వరకు అర్బన్ కమ్యూనిటీ డెవలెప్మెంట్ అధికారులు చేపట్టిన ఇంటింటి సువేలో భాగంగా సొంత ఇంటి కోసం దాదాపు లక్షా 20 వేల మంది సొంత ఇంటికోసం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ద్వారా రిజిస్టర్ చేసుకున్నారని, ఇప్పుడువాటివివరాలు కనిపించడం లేదుని ఎమ్మెల్యేలు ఆరోపించారు.అందుకు ఖశ్చితంగా ఆ వివరాలను త్వరాగ పొందుపరిచి లబ్దిదారులకు ఇళ్ళను త్వరగా మంజూరుచేయాలని శ్రీభరత్ అన్నారు. విశాఖను భద్రతాపరంగా, స్వచ్చతపరంగా మరిన్ని చర్యలు తీసుకోవాలని ఎంపి శ్రీభరత్‌కోరారు. ఫుడ్‌కోర్టులో ప్రస్తుతం ఉనన సమస్యలు గురించి ఎంపి శ్రీభరత్ ప్రస్తావించారు. ఫుడ్‌కోర్ట్‌కుసంబంధించి అన్ని చర్యలు సక్రమంగా తీసుకోవాలని, అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. అని ఎంపి శ్రీభరత్ జివిఎంసి అధికారులకు తెలియచేసారు. జివిఎంసి వెబ్‌సైట్, చాట్‌బాట్ కు సంబంధించి యువతనుండి సలహాలు సూచనలు స్వీకరించాలని ఆయన కోరారు. ఎప్పటికప్పుడు సరికొత్త విధానంలో వెబ్‌సైటు మరియు యాప్‌లను డెవలప్‌మెంట్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లాశ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, గనబాబు, వంశీకృష్ణశ్రీనివాస్, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు,టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు గండిబాబ్జి, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలాగోవింద సత్యనారాయణ, జివిఎంసి కమిషనర్ సంపత్‌కుమార్, అడిషనల్ కమిషనర్లు, అధికారులు,ప్రోజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## భీమిలిలో 94శాతానికి పైగా పెన్షన్ల పంపిణీ

భీమిలి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో మంగళవారం 94శాతానికి పైగా ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ జరిగింది. భీమిలి అర్బన్, భీమిలి రూరల్ ఆనందపురం, పద్మనాభం మండలాల్లోను జీవీఎంసీ వార్డుల్లో నూ ఇంటింటికి వెళ్లి పెన్షనర్లకు స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది పెన్షన్లు అందించినట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయం వర్గాలు తెలియజేశాయి మొత్తం 1,49,090 మంది లబ్ధిదారులకు రూ.64కోట్లు అందించారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో..

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న సేవాపక్షోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బాపూజీ అభిలషించిన స్వచ్ఛ భారత్, చేనేత, ఖాదీ చేతి కళల సమృద్ధిపై ప్రజలలో అవగాహన కలిపించి చేనేత కారులను హస్తకళాకారులను సేంద్రియ ఉత్పత్తుల స్థానిక వస్తువులు ఖద్దరు, నూలు హస్తకళాకారులను సేంద్రీయ ఉత్పత్తులు స్థానిక వస్తువులు ఖద్దరు, నూలు వస్త్రాలనుప్రోత్సహించడానిక అక్టోబర్ 2 బుధ వారం నాడు విశాఖ నగంలోని లాసన్స్‌బే కాలనీలో గల బిజెపి జిల్లా కార్లాయయంలో ఖాదీ సంతను ఏర్పాటు కొరకు సిద్ధం చేసిన స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్‌విఎస్ ప్రకాష్‌రెడ్డి బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి మీడియా ఇంచార్జి ఏ కేశవకాంత్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు

ఎలమంచిలి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు లయన్స్ క్లబ్ వారి వారి సహకారంతో 136మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ మ్యాప్ బుక్స్ అట్లాస్ పుస్తకాలను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేతుల మీదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణనాత్మకమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.లైన్స్ క్లబ్ సభ్యులు బంగారు శెట్టి మాట్లాడుతూ 10వ తరగతి 23విద్యార్థులలో ఎంతమంది 500మార్పులు తెచ్చుకుంటారు వారందరికీ ఐదు వేల రూపాయలు చొప్పున బహుమతులు ఇస్తామని ప్రకటించారు. ప్రధానోపాధ్యాయులు ఏవీహెచ్ శాస్త్రి అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ కె.శంకర్‌గిరి కట్ట సుబ్రహ్మణ్యం కే ఆంజనేయులు డివిబి రాజు గ్రామ సర్పంచ్ ఎస్ నాయుడు ఎస్‌ఎంసి చైర్మన్ ఎస్ కనకరావు ఉపాధ్యాయులు బొడ్డెడ సత్యనారాయణ నాగరాజు కె ఆర్ నాయుడు సుధాకర్ శివకృష్ణారావు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడు కోవడం..

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దీక్షకు మద్దతుగా దొండపర్తి రామాలయంలో ఓం నమో నారాయణయ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు ఓం నమో నారాయణాయ మంత్రం జపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌మాట్లాడుతూ స్వామివారికి జరిగిన ఆపచారం క్షమించాలని ప్రార్థించారు. ప్రకృతి వైపరీత్యాలు ఎటువంటి చెడు సంఘటనలు జరగకుండా చూడాలని అకాంక్షించారు. పెద్దలు పవన్‌కళ్యాణ తిరుమల తిరుపతి స్వామివారిని కాలినడక మార్గం ద్వారా చేరుకోవండం శుభపరిణామం అని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్న పవన్‌కళ్యాణ్ అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, టీడీపీ, బిజెపి నాయకులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సరుకు రవాణాలో గత రికార్డులను తిరగరాసిన..

7వ పేజీ తరువాయి..

పెరుగుదలను నమోదు చేశాయి. దీని ద్వారా విశాఖ పోర్ట్ దేశంలోని ప్రముఖ పోర్టులలో తన స్థానం ను మరింత బలోపేతం చేసుకుంది. 2024ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రగతికి సంబందించి ప్రభుత్వ రంగానికి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను నిర్ధేశించారు. ఇందులో భాగంగా పలు అంశాలను నిర్ధేవించుకున్న విశాఖపోర్టు పలు అంశాలలో గణనీయమైన ప్రగతిని సాధించింది. ప్రధాని మోదీ సంకల్పించిన వికసిత భారత్ 2047 అనుగుణంగా విశాఖ పోర్టు ఐటీ పురోగతి పచ్చదనం మౌలిక సదుపాయాలు కార్పొరేట్ సామాజిక బాద్యత సిఎస్ఆర్ వంటి ముఖ్యమైన రంగాలపై దృష్టి పెట్టింది. ఆయా అంశాలలో పోర్టు చేపట్టిన పనులు పోర్ట్ స్థిరమైన వృద్ధిని సాధించడం పోర్టులో పనితీరును మెరుగపరచడం సామాజంపై సానుకూల ప్రభావం ఏర్పరచడం వంటి లక్ష్యాలను నిర్ధేశించుకోవదాన్ని సూచిస్తోంది.

## సమాచార సాంకేతిక ఆవిష్కరణలు..

పోర్టు డిజిటల్ మార్పిడి లో కీలక పురోగతి సాధించింది. ఇందులో నేషనల్ లాజిస్టిక్స్ పోర్టల్ మెరైన్ ను అమలు చేయడం జరిగింది. ఈ ఆవిష్కరణ షిప్పింగ్ లైన్లు కస్టమ్స్ అధికారులు పోర్టు హెల్ వంటి వివిధ భాగస్వాములతో సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసి సమయానుకూల సమాచార మార్పిడి, పారదర్శకతను పెంచింది. ఈ చర్య పోర్టు కార్యకలాపాల సమర్ధతను గణనీయంగా పెంచడం లో ముఖ్యపాత్ర పోషించింది. సైబర్ భద్రత ను మెరుగుపర్చడంలో భాగంగా పోర్టు ఆన్‌లైన్ మోసాలను నిరోధించడంపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి 350మంది ఉద్యోగులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తు సవాళ్లను ఎదర్కోవడానికి ఉద్యోగులను ఐజిఓటి కర్మ ప్రోత్సహించారు. విశాఖ పోర్టు అన్ని ప్రధాన పోర్టుల్లో వంద శాతం పునరుత్పాదక శక్తిని ఉపయోగించే పోర్టుగా అవతరించింది. కార్యకలాపాలలో భ్రూగంగా స్వీపింగ్ యంత్రాలు, అగ్నిమాపక వాహనాలు, వినియోగించడం వలన గాలి నాణ్యత పెరుగడంతో పాటు పోర్టులో భద్రత మెరుగుపడింది. మిలియన్ మొక్కలు కార్యక్రమాన్ని రాష్ట్ర అధికారులతో , రప్రైవేట్ సంస్థల తో కలిసి పోర్టు ప్రారంభించింది. 1మిలియన్ మొక్కలను నాటడమే లక్ష్యంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పోర్టు ఈకార్యక్రమాన్ని చేపట్టింది. సిఎస్ఆర్ కార యక్రమాలు విజయవాడ వదర భాదితులకు 1కోటి రూపాయలు విరాళంగా అందజేసింది. నిరుద్యోగ యువతకు ఉపాదికల్పించేందుకు ఉద్దేశించిన శిక్షణ కార్యక్రమాన్ని సెమ్స్ భాగస్వామ్యంతో కొనసాగిస్తోంది. పూర్తి చేసిన ప్రాజెక్ట్‌లు రూ.19.69కోట్ల వ్యయంతో పోర్టు రోడ్డును డబ్ల్యూ 5 జంక్షన్ నుంచి ఎస్సార్ జంక్షన్ వరకు విస్తరణ పూర్తి చేయబడింది. రూ.21.09కోటల వ్యయంతో చేపట్టిన ఈక్యూ-1 టెర్మినల్ వద్ద టికెఎం ఎలక్ట్రిఫి కేషన్ పనులు పూర్తయ్యాయి. రూ.5.27కోట్ల వ్యయంతో ఫిషింగ్ హార్బర్ ఎఫ్లువెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఆధు నికరణ అప్‌గ్రేడేషన్ పూర్తి చేయబడింది. కార్యాచరణలో ఉన్న ప్రాజెక్టులు రూ.14.48కోట్ల వ్యయంతో ఎస్‌ఎల్ కాలువ జెట్టీ, బ్యాకప్ ప్రాంతం వెంట ఉన్న గుంతల మరమ్మత్తు పనులను శ్రీకారం. రూ.18.63కోట్ల వ్యయంతో ఓఎస్‌టిటి వద్ద మధ్యశ్రేణి నౌకలకు అనుకూలంగా రెండు అదనపు బ్రెస్టింగ్ డాల్ఫిన్ల నిర్మానం వంద రోజుల ప్రణాళికలో భాగంగా పోర్టు ఆయా పనులను చేపట్టి కొనసాగిస్తోంది. ఆర్ -10 ప్రాంతంలో రూ. 22.50 కోట్ల వ్యయంతో కవర్డ్ స్టోరేజ్ షెడ్ నిర్మాణం చేపట్టారని పోర్టు కార్యాదర్శి టి వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు.

## శ్రీకనకమహాలక్ష్మికి స్వర్ణపుష్పాలతో పూజ

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

విశాఖ బురుజపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాల తో ప్రత్యేక ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారికి లక్షకుంకుమార్చన ఉదయం 8గంటల నుంచి ఉదయం 11గంటల వరకు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈపూజకు పది వేల రూపాయలు చెల్లించినచో నలుగురు దంపతులను పాల్గొనవచ్చును ఈ పూజకు కావలసిన పూజా సామాగ్రిని దేవస్థానం వారే సమకూర్చేదరు. ఈనెల 3వ తారీఖు నుంచి 12వ తేదీ వరకు శ్రీదేవిశరన్నవరాత్రి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ శరన్నవరాత్రులలో శ్రీఅమ్మవార్కి వివిధ అలంకారములలో అలంకరించి విశేష పూజలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకులు ఎ.తిరుపతి రావు, వేదపండితులు అర్చకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అమర్నాధ్‌కు అభినందనలు

ఆరిలోవ, అక్టోబర్ 1, ప్రభాతవార్త



జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు రాష్ట్ర మత్స్యకార అధ్యక్షులు పేర్ల విజయచందర్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ అల్లంపల్లి రాజుబాబు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షులు పె ంద్ర అప్పన్న, పార్టీ సీనియర్ నాయకులు సత్యాల వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## సాంస్కృతికరంగ నిస్వార్థ సేవకుడు చెన్నా తిరుమలరావుకు అభినందన

జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త

సాంస్కృతిక రంగంలో తనదైన శైలిలో నిస్వార్థ సేవలందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి చెన్నా తిరుమలరావు అని మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ పేర్కొన్నారు. బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని సింధూర ఫంక్షన్ హాల్లో మంగళవారం ఫ్యామిలీ మెలోడిస్ నిర్వహించిన చెన్నా తిరుమలరావు అభినందన సభలో దాడి సత్యనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని చెన్నాను సన్మానించారు. ప్రతిభా వంతులైన స్థానిక కళాకారులను ప్రోత్సహించాలనికోరారు.ఫ్యామిలీ మెలోడీస్ కన్వీనర్లు శివనారాయణ, విశ్వప్రసాద్,గాయని కోమలి పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ యువజన పథకాన్ని నాయిబ్రహ్మణులంతా సద్వినియోగం చేసుకోవాలి

జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం గ్రేటర్ వినాయక నాయిబ్రాహ్మణ సేవా సంఘం వన్‌టౌన్‌కొత్తరోడ్డు, అల్లిపురం, డాబాగార్డెన్స్, పూర్ణా మార్కెట్ జోన్‌ల నాయిబ్రాహ్మణ సోదరులు ప్రధానమంత్రి విశ్వకర్మ లోన్స్‌పై వన్‌టౌన్ జోనల్ అధ్యక్షులు వీరేశపుత్రినాధ్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ముఖ్యఅతిధులుగా జిల్లా అధ్యక్షులు నరవపైడిరాజు, సిటీ నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు ఆతవ సుబ్బారావు, రాష్ట్రకార్యదర్శి కుదిరిల్ల వెంకట్రావు పాల్గొన్నారు. నరవపైడిరాజు మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో ఉన్న సుమారు 400 మంది నాయిబ్రాహ్మతలంతా ఆన్‌లైన్ ద్వారా పిఎం విశ్వకర్మ లోన్స్‌కు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో తుంపాల చిన్న ,ఉప్పుడి శ్రీనివాసరావు, ఉప్పుడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానంతో మాతృమూర్తికి ఘన నివాళి

జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త

తన మాతృమూర్తి, ప్రముఖ గాయనీ స్వర్గీయ అప్పయ్యమ్మ ప్రధమ వర్థంతిని పురస్కరించుకుని ఆమె తనయుడు,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ అధికారి, ప్రముఖ గాయకుడు దెందేటి భూపతిరావు దంపతులు నగరంలోని బాలత్రిపురసుందరి సహిత మల్వేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం, నగదు సహాయం అందచేసి తన మాతృ మూర్తికి రుణం తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కోనప్రకాష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SATHI PEDA VENKATA KOMAL REDDY, S/o Srinivas Reddy previously called as SATTHI PEDA VENAKATA KOMAL REDDY resident of 39-12-27/1, Murali Nagar, Birla junction, Visakhapatnam-530007, Andhra Pradesh. Now changed my name from SATTHI PEDA VENKATA KOMAL REDDY to SATHI PEDA VENKATA KOMAL REDDY. Henceforth I will be called as SATHI PEDA VENKATA KOMAL REDDY for all purpose.

## శ్రీకనకమహాలక్ష్మికి స్వర్ణపుష్పాలతో పూజ



లక్ష కుంకుమ అర్చన -పాల్గొన్న భక్తులు

6లో

## నరెడ్కో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం



ఉత్తరాంధ్ర జోన్, విశాఖ శాఖల సౌజన్యంతో -నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్

6లో

# ఉక్కు వద్ద మళ్లీ ఉద్రిక్తత

### కాంట్రాక్ట్ కార్మికుల నిరసన.. -ఈడీ వర్క్స్ బిల్డింగ్ ముట్టడి -భారీగా పోలీసు బలగాల మోహరింపు



గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త

వైజాగ్ స్లీల్ప్లాంట్ వద్ద ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది కాంట్రాక్ట్ కార్మికులు ఈడీ వర్క్స బిల్డింగ్ను ముట్టడించారు. తమకు న్యాయం చేయాలని యాజమాన్యానికి వ్యతరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఈక్రమంలో స్టీల్ప్లాంట్ వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. విశాఖ స్టీల్ప్లాంట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులు నిరసనలు చేపట్టారు మంగళవారం ఉదయం ఈడీ వర్క్స్ బిల్డింగ్ను కార్మికులు ముట్టడించారు. అక్కడికి భారీ సంఖ్యలో పోలీసులు సీఐఎస్ఎఫ్ బలగారు చేరుకున్నారు. పోలీసు ఉన్నా తాధికారులు సైతం స్టీల్ ప్లాంట్ వద్దకు వచ్చారు కాగా 4200మంది కాంట్రాక్ట్ కార్మికులు తొలగింపు ప్రక్రియపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ ఉద్యమాన్ని ఆణిచివేసే ప్రయత్నం చేస్తోందని కార్మికులు మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శాంతి యుతంగా నిరసన చేపడితే తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు విశాఖ ఉక్కు కార్మికులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు. స్టీల్ప్లాంట్ బీసీ గేట్ ముందు కార్మికులు ఆందోళనకు దిగారు. కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తే ఊరు కునేది లేదని కార్మిక నేతలు హెచ్చరించారు. స్టీల్ప్లాంట్ సెయిల్లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కాగా నాలుగు వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల తొల గింపు ప్రక్రియ రచ్చరచ్చ కావడంతో ఉక్కు యాజమాన్యం వెనిక్కి తగ్గింది. ఈ నిర్ణయం తాత్కా లికమేనని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ కోతలు జరగొచ్చనే ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది.

## మాజీ ఎంపీ ఎంవీవీకి ముందస్తు బెయిల్పై తీర్పు రిజర్వ్

విశాఖపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మాజీ ఎంపీఎంవీవీ సత్యనారాయణ ముందస్తు బెయిల్పై కోర్టు తీర్పు రిజర్వ్ చేసినట్లు తెలుస్తోంది. హయగ్రీవ భూముల వ్యవహారంలో ఎంవీవీ, గడ్డె బ్రహ్మాజీపై కేసు నమోదు చేసిన సంఘతి తెలిసిందే. అయితే ఈ కేసుపై కోర్టు ఈ నెల 16న తీర్పు వెలువరించనున్నది. తీర్పు ఇచ్చే వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది.

## భీమిలిలో 94శాతానికి పైగా పెన్షన్ల పంపిణీ



6లో

## సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

### టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



### జిల్లా ఎస్పీ ముందు

## మిలీషియా సభ్యులు లొంగుబాటు



10లో

### సరుకు రవాణాలో గత రికార్డులను తిరగరాసిన

# విశాఖ పోర్టు





విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ఆదారిటీ 2024-25 ఆర్ధిక సంవత్సరపు తొలి అర్ధ భాగంలో 41.79 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గోను రావాణ చేసింది. తద్వారా 2023-24లో ఇదే కాలంలో నిర్వహించిన 39.60ఎంఎం టిఎస కంటే 6శాతం వృద్ధిని సాదించింది. క్రూడ్ ఎల్పీజీ, బొగ్గు ఇతర వస్తువులు కార్గో హ్యాండ్లింగ్లో మిగతా 6లో

### సనాతన ధర్మాన్ని కాపాడు కోవడం

## మనందరి బాధ్యత

### దొండపర్తి రామాలయంలో ఓం నమో నారాయణ కార్యక్రమం -విశాఖ నగర జనసేన అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



6లో

### నేటి నుంచి 'వైజాగ్ ఓపెన్ 2024'

## గోల్ఫ్ టోర్నమెంట్

### ఆరిలోవ ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్లో.. - 15 దేశాల నుంచి గోల్ఫ్ ఆటగాళ్లు రాక -కోటి రూపాయల ప్రైజ్ మనీ



6లో

## మోడల్ విశాఖను తీర్చిదిద్దే బాధ్యత జివిఎంసి అధికారులు తీసుకోవాలి : ఎంపి శ్రీభరత్

జివిఎంసి ఇంజనీరింగ్, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్, పబ్లిక్ హెల్త్ తదితర విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపి శ్రీభరత్ -పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు గండిబాబ్జి, టిడిపి జివిఎంసి ఫ్లోర్లీడర్పీలా శ్రీనివాసరావు,ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ పీలాగోవిందరావు -భవిష్యత్ను ఆలోచించి జివిఎంసి చర్యలు తీసుకోవాలి : ఎంపి శ్రీభరత్ -2026కల్లా డ్రైనేజి నీరు సముద్రంలోకి వెళ్ళడం ఆగాలి -అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి -ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మరింత తీసుకునే విధంగా ప్రణాళికలు తీసుకోవాలి





6లో

### భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

## ఖాదీ సంత కొరకు సిద్ధం

### స్టాల్స్ను పరిశీలించిన పివిఎన్ మాధవ్



6లో

### ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు,

## స్టడీ మెటీరియల్ పంపిణీ

### లయన్స్ క్లబ్ సహకారం



6లో

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో నేషనల్ శుభ్రతా డ్రైవ్





విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా వారు నేషనల్ శుభ్రతా డ్రైవ్లో భాగంగా బ్యాంక్ బరోడా రీజనల్ మేనేజర్ పి ఎం పాధాన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ2024కార్యక్రమం సెప్టెంబర్ 14 నుంచి ఈనెల 1 వ తారీఖు వరకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆంధ్రయూనివర్సిటీ కేంపస్ నందు బ్యాంక్ ఆప్ బరోడా విశాఖ రీజనల్ హెడ్ పియమ్ పదాన్, ఇతర సిబ్బంది మొక్కలు నాటారు.

## మాట ఇచ్చాడంటే మాట మీద నిలబడే సీఎం మన చంద్రబాబు

**పించన్ పంపిణీ కార్యక్రమంలో:మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:**



అనంతగిరి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ కొత్తూరు గ్రామంలో టీడీపీ కూటమి మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి వెళ్లి పింఛన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పంపిణీ చేసారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మాట ఇచ్చాడంటే మాట నిలబడే ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడని ప్రతి నెల 1వ తేదిన పెన్షన్ పంపిణీ చేసిన ఏకైక సియం నారా చంద్రబాబు నాయుడు గారేనని గత ప్రభుత్వం ప్రతి నెల పెన్షన్ డబ్బులు ఇవ్వటం కోసం అప్పులకోసం రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు అమ్ముకొని రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిన ఓ చేతకాని అవినీతి సియం జగన్ రెడ్డిని చూసామని 2024లో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు మించి 4 నెలలు గడవక ముందే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత మన చంద్రన్నదేనని జీవితకాలం తెలుగుదేశంతోనే రాష్ట్ర భవిష్యత్తుబాగుంటదని తెలుగు వాడిగానే జీవిస్తామని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జి బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, హుకుంపేట మండల జనసేనా అధ్యక్షుడు కోటేశ్వరరావు పడాల్ కొత్తూరు సర్పంచ్ సీతయ్య వైస్ సర్పంచ్ నరేంద్ర పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి పార్లమెంట్ కార్యదర్శి సుందరారావు క్లస్టర్ ఇంచార్జీ జోగులు యూనిట్ ఇంచార్జీ లు లక్ష్మణ్, హరి టీడీపీ నాయకులు వీరమల్ల శివ, అప్పలస్వామి, తిరుపతి సన్నీ బాబు గన్నారావు నాగేశ్వర్రావు మహేష్ రవి దేముడు భీమ రాజు జగన్ శ్యామ్ సునీత లక్ష్మి రవీంద్ర ప్రసాద్ శాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు

## పింఛన్లు పంపిణీ చేసిన పర్యాటక అభివృద్ధి శాఖ సభ్యులు కిల్లు వెంకట రమేష్ నాయుడు,సురేష్

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త



ఎన్టీఆర్ పింఛన్ భరోసా లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పాడేరు మండలం గుత్తులపుట్టు, డోకులూరు పంచాయతీ దుమ్మాపుట్టు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి శాఖ సభ్యులు కిల్లు.వెంకట రమేష్ నాయుడు,తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ కొంతెలి వెంకట ప్రసాద్,బూత్ కమిటీ ఎస్ ధర్మారావు, మాజీ సర్పంచ్లు మజ్జి భీమయ్య,బొజ్జయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొని పింఛన్లు పంపిణీ చేసారు. సికెల్ సెల్ ఏనీమియా వ్యాధి గ్రస్థుడైన విద్యార్థికి పది వెలరుపాయలను,వృద్దులకు,వికలాంగులకు పింఛను డబ్బులను రమేష్,సురేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ కార్యాలయంలో శ్రమదానం



పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త

స్వచ్చతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ కార్యాలయంలో మంగళవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి ఎస్ ప్రభాకర్ రావు, ఎం. వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్ .కుమార్ తదితరులు పాల్గొని ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన సంక్షేమ అధికారి ఎల్. రజిని, స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బి. కళ్యాణి, ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు.

## నోటి పుస్తకాలు స్టడీ మెటీరియల్ పంపిణీ...



ఎలమంచిలి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు లయన్స్ క్లబ్ వారి వారి సహకారంతో 136 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ మ్యాప్ బుక్స్ అట్లాస్ పుస్తకాలను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు లైన్స్ క్లబ్ సభ్యులు బంగారు శెట్టి మాట్లాడుతూ 10వ తరగతి 23 విద్యార్థులలో ఎంతమంది 500 మార్పులు తెచ్చుకుంటారు వారందరికీ ఐదు వేల రూపాయలు చొప్పున బహుమతులు ఇస్తామని ప్రకటించారు. ప్రధానోపాధ్యాయులు ఏవీహెచ్ శాస్త్రి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ కె శంకర్ గిరి కట్ట సుబ్రహ్మణ్యం కే అంజనేయులు డివిబి రాజు గ్రామ సర్పంచ్ ఎస్ నాయుడు ఎస్ఎం సి చైర్మన్ ఎస్ కనకరావు ఉపాధ్యాయులు బొడ్డెడ సత్యనారాయణ నాగరాజు కె.ఆర్ నాయుడు సుధాకర్ శివ కృష్ణారావు విద్యార్థులు పాల్గొన్నారు

## ఉచిత ఇసుక అందజేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి : ఏఐటీయూసీ..

ఎలమంచిలి, అక్టోబర్, 01, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు భవన నిర్మాణ కార్మికులు తమకు ఉచిత ఇసుక అందజేసి ఆదుకోవాలని కోరారు ఎలమంచిలిలో ఇసుక ర్యాంపును ఏర్పాటు చేయవలసిందిగా కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎలమంచిలిలో తప్పకుండా ఇసుక ర్యాంపును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ మెంబర్ గనిశెట్టి ఏసుదాసు ఎమ్మెల్యే దృష్టికి ఎలమంచిలి పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లైములను చెల్లించాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, ,ఎలమంచిలి నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు ఏ శంకర్రావు రాము సూరిబాబు జి రాము జయరాం నాగు పాల్గొన్నారు

## 100 శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సబ్బవరం మండలం లోని అమృతపురం గ్రామం వద్ద మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను తొలి రోజే పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పెన్షన్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మీకు ఎప్పటినుంచి పెన్షన్లు వస్తున్నాయి, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందిస్తున్నారా అంటూ పలు వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పథ సంచాలకులు శచీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ పెంపు

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త



స్థానిక లోచల్ పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ , ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ అభిషేక ఐశ్వర స్వామి దేవస్థానం వి.అభిషేక్ ల సంయుక్త ఉత్తర్వులతో ప్రణవ సంకల్పయోగ సమితి వ్యవస్థాపకులు ఇండియన్ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పతంజలి శ్రీనివాస్ చే నిర్వహించబడుతున్న యోగా శిక్షణ( ప్రాజెక్టు యోగ -సూర్య వందనం) కార్యక్రమం ముగింపు సందర్భంగా యోగా గురు మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో గల 117 ఆశ్రమ గురుకుల పాఠశాలలో ఈ ప్రాజెక్టు కొనసాగుతుందని ఇందులో ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు ఆసనాలు ,సూర్య నమస్కారములు, ఏకాగ్రతకు జ్ఞాపక శక్తికి ప్రాణయమాలు, ధ్యానం తదితర అంశాల తో శిక్షణ కొనసాగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి నమస్కారాలు చేసే విధంగా శిక్షణ కొనసాగుతుందని అదేవిధంగా440 మంది విద్యార్థులు 108 పర్యాయంలో సూర్య నమస్కారములు పూర్తి చేశారని తెలిపారు . శిక్షణ ముగిసిన తర్వాత సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు ఈ శిక్షణను కొనసాగించే విధంగా గతంలో వ్యాయామ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. 117 ఆశ్రమ గురుకుల పాఠశాలలో 40,000 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ శిక్షణ అందించబోతున్నట్లు తెలియజేశారు ఇప్పటికే తలారి సింగి బాలుర మరియు శ్రీకృష్ణాపురం బాలికల గుత్తుల కొట్టు బాలికల పాఠశాలల్లో శిక్షణ పూర్తయింది ఇంతటి గొప్ప ప్రాజెక్టుకు ప్రధాన ప్రాజెక్ట్ అధికారిగా నియమించిన పి ఓ కి మరియు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వి ప్రసాద్ గారు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్ తదితర ఉపాధ్యాయని ఉపాధ్యాయు లు సహా యోగ శిక్షకులు హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర@2047లో ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ...



ఎలమంచిలి, అక్టోబర్, 01, ప్రభాతవాం

పట్టణంలో గల గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాత్మకంగా భావిస్తున్న స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలోనూ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు జిల్లా స్థాయిలో బహుమతులను అందించి ప్రోత్సహిస్తుంది దీనిలో భాగంగా వ్యాసరచన వకృత బృంద చర్చ వంటి పోటీలను వివిధ దశల్లో నిర్వహిస్తున్నారు వీటిలో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలను పెట్టి నెగిన వారికి ఆయా జిల్లాల కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించి ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీల్లో చక్కని ప్రతిభ ఘనపరిచిన వారికి బహుమతులు పొందారు కళాశాలకు చెందిన మూడో సంవత్సరం బీకాం విద్యార్థిని జి అనుష్క వ్యాసరచన వక్ర పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రధమ బహుమతులు సాధించారు బృంద చర్చ గ్రూప్ డిస్కషన్ లో కళాశాల బిఏ విద్యార్థిని కే భవాని బృందం ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది కళాశాల చెందిన మూడో సంవత్సరం బికాం విద్యార్థిని బిలాస్త్రి వ్యక్తి పోటీల్లో మూడో స్థానాన్ని పొందింది విజేతలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ బహుమతులను అందించే అభివృద్ధి నిందించారు జిల్లా స్థాయిలో బహుమతులు సాధించిన కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చినందుకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి చంద్రశేఖర్ వైస్ ప్రిన్సిపల్ రేఖ రామారావు తో పాటు పలువురు అధ్యాపకులు అభినందించారు

## సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ



ఎలమంచిలి, అక్టోబర్, 01, ప్రభాతవాం

పట్టణంలోని ఎనిమిదో వార్డు కాకివాని వీధిలో సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పెన్షన్ పొందే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అర్హులైన పెన్షన్దారులకు సామాజిక భద్రత పెన్షన్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పెన్షన్లను త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## గుండ్రుబిల్లిలో 'పొలం పిలుస్తుంది'



ఎలమంచిలి, అక్టోబర్, 01, ప్రభాతవాం

:మండలం పులపర్తి గుండ్రుబిల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.దీనిలో భాగంగా రైతులకి ఎరువుల విషయం లో పొటాష్ ఎరువు వేయవలసింది గా దాని వలన పొటాష్ లోపం లేకుండా(ఎర్ర తెగులు) రాకుండా నివారించు కోవచ్చు అని తెలిపారు.ముదురు నారు ఆలస్యముగా వేసిన పొలములో ఎరువులు మోతాదు పెంచాలని ఆకు ముడత పురుగు ఉధృతిని మించి ఎక్కువగా ఉన్నట్లు అయితే క్లోరిఫైరిఫోస్ 2 ఎమ్ ఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు బి. ప్రభాకర్ రైతులకు సూచించారు. రైతు సేవ కేంద్రములలో యూరియా ఎరువు అందుబాటులో ఉంది కావున మొదట ప్రాధాన్యత గా వరి పంటలకు వేసుకొని తదుపరి పశువుల దృష్ట్యా తీసుకు వెళ్ళమని మండల వ్యవసాయ అధికారి పి.మోహన్ రావు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పులపర్తి గుండ్రుబిల్లి సర్పంచు లు కొండబాబు ఎంపీటీసీ నూకేసావర రావువ్యవసాయ సహాయకులు దేముడు, బ్లెస్సి మార్కెట్ కమిటీ లక్ష్మణ్, అభ్యుదయ రైతులు రాంబాబు, వాసు,సింహాచలం శ్రీనుపాల్గొన్నారు

## గొప్ప మానవతావాది ఏచూరి

అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త



సైద్ధాంతిక విలువలకు కట్టుబడుతూనే, ఇతర రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు నెరపిన మంచి మానవతావాది సీతారాం ఏచూరి అని వక్తలు కొనియాడారు. సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ మంగళ వారం పట్టణంలోని విజయరెసిడెన్సిలో సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూలి యుపిఎ ప్రభుత్వంలో అనేక ప్రజానుకూల చట్టాలు రావడం వెనుక ఏచూరి కృషివుందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం, విశాఖ రైల్వేజోన్, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాటాలకు సహకరించారని గుర్తు చేశారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ కేంద్రంలో ప్రతిష్టాత్మకమైన రాజకీయ పాత్ర ఏచూరి నిర్వహించారని అన్నారు. రాజ్యసభలో నిష్పక్షపాతంగా ప్రజల తరపున మాట్లాడేవారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిలదేసేవారని తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ఆమోదం తెలిపే ప్రసంగంలో సవరణలు చేసి ఆమోదింపజేసి పార్లమెంట్ చరిత్రలో నిలిచారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా చట్టసభలోనూ, బయట నిరంతరం ఏచూరి పోరాడారని అన్నారు. రాష్ట్రాల హక్కులు, ఫెడరలిజంపై దాడి సందర్భాల్లో హక్కుల పరిరక్షణకు చేసిన కృషి మరువలేనిదన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఏచూరి వంటి మహా నాయకు లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.కోటేశ్వరరావు, దొరబాబు, మీసాల సుబ్బన్న, ఎంజెవిఎస్ కుమార్, పిఎస్ అజయ్‌కుమార్, కె.హరిబాబు, బర్నికాన సాయినాథ్ (బాబురావు) డాక్టర్ నారాయణరావు, సబ్బి శ్రీనివాస్, ఆర్.శంకరరావు, వి.వి. శ్రీనువాసరావు, అల్లు రాజు, గనిశెట్టి సత్యనారాయణ, డిడి వరలక్ష్మీ, వై.ఎన్. బద్రం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమోద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని శ్రమదానంతో శుభ్రం

### పాడేరు డీగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణాన్ని పాడేరు డీ గ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణము చుట్టుపక్కల శుభ్రం చేశారు. అలాగే అమ్మవారి ఆడిటోరియం మరియు వాష్ రూమ్స్ దగ్గర అన్న ప్రసాదం తయారుచేసిన వంటశాల దగ్గర తుప్పులను క్లియర్ చేశారు. మాదమాంబ గార్డెన్లో ఆలయ సిబ్బందితో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి.రమేష్ బాబు ,డాక్టర్ డి గణేష్ ,జి దామోదర్ ,జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నిధి పోర్టల్ ద్వారా ఎపిజిఎల్ఐ సేవలను పొందండి : ఎపిజిఎల్ఐ జెడి ఝూన్సి లక్ష్మి

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త

నిధి పోర్టల్ ద్వారా ఎపిజిఎల్ఐ (ఆంధ్రప్రదేశ్ సాధారణ జీవిత భీమా) సేవలను పొందాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఏ.పి.జి.యల్.ఐ సంయుక్త సంచాలకులు ఎం. ఝూన్సి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం కేంద్రంగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలలోని ప్రభుత్వ ఉదోగులకు జీవిత బీమా సేవలు అందిస్తుందని ఆమె తెలిపారు. గత మే నెల 24 నుండి రాష్ట్ర వ్యాప్తముగా ఏ.పి.జి.యల్.ఐ సేవలు ఆఫ్ లైన్ నుండి నిధి పోర్టల్ నందు ఆన్లైన్ కు మార్చడం జరిగిందన్న విషయాన్ని పాలసీదారులు గుర్తించి సేవలను ఆన్లైన్ లోనే పొందాలని సూచించారు. మే, 24 నుండి నేటి వరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో గల ఏ.పి.జి.యల్.ఐ పాలసీదారులకు చెందిన 1368 పరిణితి మరియు మరణ క్లైములు, 503 ఋణ ధరఖాస్తులను ఆమోదించి వారి డిడిఓల నిధి పోర్టల్ లాగిన్ కు పంపడమైనదని తెలిపారు. డిడిఓలు నిధి పోర్టల్ లాగిన్ కు వచ్చిన ఏ.పి.జి.యల్.ఐ కార్యాలయము వారు ఆమోదించిన క్లైము మరియు లోనుల చెల్లింపుల కొరకు సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా బిల్లు జనరేట్ చేయవలసి ఉందన్నారు. జనరేట్ చేసిన బిల్లును చెల్లింపుల కొరకు సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా సబ్మిట్ చేయాలని సూచించారు. అదేవిధముగా ఉద్యోగి బేసిక్ పే స్లాబ్ రేట్ ప్రకారము మొదటి పాలసీ బాండ్ ను వారి కార్యాలయ డిడిఓ నిధి లాగిన్ లో మాత్రమే జనరేట్ చేయాలని వారి ప్రీమియంను మొదట నెల జీతము బిల్లులో రికవరీ పెట్టవలెనని తెలిపారు. పాలసీదారులకు వారి వారి నిధి పోర్టల్ లాగిన్ లో బేసిక్ పేలో 15% వరకు స్వచ్ఛందంగా పెంచుకొనే సౌలభ్యము కల్పించబడి0దని వివరించారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పబ్లిక్ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ సమన్వయకర్త ఆడారి కుమారస్వామి తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం విజయరామరాజుపేట జీవీఎంసీ ప్రైమరీ స్కూల్లో పదివేల రూపాయలు విలువగల పిల్లలకు మ్యాట్స్ ,బుక్స్ ,వాటర్ బాటిల్ పెన్ పెన్సిల్ తదితర ఉపయోగకరమైన అన్ని వస్తువులు పంపిణీ చేశారు. మంగళపల్లి వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్యం. లక్ష్మీ దంపతుల సహాయ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రతినిధులు ఆళ్ల శివరాం సత్యనారాయణ, పలకా రాము, బొబ్బిలి అప్పారావు, పిట్ల బుడ్డీశ్వరరావు, బొట్టా చిన్ని, పోలారపు త్రినాధ్, సంస్థ ప్రతినిధులు అల్లు త్రినాథ్, భరణికాణ రమణబాబు, పోలమరశెట్టి మోహన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాతయ్య బాబును సత్కరించిన "లాలం"




నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు కు పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు తోపాటు పలువురు ఉన్నారు.

## అన్ని పాఠశాలలు దసరా సెలవులు ఖచ్చితంగా పాటించాల్సిందే

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు దసరా సెలవులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ నెల 3 వ తేదీ నుండి నుండి 13 వరకు ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ సెలవులను విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, రక్త సంబంధీకుల మధ్య జరుపుకునేందుకు కొన్ని నెలల ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని ఆనందోత్సాహాలు మధ్య జిల్లాలు,రాష్ట్రాలు దాటి ప్రయాణాలు చేస్తుంటారని, వీటిని నిలువరించే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు. వీటిపై ఇప్పటికే తమకు ఫిర్యాదులు అందుతునే ఉన్నాయని అన్నారు. శత శాతం సెలవులు అమలుపై తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలోని అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వివిధ పాఠశాలల్లో దసరా సంబరాలు పేరుతో పరోక్షంగా తరగతులు నిర్వహణ, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ప్రయత్నిస్తే ఇటువంటివి బాలల హక్కుల ఉల్లంఘనలుగా భావించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రత్యేక దృష్టి నిలపనుందని అన్నారు. ఇటువంటి పాఠశాలలపై చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలతో పాటు ఆయా పాఠశాలల గుర్తింపు రద్దుకు సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు.

## గోరాపూర్ రోడ్డుపై పడిన చెట్టు : సుమారు గంటపాటు ట్రాఫిక్ జామ్

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 01, ప్రభాతవార్త



మండలంలోని ఆంధ్ర -ఒడిశా సరిహద్దు అరుకు,చటువ మధ్యలో గల గోరాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో గల రోడ్డు వద్ద మంగళవారం ఉదయం భారీ వృక్షం పడింది. ఆంధ్ర ఒడిశా బోర్డర్ అరకు చెట్టువకు ప్రధాన రోడ్డు కావడంతో ఇక్కడ నిత్యం వాహనాల రాకపోకలు అవుతుంటాయి. అయితే భారీ వృక్షం రోడ్డుపై నేలకొరగడంతో సుమారు గంట పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానిక గ్రామస్తులతో పాటు వాహనదారులు చెట్టు కొమ్మలను తొలగించడంతో వాహన రాకపోకలు యధావిధిగా జరిగాయి. ఈ చెట్టు కూలే సమయంలో వాహనాలు, పాదాచరులు ఆ రోడ్డుపైకి వెళ్లకుండా ఉండటంతో వాహనదారులకు ప్రమాదం తప్పింది.

## మద్యం దుకాణంలో సిబ్బంది నిరసన



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 01, ప్రభాతవార్త

ప్రభుత్వ మద్యం దుకాణంలో పని చేసిన సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అరుకులోని మద్యం దుకాణంలో మూసివేసి ప్లకార్డులు పట్టుకుని నినాదాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మద్యం దుకాణ సిబ్బంది క్రిష్ణ, సురేష్, సన్యాసిరావు, సోమేశ్వరరావు మాట్లాడారు. అయిదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణంలో పని చేస్తూ కుటుంబాలను నెట్టుకు వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటు దుకాణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాత పరీక్ష ద్వారా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఎంపికయ్యి పని చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వారు కోరారు.

## పంచాయతీ 30శాతం నిధులు కేటాయించాలి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 01, ప్రభాతవార్త



పోతంగి పంచాయతీ పరిధి, మండల కేంద్రానికి సమీపంలోని పర్యటక కేంద్రం చాపరాయి జలవిహారిలో వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి 30శాతం నిధులు కేటాయించాలని సర్పంచి వెంకటరావు, ఉప సర్పంచి జగ్గునాయుడు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఐటీడీఏ ద్వారా ఎకో టూరిజంతో చాపరాయి జలవిహారిని అభివృద్ధి చేశారన్నారు. ఎకో టూరిజానికే ఆదాయం సమకూరుతుందని, పంచాయతీకి పైసా నిధులు కేటాయించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పార్కింగ్ వసూలుకు పంచాయతీకి కేటాయించి, జలవిహారిలో వచ్చే ఆదాయంలో 30శాతం కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని వారన్నారు.

## పార్కింగ్ కోసం వేలం నిర్వహించాలి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 01, ప్రభాతవార్త

మండలంలో పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో వాహనాల నిలుపుదలకు పార్కింగ్ వేలంపాట నిర్వహించాలని వైసీపీ మండల యూత్ నాయకుడు కే విజయదశమి కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్తీక మాసంలో జలపాతం వద్ద వందలాది పర్యాటక వస్తుంటాయని చెప్పారు. చాపరాయి జలపాతం నిర్వహణను గతంలో ఐటిడిఏ తీసుకోకుండా ఉండే సమయంలో టెండర్ వేలం పాట నిర్వహించి వాహనాల పార్కింగ్ రుసుంను వసూళ్లు చేసేవారని చెప్పారు. సుమారు గత ఏడాది క్రితం నుంచి ఐటీడీఏ జలపాతం నిర్వహణను తీసుకోవడంతో ఇక్కడ పార్కింగ్ వేలం పాట నిర్వహించడం లేదన్నారు. ఈ వేలం పాట నిర్వహించడం వల్ల స్థానికంగా చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. దీనిపై ఐటిడి అధికారులు స్పందించి జలపాతంలో వాహనాల పార్కింగ్ నిర్వహణకు వేలంపాట నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అనకాపల్లి జిల్లాలో 16 నుంచి టెట్ పరీక్షలు



అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

జిల్లాలో అక్టోబర్ 16 నుండి 20 వరకు టెట్ పరీక్షలు ఒక పరీక్ష కేంద్రం లో జరుగుతాయని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలో ఒకే సెంటర్ లో రెండు పూటలా ఉదయం 9.30 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 .30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని, ఆన్లైన్ లో పరీక్ష జరుగుతుందని , 600 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మంగళవారం కలెక్టర్ టెట్ పరీక్ష ఏర్పాట్ల పై డబ్ల్యుఈబీఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. పరీక్ష కేంద్రానికి డిపార్టుమెంటల్ అధికారిగా ఎంఈవో పరవాడ సాయి శైలజ ని నియమించారు. అదే విధంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమిస్తున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు, 144 సెక్షన్ విధించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆన్లైన్ పరీక్ష అయినందున నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఆర్.టి.సి బస్సు లను కేంద్రాలకు, బస్టాండ్ కు నడపాలని, పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలనీ డి.ఎం.హెచ్ ఓ కు ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ను డి.ఈ.ఓ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సందేహాల కోసం హెల్ప్ డెస్క్ 9441238141, 9490462025, 9177042789 నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకొని రాకూడదని సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్పీ ఎమ్. దేవ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'సీఎం'తలచుకుంటే పనులకు కరువా....!

### డిఆర్ డిపోకై సిపిఐ నేతల వినతి - వెంటనే మంజూరు చేసిన సీఎం చంద్రబాబు

కొయ్యూరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త



'రాజు తలచుకుంటే దెబ్బలకు కరువా 'అన్న చందంగా, సీఎం తలుచుకుంటే పనులకు కరువా అన్నట్లుంది.డిఆర్ డిపో కావాలని రాష్ట్ర సిపిఐ నేతలు కోరిన మరుక్షణమే, సీఎం చంద్రబాబు డిఆర్ డిపో మంజూరు చేసిన అరుదైన సంఘటన ఇది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మంప పంచాయతీ, అతి మారుమూల టిటోరాళ్లవీధి, రాళ్లగడ్డ దొడ్డవరం, గొడుగులమ్మ బంధ, పి.గంగవరం గ్రామాల గిరిజనులు ప్రతినెలా రేషన్ సరుకులపై, మంప గ్రామానికి సుమారు 15 కిలోమీటర్ల పైబడి దూరం రాకపోకలు సాగించాల్సిందే. అయితే ఈ గ్రామాలకు ప్రత్యేకంగా సబ్ డి ఆర్ డిపో ఏర్పాటు చేయాలని ఆ గ్రామాల గిరిజనులతో పాటు, మాజీ ఎంపీటీసీ, టిడిపి నేత బి.శివరామరాజు రాష్ట్ర సిపిఐ నేతలు రామకృష్ణ, జెవి సత్యనారాయణమూర్తి, పొట్టిక సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా, సోమవారం సిపిఐ నేతలు సీఎం చంద్రబాబును కలిసి డిఆర్డిపోకై ప్రత్యేకంగా వినతిని అందించారు. దీనితో వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఆ గ్రామాలకు సబ్ డిఆర్ డిపోను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ అధికారులు ఆర్ఎస్ డిటి అప్పన్న, విఆర్ఓ పండయ్య , సేల్స్ డీలర్ తదితరులు ఈ గ్రామాల గిరిజనులకు రేషన్ సరుకులు అందజేసి, తద్వారా సబ్ డిఆర్ డిపోను ప్రారంభించారు. కాగా సమస్య చెప్పిన వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు తీరును సిపిఐ నేతలతో పాటు, ఈ గ్రామాల గిరిజనులు కొనియాడుతున్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష దేవి

రంపచోడవరం అక్టోబర్, 01, ప్రభాతవార్త



వై రామవరం మండలంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి పాల్గొన్నారు. స్థానిక కార్యకర్తలతో కలిసి వైరామవరం మండలం పలు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని అర్హులు అందరికీ పెన్షన్లు అందించారు. ఉదయం 5 గంటల నుండి పెన్షన్లు అందిస్తున్న సచివాలయ సిబ్బందని అభినందించారు.

## వయో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కశింకోట అక్టోబర్, 01, ప్రభాతవార్త**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మండలంలోని బయ్యవరం గ్రామంలో సన్నీ యూత్ క్లబ్ అధ్యక్షులు అగ్గాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వయవృద్ధుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తేనే మనం అయోమని ఈ సందర్భంగా తెలిపారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సన్నీ యూత్ క్లబ్ కోఆర్డినేటర్ కొర్రుపోలు వెంకటేశ్వరరావు, గుల్లపల్లి ప్రసాదరావు, గొన్న ఆదిరాజు, ఎంపీటీసీ గుండా సత్యనారాయణ, జడ్పీ హైస్కూల్ చైర్మన్ ఆరిపాక వీర బ్రహ్మం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వై శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సేనేడ గజాలు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ వరద బాధితులకు తాళ్లపాలెం హైస్కూల్ విద్యార్థుల సహాయం

**కశింకోట అక్టోబర్, 01, ప్రభాతవార్త**



ఇటీవల వరదలకు గురైన విజయవాడ బాధితులకు మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 22,330 రూపాయలు సేకరించి మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధికి డిడి రూపంలో పంపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై విజయలక్ష్మి సుమన్, పాఠశాల కమిటీ చైర్మన్ కరణం శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ రేళ్లి నాగయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## 'గాంమల్లుదొర ' వారసులను ప్రభుత్వం ఆదుకోవాలి

### అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామలవరలక్ష్మి

**కొయ్యూరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరుడైన, తొలిఎంపీ గాం మల్లుదొర వారసులను గుర్తించి, వారిని ప్రభుత్వం తగువిధంగా ఆదుకోవాలని అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మండలంలోని మర్రివాడ పంచాయతీ, గుడ్లపల్లి గ్రామం వెళ్లి, గాంమల్లుదొర మనవరాళ్లయిన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మి కుటుంబీకులతో ఆమె చర్చించారు. తమను ప్రభుత్వం గానీ, మరేతర సంఘంగానీ గుర్తించలేదని, గాం మల్లుదొర మనవరాళ్లయిన తాము ప్రస్తుతం ఆదరణకు నోచుకోక దుర్భరజీవితం గడుపుతున్నామని ఈ సందర్భంగా మల్లుదొర వారసులైన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మి కుటుంబీకులు వాపోయారు. ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తమ సమస్యను విన్నవించామని, తమ వంశవృక్షం కూడా సమర్పించామని తెలిపారు. దీనికి స్పందించిన శ్యామల వరలక్ష్మి ఆ వారసుల సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి గిరిజన సేవా సంఘం సభ్యుడు మాకాడ బుర్గులయ్య పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్

**మారేడుమిల్లి, రంపచోడవరం అక్టోబర్, 01, ప్రభాతవార్త**



జిల్లాలోని వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒకటవ తారీఖున లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మారేడుమిల్లి మండలం మారేడుమిల్లి గ్రామంలోని దొరవీధిలో ఈ నెలకు సంబంధించిన సామాజిక సామాజిక పింఛన్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి కలెక్టర్ వారి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ సిబ్బందితో లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లుఈ నెలకు సంబంధించినవి ఈరోజు ఉదయం నుండి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలో ఉన్న పింఛన్ లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గత నెల 22వ తారీఖున మారేడుమిల్లి మండలం జలతరంగిని పర్యటక ప్రాంతంలో మెడికల్ విద్యార్థులు గల్లంతయిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యాటక ప్రాంతంలో పూర్తిగా భద్రత వలయాలు ఏర్పాటు చేసిన తర్వాత పర్యటకులను అనుమతించాలని అడవి శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర కిషోర్,వైస్ ఎంపీపీ యల్.రవికుమార్. మారేడుమిల్లి పంచాయతీ సర్పంచ్ కొండ జాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు రాజవొమ్మంగి జిల్లా పరిషత్ విద్యార్థి ఎంపిక

**రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త**



కాకినాడ డి.ఎస్.ఏ స్టేడియంలో సోమవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ పెడరేషన్ అండర్..17 స్పోర్ట్స్ సెలక్షన్ బాలురు విభాగంలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి డి.సందీప్ కుమార్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పై మంగళవారం పాఠశాలలో హెచ్.యం.డి.వి. గోపాలకృష్ణ అధ్యక్షతన అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ , మండల విద్యాధికారి కె.వి.వి సత్యనారాయణ దొర, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థికి నిత్యం తర్ఫీదు ను ఇచ్చిన పి.డి., పి.ఈ. టీలను విద్యాకమిటీ సభ్యులు, యం.ఇ.ఓ..2 సూరయ్య రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వి.గోపాలకృష్ణ, మండల విద్యాధికారి కె.వి.వి.గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు శివకృష్ణ, కొండబాబు , నానాజీ, ఉదయ్, అప్పారావు, శాంతిప్రియ, జ్యోతి, జయలక్ష్మి, గంగాభవాని , ఏసుకుమారి ,ప్రసాదరెడ్డి, రాజమ్మ, పోసిబాబు వెంకటరమణ పి.డి.పాల్ బాబు, పి.ఈ. టి నాగరాజు, పి.ఈ. టి రేష్మ, బొజ్జయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

## సీనియర్ అసిస్టెంట్‌గా సుకుమార్

**రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త**



గంగవరం పి.హెచ్.సి, జడ్డంగి పి.హెచ్.సి లో ఇన్ చార్జి జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బుంగా సుకుమార్ కు సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ రావడం జరిగిందని గంగవరం పి హెచ్.సి డా.భావన, జడ్డంగి డా.యామిని ప్రియ లు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ గా చవిటిదిబ్బల పి.హెచ్.సి కి బదిలీపై వెళ్లి విధుల్లోకి చేరారు. గంగవరం పిహెచ్ సి లో పి.హెచ్.సి లో పనిచేస్తూ జడ్డంగి పి.హెచ్.సి ఇన్ చార్జ్ జూనియర్ అసిస్టెంట్ గా విధులను నిర్వహిస్తుండగా సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ వచ్చింది. బదిలీపై. వెళుతున్న సుకుమార్ ను , జడ్డంగి పి.హెచ్.సి డా.యామిని ప్రియ, డా.నాగార్జున వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు. లాగరాయి పి.హెచ్.సి లో కూడా పనిచేయడం జరిగిందని సుకుమార్ అన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో రాజవొమ్మంగి జిల్లాపరిషత్ విద్యార్థులు ప్రతిభ

**రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త**



జిల్లా స్థాయి క్విజ్ ,వ్యాసరచన, డిబేట్ పోటీల్లో రాజవొమ్మంగి జిల్లాపరిషత్ విద్యార్థులు ప్రతిభ చాటారని మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణదొర అభినందించారు. జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో (స్వర్ణాంధ్రప్రదేశ్) గుణశేఖర్, ప్రశాంత్, తనుశ్రీ, ప్రథమ స్థానాన్ని సాధించారు. వ్యాసరచనలో సి.హెచ్. కాంచన తృతీయ స్థానం, డిబేట్ లో ఏ. మౌళి సాధించారని ప్రధానోపాధ్యాయులు డి.వి.గోపాల కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో చప్పా సత్యనారాయణ, శివకృష్ణ, రాజమ్మ, జ్యోతి, ఉదయ్, సూర్యనారాయణ, కె. అప్పారావు, ఎస్.అప్పారావు, ప్రసాద్ రెడ్డి, ఎస్ కుమారి, భవాని, రమణ, జయలక్ష్మి, శాంతి ప్రియ, విగ్నేశ్వర రావు గారు, సత్య బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం..

**నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**




పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారులిహైస్కూలుని పరిశీలించిన ఉద్దండపురం కూటమి నాయకులు మండలం లోని ఉద్దండపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యారావుని మర్యాద పూర్వకంగా కలిసిపాఠశాల పరిసర ప్రాంతాలను చూసిన టిడిపి అధ్యక్షుడు తుమ్మల వెంకట రమణ,జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్,హైస్కూల్ కో– ఆప్షన్ సభ్యులు బొడ్డా రాజు, వంగలపూడి రమణ,ఐటిడిపి ఇన్చార్జి పొడగట్ల వీరబాబు పరిశీలించి ఆయనతో అభివృద్ధి చేసిన మాట్లాడారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం





**రంపచోడవరం అక్టోబర్, 01, ప్రభాతవార్త**

ఏజెన్సీలోని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో అందరూ బాగా స్వాములు కావాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత శ్రమదానం ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా.సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ పాల్గొన్నారు. ముందుగా ఐటీడీఏ ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని శ్రమదానంతో పరిశుభ్రం చేసినా అనంతరం ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని శ్రమదానం నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్లో వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులతో వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో, వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో మహాత్మా గాంధీ కేవలం రాజకీయ స్వతంత్రమునే కాక స్వచ్ఛమైన భారతదేశం అభివృద్ధిని కూడా ఆకాంక్షించారు. భారతదేశాన్ని శుభ్రపరచడంలో నావంతు సమయం కేటాయిస్తానని అందరితో మానవహారంతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రమదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా అందరు కలిసికట్టుగా ఈకార్యక్రమానికి గ్రామానికి సంబంధించిన ప్రజలు ముందుకు రావాలని ఆయన అన్నారు. వర్తక దుకాణాల దగ్గర ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆయన అన్నారు. కొబ్బరి బొండాలు అమ్మేవారు చెత్త లేకుండా ఒక సంచిలో వేయాలని ఆయన అన్నారు. మన వీధిలో, మన గ్రామాలు, మన ప్రాంతాలు ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు అదేవిధంగా శ్రమదానం ద్వారా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ( శ్రమదానం ) సెప్టెంబర్ 17 వ తారీకు నుండి ఈనెల రెండవ తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, ఐటీడీఏ ఏపీ ఓ జనరల్ డిఎన్వి రమణ, రంపచోడవరం పంచాయతీ సర్పంచ్ యం. బొజ్జయ్య, డి ఎల్ డి ఓ కోటేశ్వరరావు, డీజిల్ పంచాయతీ అధికారి అబ్బులు, ఇ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి జాన్ విల్టన్, ఎంపీడీవో హరికృష్ణ, ఎస్ ఓ మార్తమ్మ,వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు, వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు, వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేరులో గాంధీ రూపం సూక్ష్మ కళాకారుడు" దార్ల "ప్రతిభ..



**నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**

గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని చిన్న దొడ్డిగల్లు కు చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి మహాత్మా గాంధీ పేరును రెండు గంటలు కష్టపడి చెక్కపై తన పేరుతో పాటు తన రూపాన్ని తయారు చేశారు. దార్ల రవి ఇప్పటికే ఇటువంటి ఎన్నో రూపాలు తయారుచేసి పలువురు ప్రశంసలు అందుకున్నారు.

## నేడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం

### పర్చువల్ గా ప్రారంభించ నున్న ప్రధాని: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడి:

**పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త**

రూ.40 కోట్ల వ్యయంతో ఆధునిక వసతులతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలను భారత ప్రధాన మంత్రి ప్రారంభిస్తారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2వతేదీ మధ్యాహ్నం 12 గంటలకు పెదబయలు, అరకు వ్యాలీ మండలాల్లో నిర్మించిన ఇ. ఎం. ఆర్. ఎస్ పాఠశాలలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జార?ండ్ నుండి వర్చువల్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా మరో రూ.40 కోట్లతో నిర్మించనున్న అనంతగిరి, హుకుంపేట మండలాల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలకు శంఖు స్థాపన చేస్తారన్నారు.

## గుండెపోటుతో నక్కపల్లి ఎస్సీ హాస్టల్ వార్డెన్ మృతి ..

**నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



నక్కపల్లి ఎస్సీ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్న చొప్ప శ్రీనివాసరావు గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. నక్కపల్లి మండలం మనబాలవాణిపాలెం చెందిన శ్రీనివాసరావు గత కొద్ది సంవత్సరాలుగా వార్డెన్ గా విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎప్పటిలాగానే విధులు ముగించుకొని అనకాపల్లి లో ఉన్న తన ఇంటికి వెళ్లారు. తెల్లవారుజామున గుండె పోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చొప్ప శ్రీను మృతి పట్ల మండల స్థాయి ఉద్యోగులు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న బుద్ద

**అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



స్థానిక భీమునిగుమ్మంలో మంగళవారం జరిగిన ఫించన్ల పంపిణీ లో శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మున్సిపల్ అర్బన్ మౌలిక సదుపాయాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి భీముని గుమ్మం మల్ల వీధి ప్రాంతాల్లో పాల్గొన్నారు. ముసలి వాళ్లకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు లబ్ధిదారులకు పెన్షన్ 4000, దివ్యాంగులకు 6000 చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సబ్బవరపు గణేష్, కాయల ప్రసన్నలక్ష్మి, పొలిమేర ఆనంద్, కాండ్రేగుల సత్యనారాయణ, కొయిలాడ గణేష్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంపై అవగాహనే ప్రధానం

### పలువురికి ప్రశంసా పత్రాలు- పోషణవేడుకల ముగింపులో ఐసిడిఎస్ ఆర్జెడి చిన్మయిదేవి

**కొయ్యూరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



పౌష్టిక,సమతుల్య ఆహారం పట్ల గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడమే ప్రధానమని ఐసిడిఎస్ ఆర్జెడి చిన్మయిదేవి అన్నారు. కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు సెక్టార్లలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన పోషణ వేడుకలు, మంగళవారం ప్రాజెక్టు స్థాయిలో ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్జెడి చిన్మయిదేవి మాట్లాడుతూ – ఐసిడిఎస్ ప్రాజెక్టు అంటేనే, సేవా భావంతో కూడుకున్నదని, హెల్పర్ నుంచి అధికారివరకు ఏదో డ్యూటీలో కాకుండా సేవా భావంతో పనిచేస్తే, సంస్థ నుంచి అందిస్తున్న సేవలు అర్హులందరికీ సక్రమంగా అందుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమము లో పోషణ, సమతుల్య ఆహారం గురించి గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణగూర్చి ప్రదర్శన నిర్వహించారు.12 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఒక పాపకు అన్న ప్రాసన చేసారు. అలాగే ఈ సందర్భంగా పోషణస్టాల్ ఏర్పాటు చేసారు. అంతేగాక 2సంవత్సరాలుగా ప్రాజెక్ట్ లో రిపోర్ట్ విషయంలో, ప్రోగ్రామ్స్ విషయంలో,ఇతర కార్యాలయ పనుల్లో ఒక టీంగా ఉంటూ, ఐసీడీఎస్ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్ళేలా కృషి చేసిన, చేస్తున్న 21 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, మినిస్ట్రియల్ సిబ్బందికి, అటెండర్ అక్కయ్యకు ఉత్తమ పనితీరు ప్రశంసాపత్రాలను ఆర్జెడి చిన్మయిదేవి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సిడిపిఓ విజయ కుమారి, సూపర్వైజర్లు కనక మహాలక్ష్మి, సునీత, కొండమ్మ, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది అక్కయ్య తదితరులు హాజరయ్యారు.

## పట్టుబడిన ఇసుక లారీలు.. జరిమానా విధింపు...

**నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**





ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలించిపోతున్న సుమారు వంద టన్నులు కలిగిన నాలుగు ఇసుక లారీలను నక్కపల్లి పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. నక్కపల్లి సిఐ కె. కుమారస్వామికి వచ్చిన సమాచారం మేరకు మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద రాజమండ్రి నుంచి అచ్యుతాపురం వైపు వెళ్తున్న నాలుగు లారీలను పట్టుకున్నారు. లారీలపై కేసు నమోదు చేశారు. అక్రమంగా తరలించిపోతున్న ఇసుక లారీలకు అపరాధ రుసుము విధించినట్లు సిఐ తెలిపారు.

## రాజవొమ్మంగిలో చెకుముకి సైన్స్ సంబరాలు

**రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త**



విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తి యుక్తులను వెలికితీయడానికి శాస్త్రీయ దృక్పదంను వెలుగులోకి తేవడానికి చెకుముకి సైన్స్ సంబరాలను జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారు, మండల యు. టి.ఎఫ్ మండల అధ్యక్షులు డి. పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పి.రమణ, జిల్లా కౌన్సిలర్ టి.బొజ్జయ్యల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో పోటీలను నిర్వహించారు. మండలంలో గల 11 యు. పి, ఉన్నత పాఠశాల లను 33 మంది విద్యార్థినీ , విద్యార్థుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మండల స్థాయి నుండి.ప్రథమ స్థానంలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థానంలో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాల, తృతీయ స్థానంలో అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనారు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసా పత్రాలను యం.ఇ.ఓ కె.సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డిలు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్తానాలను సాధించిన విద్యార్థులకు యు. టి.ఎఫ్ అధ్యకులు డి. పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పి.రమణ లు బహుమతులుగా గడియారాలను అందజేశారు. అక్టోబరు 27 తేదీన రంపచోడవరం లో ప్రథమ స్థానం సాధించినవారు పోటీలో పాల్గొననున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో యం.ఇ ఓ లు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, ఉపాధ్యాయులు టి.బొజ్జయ్య, శాంతి పాప, ఎస్.అప్పారావు, చిన్నమ్మాయి, ఆశ, ఫ్లొరెన్సు మణి, స్రవంతి, విశ్వనాద్ రెడ్డి, సి.ఆర్పీలు శ్రీనివాస్, విష్ణు , మంగరాజు, ఆదినారాయణ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

**నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన జే రమేష్ బాబు ను మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు జీవీ పాలెం శంకర్ ఉన్నారు. ఇదిలా ఉండగా ఉప తాసిల్దారుగా నీరజ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

## నూతన ఎస్ఐను సన్మానించిన బిజెపి నేతలు

**కొయ్యూరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



కొయ్యురు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె.వి.నాగర్జునను మంగళవారం మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ– పోలీస్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ ఎంతో మంచి కార్యక్రమమని, ఆ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. దీనికి ఎస్సై స్పందిస్తూ ప్రజల సహకారంతోనే సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ వీలవుతుందని అభిప్రాయపడినట్టు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేమలచంద్రరావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేడిబోయిన చక్రరావు (చిన్న), లగిజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మఠంభీమవరంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ..!

### వార్తకు స్పందన

**కొయ్యూరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



'విద్యుత్ నిల్... విష సర్పాలు హల్ చల్"అంధకారములో భయం భయంగా మఠం భీమవరం వాసులు ' అనే శీర్షికన మంగళవారం 'వార్త ' లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. పాడేరు విద్యుత్శాఖ( ఆపరేషన్) ఈఈ ఏవిఎన్ అప్పారావు ఆదేశాలతో, కొయ్యూరు ఏఈ నాగేశ్వరరావు నేతృత్వంలో మఠం భీమవరం గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు నిర్వహించారు. విద్యుత్ వైరు షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, మరమ్మతులు చేసి సమస్యను అధిగమించడం జరిగిందని విద్యుత్ ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. కాగా గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి బాసటగా నిలిచిన అనకాపల్లి జిల్లా ఎస్పీ దీపిక

### హోంగార్డు కొడుకు పైలా శ్రీనివాసు కు కారుణ్య నియామకం కింద 3నెలలు వ్యవధిలో ఉద్యోగ కల్పన.

**అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ లో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు పైలా అప్పలనాయుడు, పోలీసు శాఖ కు చేసిన సేవలను గుర్తించి వారి కుటుంబాన్ని ఆదుకునే దిశగా హోంగార్డు అప్పలనాయుడు కుమారుడు శ్రీనివాసు కు మంగళవారం కారుణ్య నియామకం కింద హోంగార్డు గా ఉద్యోగం ఇప్పించి, ఉద్యోగ నియామక ఉత్తర్వుల పత్రాలను జిల్లా ఎస్పీ ఎం.దీపిక తన చేతుల మీదుగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డు విధులకు సంబంధించి పోలీసు ఉద్యోగం యొక్క విలువలను, నేటి సమాజంలో నడుచుకో వలసిన తీరును నియామకపుఉత్తర్వులు పొందిన వ్యక్తికి వివరించారు. ఉద్యోగంలో చేరే మొదటిరోజు ఎంతటి ఉత్సాహంతో విధులకు హాజరు అవుతారో అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగాలని కోరారు. తన తండ్రి మృతి చెందిన 3 నెలలు వ్యవధిలోనే, ఎస్పీ స్పందించి, తనకు పోలీస్ శాఖలో హోంగార్డు ఉద్యోగం ఇప్పించి, తమ కుటుంబానికి ఆసరా కల్పించి నందుకు శ్రీనివాసు కృతజ్ఞతలు తెలుపుతూ, అంకిత భావంతో, ఉద్యోగ నిర్వహణ చేస్తానని తెలిపారు.

## కామాక్షి దేవి నవరాత్రులు ఉత్సవాల పుస్తకావిష్కరణ

**అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త**



స్థానిక నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను తెలియజేశారు. మంగళవారం అమ్మవారి ఆలయ మండపంలో దసరా నవరాత్రి మహోత్సవాల పుస్తకాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నవరాత్రులు లో ప్రతిరోజు ఒక అవతారంలో అమ్మవారు దర్శనాలు ఇస్తారని, మూడో తారీకు ప్రారంభం రోజున అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుందని అన్నారు. ఈ ఏడాది కూడా ఈనెల 9 10 11 తేదీల్లో రైతు భారతి మేడ పైన సురభి నాటకాలు అత్యంత ఘనంగా జరుగుతాయని అన్నారు. ఆలయం వద్ద ఎస్ భారతి భాగవతారిణి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర హరికథా కాలక్షేపం, ఈనెల పదో తారీఖున అమ్మవారి మూల విరాట్ కు యాలకులు, లవంగాలతో ప్రత్యేక అలంకరణ జరుగుతుందన్నారు. ఈనెల 14 తారీఖున ఆలయం వద్ద భారీ అన్న సమారాధన, అమ్మవారి అనుపు మహోత్సవం ఘనంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో. ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణ సతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే శిరీష దేవి

**రంపచోడవరం అక్టోబర్, 01, ప్రభాతవార్త**



వై రామవరం మండలం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వచ్చే సేవలను అందించాలని సూచించారు. అనంతరం యార్లగడ్డ గ్రామంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను, అంగన్వాడీలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడటం జరిగింది.

### అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం డాక్టర్ శ్యాంకుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం కూమార్ 60 సంవత్సరాల పైబడి వృద్ధులు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు తీసుకొని, ఆహారం అలవాట్లు పాటించాలన్నారు. తరుచు గా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే వారు ఎప్పటికప్పుడు బిపి, షుగర్ కీళ్ల నొప్పుల, ప్రత్యేక జాగ్రత్తలు పాటిస్తూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిపి షుగర్ పరీక్షలు ప్రతిరోజు ఉచితంగా అందిస్తున్నామని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య శాఖ సూచనలు అలవర్చుకోవాలన్నారు. కావునా 60 సంవత్సరాల వయసు కల్గిన వృద్ధులు ఆసుపత్రికి వచ్చి వైద్య పరిక్షల చేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారిపై గండిని పూడ్చాలంటూ వినతి



రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త

వాతంగి.. ఓగిపాలెం గ్రామాల మధ్య బీటీ రహదారి పై పడిన గండిని తక్షణం పూడ్చాలని, ఆ ప్రాంతంలో కల్వర్టును నిర్మించాలని లోదొడ్డి సర్పంచ్,గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మంగళవారం అధికారులను కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రహదారికి పెద్దపెద్ద గండ్లు పడ్డాయని, ఈ రహదారి మీదుగా రెండు పంచాయితీలకు చెందిన తొమ్మిది గిరిజన గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో గండ్లు పడడం వలన రాకపోకలు అంతరాయం కలుగుతుందని రామారావు అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గిరిజనుల చాలా ఇబ్బందుల పడుచున్న నేపథ్యంలో తక్షణం అధికారులు స్పందించి గండిని పూడ్చి, కల్వర్టును నిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరారు. మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రంను రామారావు అందజేశారు.

## డిగ్రీ విద్యార్థులకు జిల్లాస్థాయి పురస్కారాలు

నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన స్వర్ణాంధ్ర 2024కు సంబంధించి నిర్వహించిన పలు రకాల పోటీల్లో నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పథకాలు సాధించారు. వ్యాసరచన విభాగంలో ఎం. వీరవేణి ,( ద్వితీయ స్థానం) ఆర్. సంజన( తృతీయ స్థానం)లో నిలిచారు. అలాగే వక్తృత్వం లో కే జ్యోతిశ్రీ స్థానంలో నిలిచారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వీరికి బహుమతుల ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య, అధ్యాపకులు,విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## స్థానికులు ఆందోళనతో తీరిన జాతీయ రహదారి సమస్య



రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త

రాజవొమ్మంగి అల్లూరిజిల్లా జంక్షన్ వద్ద జాతీయ రహదారి పనులు లో రోడ్డు ఇరుకుగా ఉండటంతో స్థానికులు ఆందోళన పై అధికారులు, కూటమి నాయకులు సంబంధిత కాంట్రాక్టరుతో మాట్లాడటంతో రోడ్డు వెడల్పుకు పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, సి.ఐ సన్యాసినాయుడు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, టిడిపి నాయకులు గణజాల తాతారావు, చీడిపల్లి అప్పారావు, స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అండర్-17 వాలీబాల్ పోటీలలో విద్యార్థులు







నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా అండర్ 17 వాలీబాల్ పోటీలు ఎస్. రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు ఉన్నత పాఠశాలలో బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు హెూరాహోరీగా విద్యార్థిని విద్యార్థులు తలపడ్డారు. ఈ పోటీలను ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడ జట్లను అప్పారావుతోపాటు టిడిపి నాయకులు నవీన్ రాజు స్కూల్ కమిటీ చైర్మన్ లకు ప్రధానోపాధ్యాయులు పరిచయం చేశారు.

## మండల పరిషత్ వద్ద శ్రమదాన కార్యక్రమం

రాజవొమ్మంగి అక్టోబర్, 01, ప్రభాతవార్త



మంగళవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద .ఎంపీడీఓ. లోకుల యాదగిరేశ్వరరావు అద్వరంలో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది శ్రమదాన కార్యక్రమాన్ని చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ. ఎల్.యాదగిరేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ సాయిలత, టైపిస్టు నాగలక్ష్మి, అనిత, మనోహర్ పాల్గొన్నారు

### కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఓరంతో

## పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్

### అరుకు కాఫీని బహుకరించిన ఐటీడీఏ పీవో



పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఓరం, కార్యదర్శి విభు నయ్యర్ లను పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ జార్ఖండ్ రాష్ట్రంలోని హజారీబాగ్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించిన అరుకు కాఫీ పౌచ్ ని సెక్రటరీకి బహుకరించారు. ఐటీడీఏ పరిధిలో అమలు చేస్తున్న జన్ మన్ కార్యక్రమంలో చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు , విడివిజి లు అమలు గురించి వివరించారు. గిరిజన అభివృద్ధికి మరిన్ని నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయాలని పి. ఓ కోరారు. అదేవిధంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలను వివరించారు.

## విద్యార్థులకు బాసటగా నిలిచిన బిగ్ హెల్ప్..

నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త



బిగ్ హెల్ప్ సంస్థ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆ పాఠశాల విద్యార్థులకు బాసటగా నిలిచింది మంగళవారం ఆగస్టు నెలకి సంబంధించిన పాదరక్షల పంపిణీ పంపిణీ చేశారు జడ్.పి.హెచ్.ఎస్ వేంపాడు నందు విద్యార్థిని, విద్యార్థులకు అందించడం తరగతులవారీగా అందజేశారు. ఈ మేరకు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బిగ్ హెల్ప్ సంస్థ తరపున ప్రాజెక్ట్ డైరెక్టర్ రత్న కళ మిగిలిన ఇతర సభ్యులు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మూర్తి రాజు గణిత సైన్స్ సోషల్ ఉపాధ్యాయులకు అందజేశారు. అందజేశారు. విద్యలకు స్టడీ మెటీరియల్ ఇచ్చి వారి ప్రిపరేషన్ కి సహకరించినందుకు వేంపాడు ఉపాధ్యాయ బృందంవిద్యార్థులందరూ ఎంతో సంతోషంగా చంద్ర పాషా ధనలక్ష్మి బిగ్ హెల్ప్ బృందానికి ధన్యవాదాలు తెలియజేసారు. జడ్.పి.హెచ్.ఎస్ వేంపాడు నందు మానసిక వైకల్యంతో భవిత సెంటర్ లో విద్యను కొనసాగిస్తున్నటువంటి వెందుకూరు రామ రాజు కు సంస్థ తరఫున ట్రావెలింగ్ ఎలివెన్స్ ప్రొవైడ్ చేయడం జరిగింది. తన తల్లి మీన సంస్థ వారికి చాల రుణపడి ఉన్నానని అన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్, ఎంపీడీఓకు వినతి

నర్సీపట్నం అక్టోబర్, 01, ప్రభాతవార్త



నర్సీపట్నం తహశీల్దార్ ఎల్. రామారావు, ఎంపిడిఒ ఉషశ్రీలను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, కాపు సంఘం అధ్యక్షులు ఈ. రమణ, రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ముద్రంశెట్టి పోరాపాటులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసే సక్రమంగా ఖర్చు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు మోపాడ సత్య ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తుల ప్రక్రియ పారదర్శకంగా జరగాలి



అనకాపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త

మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కట్టుదిట్టంగా, భద్రతా చర్యలు పాటిస్తూ, పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వక అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మద్యం దుకాణాల పాలసీపై జిల్లా కలెక్టర్ సంబంధిత ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ 2024 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలను కేటాయించుటకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో 136 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించబోతున్నామన్నారు. పూర్తి వివరాలు గెజిట్ లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు చేయు వ్యక్తులు సదరు మద్యం దుకాణాలకు సంబంధించిన ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ, లాటరీ నిర్వహించు విధానంను కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ ఆఫీసర్ సుధీర్, ఎక్సైజ్ అధికరులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో సంతర్పణ కార్యక్రమం

### ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు చే అన్న సంతర్పణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. గత నెల రోజులుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమాన్ని ఆయన ఎంతగానో ప్రశంసించారు. దసరా భవాని భక్తులు ఎక్కువగా వచ్చి అమ్మవారి ప్రసాదాన్ని అధిక మొత్తంలో సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 270 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడుకి అన్న సంతర్పణ కార్యక్రమం నిమిత్తంగా కొట్టగుల్లి సుబ్బారావు విరాళం అందజేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కొణతాల సతీష్, దన్నేటి పలాస రాము, కిల్లు రాధాకృష్ణం నాయుడు, కిల్లు చంద్రమోహన్ కుమార్ ,కే రత్నా భాయ్ , కారం దేవుళ్ళు, ఆర్టీసీ కండక్టర్ రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పరీక్ష



నర్సీపట్నం అక్టోబర్, 01, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక నర్సీపట్నం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పట్టణంలోని 20 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల సంబంధించి స్కూల్ స్థాయిలో గెలుపొందిన 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండల స్థాయి పరీక్షలలో ప్రైవేట్ పాఠశాలల సంబంధించి అమరావతి స్కూల్ మొదటి స్థానంలోనూ, డాన్ బాస్కోస్ ద్వితీయ స్థానంలోనూ అర్హత సాధించారు. ప్రభుత్వ పాఠశాల సంబంధించి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ మొదటి స్థానంలోనూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) ద్వితీయ స్థానం లోను అర్హత సాధించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో జెట్టి ఎల్లమంద, శ్రీరామరాజు, గౌరునాయుడు, జోగినాయుడు తదితరులు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించగా జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. త్రిమూర్తులురెడ్డి అధ్యక్షత వహించారు. విశ్వనాథం సమన్వయ కర్తగా వ్యవహరించారు.

## గ్రామసభలు సక్రమంగా నిర్వహించాలి

నర్సీపట్నం అక్టోబర్, 01, ప్రభాతవార్త



అక్టోబర్ 3వ తేదీన రాజ్యాంగబద్దంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించాల్సిన మూడో విడత గ్రామసభలను సక్రమంగా నిర్వహించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సహ చట్టం 2005 అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ కోరారు. మంగళవారం మండల పరిషత్ సూపరిండెంటెంట్ రమణబాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిలానీ మాట్లాడుతూ నర్సీపట్నం మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామసభ సక్రమంగా నిర్వహణకు తగు చర్యలు తీసుకొని విజయవంతంగా నిర్వహించి గ్రామాభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.

## 3వ తేదీ నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



నర్సీపట్నం అక్టోబర్, 01, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. తేది 03-10-2024 గురువారం ఉదయం 9:18 గంటలకు కలశస్థాపనతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి అని దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి తెలిపారు. మంగళవారం నవరాత్రి ఏర్పాట్లను సుధారాణి, ఉత్సవ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మవారి చీరల వేలం పాటను సంవత్సరానికి గాను ఒక లక్ష 80 వేలకు ప్రగాఢ సత్తిబాబు దక్కించుకున్నట్లు ఈవో సాంబశివరావు ప్రకటించారు.స్పీకర్ అయ్యన్న గారి తనయుడు, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణిని కోరారు.ప్రధాన అర్చకులు నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, తేది 03-10-2024 నుండి 13-10-2024 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12:00 నుండి 2:00 గంటల వరకు ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఆవరణలో అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలియజేశారు.భక్తులు అమ్మవారి పూజ చేయించుకోవాలనుకుంటే, రూ.300/- చెల్లించి రశీదు పొందవలసిందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పింఛన్ల పంపిణీ





నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త



మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సారధ్యంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పంపిణీ కార్యక్రమం పూర్తి చేశారు. ముందుగా గ్రామాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవడంతో పింఛన్లను సకాలంలో వారికి అందజేయగలిగారు. సచివాలయ సిబ్బంది తెల్లవారుజాము నుంచే వారి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు ఎండిఓ సీతారామరాజు మాట్లాడుతూ సుమారు 95 శాతం పింఛన్లు పంపిణీ చేయగలిగామని మచ్చగాడు గ్రామాల్లో అందుబాటులో లేకపోవడం వలన రెండో రోజుకి అందజేసేందుకు సిద్ధం చేశామని చెప్పారు. ఈ సందర్భంగా చందనాడలోని పాఠశాలలను ఎండిఓ సీతారామరాజు తనిఖీలు నిర్వహించి మధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండిఓ తో పాటు ఈవోపీఆర్డి సత్యనారాయణ, ఎంఈఓ లు నరేష్ నూకరాజు ఏవో ఉమా ప్రసాద్, జేఈ నాగభూషణం ,ఏపీవో ,ఏపీఎం లతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆహుతులను అలరించిన జానపద నృత్య కళారూపం



గాజువాక, అక్టోబర్, 01 ప్రభాతవార్త

నగరంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టుల అవార్డుల ప్రధానోత్సవంలో నవ్య డాన్స్ అకాడమీ నిర్వాహకురాలు మొల్లేటి నవ్య ఆధ్వర్యంలో అకాడమీ కళాకారులు బయ్యవరపు శిరీష, గుజ్జు నీరజ, బోర దేవహర్షిని, దాస్ సేజల్, నెయ్యల శ్రేయ, చిన్ని సాయి హర్షిని, పొలమర శెట్టి అక్షయ కనకమహాలక్ష్మి, చాట్ల హర్షిత, దేవి పల్లి పద్మావతి, నయన వరలక్ష్మి ప్రదర్శించిన జానపద నృత్య కళా రూపం దింసా ఆహుతులను అలరించింది. నృత్యం పట్ల పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.

### 17 మంది మావోయిస్టు మిలీషియా సభ్యులు

## జిల్లా ఎస్పీ ముందు లొంగుబాటు

### జనజీవన స్రవంతిలో మావోయిస్టులు రావాలి:

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త



నిషేదిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీ పెదబయలు ఏరియా కమిటీకు చెందిన 17 మంది మిలీషియా సభ్యులు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అడిషనల్ ఎస్పీ కె.దీరజ్, ఎ/198 బెటాలియన్ సిఆర్ పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పీ.ఛారియన్ రాజు ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. లొంగీ పోయిన మిలీషియా సభ్యులు గిన్నెలకోట, లండులు మరియు ఇంజరి ప్రాంతాల్లో అనేక నేరాలకు పాల్పడిన ఈ మిలీషియ సభ్యులు మావోయిస్టు ఉద్యమం యొక్క కాలం చెల్లిన భావజాలం నుండి వైదొలగాలని నిర్ణయించుకునీ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీసు శాఖ చేపట్టిన స్ఫూర్తి, ప్రేరణ, నిర్మాణ్ వంటి కార్యక్రమాల ద్వారా అనేక మంది యువత ఉద్యోగ ఉపాది అవకాశాలు పొందారు. స్ఫూర్తి కార్యక్రమం క్రింద 600 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా 48 మందిని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రేరణ కార్యక్రమం క్రింది 1150 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 220 మంది సభ్యులను టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక ఐ ఉపాధిపొందుతున్నారు. సాంకేతిక నేపథ్యం ఉన్న 104 మంది గిరిజన విద్యార్థులను విజ్ఞాన యాత్ర కోసం ఎఎంటిజెడ్ పారిశ్రామిక ప్రాంతానికి తీసుకు వెళ్ళి వారికి వైద్య పరికరాలు తయారీ మరియు పరిశ్రమలలో ఉపాది అవకాశాలను వివరించడం జరిగింది.అదివిధంగా పోలీసువారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు మొదలైన కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పోలీసు వారి ముందు స్వచ్ఛంగా లొంగిపోయారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన 23 మంది సీపీఐ (మావోయిస్ట్) పార్టీ సభ్యులకు రూ.23 లక్షలు మంజూరు చేసింది. వారికి ఒక్కొక్కరికి రూ.1 లక్ష విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగినది.ఈ కారణాలతో మిలీషియ సభ్యులను లొంగిపోవడానికి ప్రేరేపించింది. పెదబయలు మండలం కోర్ ఏరియాతో సహా జియో, ఎయిర్టెల్ మరియు బిఎస్ఎన్ఎల్తో సహా దాదాపు 100 సెల్ టవర్లను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు మారుమూల ప్రాంతాలకు అంటే గిన్నెలకోట, ఇంజరి, జామిగూడ ప్రాంతాలకు రోడ్లు పూర్తయ్యాయి, జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాలకు మరిన్ని రోడ్లు నిర్మించ నున్నారు. ప్రస్తుత రహదారి నెట్వర్క్ కారణంగా, ప్రజలు అన్ని ముఖ్యమైన ప్రదేశాలకు అంటే, మండల ప్రధాన కార్యాలయాలు, ఆసుపత్రులు, సంతలు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన వాటికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ వాహనాల ద్వారా సులభంగా రవాణా చేయగలుగుతున్నారు. అదనంగా ప్రభుత్వ నిర్మాణాత్మక సరెండర్ విధానం మరియు అభివృద్ధి పదకాలు వారిని జన జీవన స్రవంతిలో తిరిగి చేరేలాప్రోత్సహించాయి. ఈ సందర్భ%శీ%గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత బర్దర్ మాట్లాడుతూ ప్రభుత్వం. కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పదకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పదంలో నడిచే విధంగా తోడ్పడాలని మావోయిస్టులకు పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా గాని, బందుమిత్రుల ద్వారా గాని, తమ దగ్గర లోని పోలీసు స్టేషన్ లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులును గాని సంప్రదించగలడు ఎస్పీ సూచించారు. ఈ సమావేశం లో పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ డీ.దీనభందు,ఎస్ బి సి ఐ అప్పలనాయుడు,డీ అర్ సి బి సి ఐ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్యం ద్వారా నాణ్యమైన దిగుబడులు...

### పొటాషియం ,ఎరువులు తప్పనిసరిగా వాడాలి- శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్

నక్కపల్లి, అక్టోబర్, 01, ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా సమయానుకూల అవగాహన కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చవచ్చని వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ అన్నారు. సమతుల్య ఎరువుల యాజమాన్యం ద్వారా, సరైన సమయంలో పొటాషియం ఎరువులను వాడడం ద్వారా ఆరోగ్యకరమైన పంటతో పాటు, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అని బిసిటీ - కృషి విజ్ఞాన కేంద్రం, సస్యరక్షణ శాస్త్రవేత్త, బండి నాగేంద్రప్రసాద్ వివరించారు. మంగళవారం దేవవరం, చిన్నదొడ్డిగల్లు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వరి, జీడి మామిడి, కొబ్బరి, పత్తి పంటలలో యాజమాన్య చర్యల గురించి అవగాహన కల్పించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా పోషక లోపాలను గుర్తించడం, తెల్లచిత్త మరియు పాముపొడ తెగులు యాజమాన్య చర్యల గురించి అధికారులు అవగాహన కలిగించారు. వరి పంటలో ఎకరాకు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చల్లడం ద్వారా ముదురాకులు ఎరుపెక్కడాన్ని తగ్గించవచ్చని సూచించారు. పత్తి పంటలో పూత యాజమాన్యం, కొబ్బరిలో కొమ్ము పురుగు యాజమాన్యం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామాల అభ్యుదయ రైతులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు నాయుడు, కృష్ణమోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

## 40 వైన్ షాపులు కేటాయింపు

### పాడేరు లో 4,అరకు వ్యాలీ 4, చింతపల్లి లో 3, చింతూరు లో 3:జి.మాడుగుల,పెదబయలు, రంపచోడవరం, రాజవొమ్మంగి, జీకే వీధి,అడ్డతీగల, ఎటపాక , వి.అర్.పురం మండలాల్లో రెండేసి వైన్ షాపులు కేటాయింపు:

పాడేరు, అక్టోబర్, 01, ప్రభాతవార్త

కూటమి రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులను ప్రైవేటు యాజమాన్యాలు నిర్వాహణలో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి లో ఉన్న 22 మండలాల్లో 40 వైన్ షాపులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసారు.అల్లూరి జిల్లా లో 22 మండలాల్లో 40 వైన్ షాపులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి దరఖాస్తులను ఆహ్వానించారు.అల్లూరి జిల్లా లో 40 వైన్ షాపులకు గాను పాడేరు పట్టణంలో 4 వైన్ షాపులు,హుకుంపేట లో ఒకటి,జి.మాడుగులలో రెండు, పెదబయలు లో రెండు,ముంచంగి పుట్టు లో ఒకటి,అరకు లోయలో 4, దు%శీ%బ్రిగుడ లో ఒకటి,అనంతగిరి లో ఒకటి,చింతపల్లి లో మూడు,జి కే వీధిలో రెండు,కొయ్యూరులో ఒకటి,రంపచోడవరం లో రెండు, దేవీపట్నం లో ఒకటి,వై.రామవరం లో ఒకటి,అడ్డతీగల లో రెండు,గంగవరం లో ఒకటి,మారెడిమిల్లి లో ఒకటి, రాజవోమ్మ%శీ%గి లో రెండు,చింతూరు లో మూడు, ఎటపాక రెండు,కూనవరం ఒకటి, వి.అర్.పురం రెండు వైన్ షాపులకు దరఖాస్తులను ఆహ్వానించారు.దరఖాస్తు ఫీజు రెండు లక్షలు కాగా వైన్ షాపుల లైసెన్స్ గడువు 2024 నుంచి 2026 వరకూ గడువు విధించారు.దాఖాస్తు చేయడానికి ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అన్ లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న దరఖాస్తులను పాడేరు, అరకు, చింతపల్లి, రంపచోడవరం, చింతూరు ఎక్సైజ్ స్టేషన్ లలో గడువులోగా అందజేయాలన్నారు.ఈ నెల 11 వ తేదీన అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైన్ షాపులు కేటాయింపులపై డ్రా పద్ధతి లో దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు ఎవరుంటారో డ్రా లో ఎవరి పేరు వస్తె వారికి ఆయా వైన్ షాపులను కేటాయించడం జరుగుతుందనీ జిల్లా జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ స్పష్టం చేసారు.2024 నుంచి 2025 వరకూ 65 లక్షలు లైసెన్స్ ఫీజు ఉండగా 2025 నుంచి 71 లక్షల 50 వెలు లైసెన్స్ ఫీజు ను నిర్ణయించారు.దాఖాస్తూ చేసునే నిర్వాహకులు 2లక్షలు డీపీజిట్ చేయవలసి ఉంటుందని డ్రా లో రాని వారికి తిరిగి డిపాజిట్ 2లక్షలు తిరిగి ఇవ్వడం జరగదని అధికారులు స్పష్టం చేసారు.

## అక్టోబర్ 16న 5వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

**(విశాఖపట్నం - ప్రభాత వార్త):** మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలో గల వార్డు నెం 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 లకు జ్ఞానాపురంలో ఉన్న 5వ జోనల్ కార్యాలయములో వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,24,48,52, 54,55,56,57,58, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1, త్రినాధపురం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01 లకు బహిరంగ వేలము నిర్వహించబడునని జోనల్ కమీషనరు బి.రాము మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.అలాగే వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపంలకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హాకర్ మండలం, పల్లివీది రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు గుత్తకిచ్చుటకు వేలం పాట జరుగునని తెలిపారు. కావున ఆసక్తి గల వారు జివిఎంసి నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొన వలసిందిగా కోరారు. తదుపరి పూర్తి వివరాల కొరకు జోన్-5 (జ్ఞానాపురం) కార్యాలయము పని దినములలో పర్య వేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలియజేసారు.

## జాతీయ స్థాయి పోటీలకు విజ్ఞాన్ విహార విద్యార్థులు

ఆనందపురం అక్టోబర్ 1, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గుడిలోవ విజ్ఞాన్ విహార విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠ శాల యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. నగరంలోని ఏబీఎన్ కళాశాల మైదానంలో ఇటీవల జరిగిన ఇంద్రాణి జగ్గారావు 34వ ఏపీ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో విజ్ఞాన విహార విద్యార్థులు శ్రీవత్సవ, దిలీప్ కుమార్ పాల్గొని సత్తా చాటారు. దీంతో వారిద్దరూ హైదరాబాద్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ వారికి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో వారు సత్తా చాటాలని విద్యార్థులను అభినందిస్తూ ఆకాంక్షించారు.

## లలితా దేవి శరన్నవరాత్రి మహోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

మాధవధార, అక్టోబర్ 01, ప్రభాతవార్త



స్థానిక మురళి నగర్ రామాలయంలో శ్రీ లలితా దేవి శరన్నవరాత్రి పూజా మహోత్సవాల గోడ పత్రికను మంగళవారం నాడు ఆలయ ఆవరణలో ఆలయ అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులుచే ఆవిష్కరణ చేసారు. ఆలయ కార్యదర్శి సనపల వరప్రసాద్ మాట్లాడుతూ మురళినగర్ లలితా దేవి ఆలయంలో శరన్నవరాత్రులు ప్రతిష్టాత్మకంగా వైభవంగా ప్రతి సంవత్సరం జరుగుతాయని ఈ సంవత్సరం కూడా విశేష ఏర్పాట్లు చేస్తున్నామని అక్టోబర్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అదే విధంగా ప్రతిరోజు సాయంత్రం సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్ తెలియజేశారు.ఆలయ అధ్యక్షులు టి నారాయణ రెడ్డి, ఆలయ కోశాధికారి పెంటకోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎస్ఎంకే మోహన్,పెంటకోట వెంకటరావు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పెన్షన్ల పంపిణీ

విశాఖపట్నం, అక్టోబర్ 1ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా ఎన్టీఆర్ వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా 29వ వార్డ్ కార్పొరేటర్, మాజీ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్ ఉరికిటీ నారాయణ రావు ఆధ్వర్యంలో ఈ రోజు విశాఖ, దక్షిణ నియోజకవర్గం, 29వ వార్డ్‌లో అధికారులు, ప్రజా ప్రతినిధులు,టీడీపీ నాయకులు సమక్షంలో పింఛన్లు పంపిణి చేయడం జరిగింది. తెలుగుదేశం నాయకులు ఒమ్మి శ్రీను,సింగంపల్లి కొండ, చోళంగి శేఖర్, మహిళా నాయకులు పల్లా రాధ లక్ష్మి, కార్యకర్తలు, నారాయణ అన్న అభిమానులు, సచివాలయం అడ్మిన్, వెల్ఫేర్ సెక్రటరీ, ఉమెన్స్ ప్రొటెక్షన్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉప రవాణా కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ

మాధవధార, అక్టోబర్ 1, ప్రభాతవార్త



విశాఖపట్నం ఉప రవాణా కమిషనర్ గా విజయవాడ నుంచి బదిలీపై వచ్చిన జి ఆదినారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన నగర పోలీస్ కమీషనర్ శంక బ్రతా బాగ్చి ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమ్ అందజేసి అభినందనలు తెలిపారు. ఉప రవాణా కమిషనర్‌గా జి ఆదినారాయణ మంగళవారం ఉదయం ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలోని బాధ్యతలు స్వీకరించారు.ఇందులో భాగంగా శాఖ పరమైన పలు విషయాలపై సిబ్బందితో చర్చించారు.అనంతరం కార్యాలయ సిబ్బందిని అయనను కలిసి అభినందించారు.అయితే గత పది రోజుల క్రితమే పదోన్నతిపై విజయవాడ ఉప రవాణా కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ బదిలీపై విశాఖ వచ్చారు.విశాఖ ఉప రవాణా కమీషనర్‌గా విధులు నిర్వహించిన రాజారత్నం విజయవాడకు బదిలీ అయ్యారు.

## ఫలిస్తున్న విశాఖ పోలీస్‌ల కృషి

### తగ్గుతున్న రోడ్డు ప్రమాదాలు - పోలీస్ కమిషనర్ శంఖబ్రతకు జేజేలు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)





విశాఖ నగర పోలీసుల కృషి ఫలిస్తుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చేసిన అనేక చర్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి రూల్స్ బ్రేకర్స్ పై కొరడా ఝులిపిస్తూ వచ్చారు.అలాగే నగర ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి రోడ్డు ప్రమాదాల పట్ల చైతన్యవంతులను చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిచే తప్పని సరిగా హెల్మెట్ ధరించేలా చేసి ఎంవి యాక్ట్ నిబంధనలను ఖచ్చితముగా అమలు చేస్తున్నారు..తద్వారా నగరంలో ఘోరరోడ్డు ప్రమాదాలు, రోడ్డు ప్రమాద మరణాలు బాగా తగ్గుముఖం పట్టాయి..విశాఖ నగరంలో గత ఏడాది ఆగస్టులో 30 ఘోర రోడ్డు ప్రమాదాలు జరగగా 38 మంది మృతి చెందారు. అలాగే గతాడాది సెప్టెంబర్ లో 32 రోడ్డు ప్రమాదాల్లో 32 మంది మృతి చెందారు. ఈ ఏడాది ఆగస్టులో 27 రోడ్డు ప్రమాదాల్లో 27 మంది మృతి చెందారు. ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన 17 రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృత్యువాత పట్టారు..రెండేళ్లలో ఆగస్టు, సెప్టెంబర్ నెలల గణాంకాలను పరిశీలించినట్లయితే రోడ్డు ప్రమాదాలు అందులో మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గినట్లు స్పష్టంగా కనిపిస్తుంది.. విశాఖ ట్రాఫిక్ పోలీసులు ప్రధాన కూడళ్ళు, కాలేజీలు, స్కూళ్ళలో అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తూ, ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను 108, ప్రైవేటు అంబులెన్సుల ద్వారా గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రులకు తరలించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను వాటిలోని మరణాలను తగ్గించగలిగారు.

### సెప్టెంబర్ 1 నుండి అమలు చేస్తున్న నిబంధనలు ఇవే

ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తిగానీ, వెనుక కూర్చున్న వ్యక్తిగానీ, వాహనం పై ప్రయాణిస్తున్న ప్రతీ ఒక్కరు బిఐఎస్ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించవలెను.ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించవలెను. అతి వేగంతో వాహనంను నడిపరాదు.ప్రమాదకరంగా వాహనం ను నడిపరాదు, చరవాణి తో మాట్లాడుతూ వాహనం నడిపరాదు. మద్యం సేవించి వాహనం ను నడిపరాదు.రేసింగ్, వేగం యొక్క ట్రయల్స్ చేయరాదు. రహదారి భద్రతను ఉల్లంఘించడం ద్వారా బహిరంగ ప్రదేశంలో అసురక్షిత స్థితిలో వాహనాన్ని ఉపయోగించరాదు, శబ్దం, వాయు కాలుష్యంతో వాహనాన్ని నడపరాదు,ద్విచక్ర వాహనంపై ట్రిబుల్ రైడింగ్ చేయరాదు. అత్యవసర వాహనాలకు దారి ఇవ్వకుండా అజాగ్రత్తగా నడిపరాదు.

### ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే ప్రాణాలను పణంగా పెట్టినట్టే

విశాఖలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత విజ్ఞప్తి చేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతీ ఒక్కరికీ ఎంతో ఆవశ్యకమన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే ప్రాణాలను పణంగా పెట్టినట్లేనని తద్వారా కుటుంబ సభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని అన్నారు. వాహనదారులు, వాహనములు నడుపునప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దసరా సంబరాలు

విశాఖపట్నం, అక్టోబర్ 1ప్రభాతవార్త



శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పెందుర్తి బ్రాంచ్ నందు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని సంబరాలు జరిపారు. పాఠశాలల రీజినల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ జ్యోతి ప్రజ్వాలన చేసి ఉత్సవాలను ప్రారం భించారు. ముద్దులొలికే చిన్నారులు నవదుర్గలుగా అలంకరించుకొని సాక్షాత్తు ఆ అమ్మవారిని తలపించారు. విద్యార్థులు తమ ఆట పాటలతో, నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తారకేశ్వరరావు మాట్లాడుతూ హిందువుల ముఖ్యమైన పండుగ గనక "శరన్నవరాత్రి " అని కూడా అంటారని తెలిపారు. ఈ పండుగలలో మొదటి మూడు రోజులు పార్వతి దేవికి, తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవికి, ఆ తర్వాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు చేస్తారని తెలిపారు. విద్యార్థులకు, వారి తల్లి తండ్రులకు ఉత్తరాంధ్ర పాఠశాలల ఏజీ ఎంఎం వి.సురేష్, పాఠశాలల రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ అందరు ఆయు ఆరోగ్యలతో ఉండాలని అమ్మవారి దయ అందరి మీద ఉండాలని కోరుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎస్.వి గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం.ఆర్. వి.శేషగిరి, అసిస్టెంట్ డీన్ హఫసా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టి.శోభ, ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



## విశాఖ హార్బర్ ఏసీపీ మోజెస్ పాల్ సస్పెండ్

### అవినీతి ఆరోపణల నేపథ్యంలో డిజిపి ఉత్తర్వులు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):

విశాఖ హార్బర్ ఏసీపీ మోజెస్ పాల్ ను డీజీపీ సస్పెండ్ చేశారు. తమ వద్ద లంచం తీసుకుని పని చేయలేదంటూ బాధితులు ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు చేపట్టినట్టు తెలుస్తుంది...మూడ్రోజుల క్రితమే ఈ సంఘటన చోటు చేసుకున్నప్పటికి ఆలస్యంగా వెలుగు చూసింది.విశాఖ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక ఎస్సీ, ఎస్టీ కేసులో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తిని కేసు నుంచి తప్పిస్తానని హార్బర్ ఏసీపీ మోజెస్ పాల్ ఏడాదిగా నమ్మిస్తూ ,కేసు నుంచి తప్పించకపో వడంతో బాదితులు నేరుగా సీపీని ఆశ్రయించారు. పూర్తి ఆధారాలు సమర్పిం చడంతో సీపీ ప్రతిపాదనల మేరకు డీజీపీ మోజెస్ పాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు ...మల్కాపురం,వన్ టౌన్, న్యూ పోర్ట్, హార్బర్ పోలీస్ స్టేషన్లకు ఏసీపీగా ఉన్న మోజెస్ పాల్ రెండేళ్లగా వైజాగ్ ను పట్టుకు వేలాడుతున్నారనే ఆరోపణలున్నాయి. 1991వ బ్యాచ్ కు చెందిన ఆయన (గుంటూరు రేంజి)విశాఖలో అడుగు పెట్టినప్పటి నుంచీ అనేక విమర్శ లెదుర్కొన్నారు. వివిధ సంఘటనల నేపథ్యంలో కార్మిక సంఘాల నేతలకు అందజేయాలంటూ గంగవరం పోర్ట్ యాజమాన్యం నుంచి కూడా మోజెస్ పాల్ భారీ మొత్తంలో సొమ్ములు వసూలు చేశారని సమాచారం. ఆయన సమాజవర్గానికి చెందిన సిబ్బందిని కాపాడుకుంటూ వస్తూ, రౌడీ షీటర్లతో సైతం మోజెస్ పాల్ అంటకాగారని తెల్సింది. ఏసీపీ స్థాయిలో ఉన్న ఒక అధికారి విశాఖలో సస్పెండ్ కావడం అవమానమేనని సహచర పోలీస్ సిబ్బందే గుసగుసలాడుకుంటున్నారు. ఆయన అవినీతి, ఆరోపణల్ని ఉన్నతాధికారులు ఆరా తీయాలని బాధితులు కోరుతున్నారు. బదిలీల్లో భాగంగా ఏసిపిని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు సరెండర్ చేసేసినా అధికారుల అండతో ఇంకా విశాఖలోనే కొనసాగుతూ వస్తున్నారు.



## రెండు పంచాయితీలలో కేంద్ర బృందం పర్యటన

### సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన

ఆనందపురం అక్టోబర్ 1, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడానికి మంగళవారం కేంద్ర బృందం మండలంలోని రెండు పంచాయితీలలో పర్యటించింది. కణమాం, వెల్లంకి పంచాయితీలలో కేంద్ర బృందం సభ్యులు అనీల్ గైక్వాడ్, అనీల్ నింబార్కర్‌తో పాటు ఎంపీడీవో వి.జానకి, ఏపీడీ ఆంజనేయులు, ఈఓపిఆర్డీ కెల్ల రామారావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో అమలు జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, రోడ్లు, కాలువలు, ఫించన్లు, రేషన్ సరుకులు సరఫరాను పరిశీలించారు. కొంతమంది లబ్ధిదారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో తవ్విన చెరువులు, కంద కాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంచాయితీలలో రికార్డులను పరిశీలించి సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంకి దివిస్ ఆర్థిక సహకారం

భీమునిపట్నం, అక్టోబర్ 1 ప్రభాత వార్త



దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చిప్పాడ వారు భీమిలి 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం లో సుమారు 12 లక్షల రూపాయలు విలువ గల మరమ్మత్తు పనులు పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి పణికుమార్ మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంగా రూపుదిద్దుకున్నాక నిధుల కొరత కారణంగా ఆపరేషన్ థియేటర్ , ఎక్స్ రే రూము అసంపూర్తిగా ఉండిపోవడం వలన పేషంట్ల అసౌకర్యమును గుర్తించి దివిస్ యాజమాన్యం వారు ప్రజారోగ్యం సంరక్షణలో భాగంగా సిఎస్ఆర్ నిధులతో అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తి చేయడం జరిగింది అంతేకాకుండా పేషంట్ల సౌకర్యార్థం సిసి రోడ్డు నిర్మించరని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ప్రతినిధి ఏ శ్రీనివాస్, కే నరసింహ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాటితూరు పాఠశాలకు పూర్వపు విద్యార్థులు బల్లలు కుర్చీల వితరణ

భీమునిపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



తాటితూరు పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు 2003- 2004 బ్యాచ్ కి సంబంధించి నటువంటి 10 వ తరగతి విద్యార్థులు ఈరోజు పాఠశాలకి సైన్స్ ల్యాబ్ కోసం బల్లలు, కుర్చీలు అందించడం జరిగినది. సుమారు పదివేల రూపాయల సామాన్లను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసరావు తెలియజేశారు. అందించిన వారిలో తమ్మిన సురేష్, పల్లా శ్రీను, సింగ వరపు వెంకటరమణ, తిప్పల రమేష్, టి.కనక రత్నం పి. రమాదేవి సిహెచ్. అప్పలరాజు, కే. కుమారి పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పూర్వపు విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.ఎస్.వి. ప్రసాద్ రావు ,అప్పలనాయుడు, వి. శ్రీనివాసరావు, ఎం గణేష్, చంద్రశేఖర్, పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఆనందపురం సబ్ స్టేషన్ 11 కెవి పెద్దిపాలెం ఫీడర్, లైన్ మెయింటెనెన్స్ కొరకు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడు నని ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పెద్దిపాలెం, పల్లిపేట, మచ్చవాని పాలెం, పొడుగుపాలెం చందక, గొట్టిపల్లి, వెంకటాపురం, కుసులువాడ బంటుబిల్లి కల్లాలు, తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగ దారులుకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగునని శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## రెండు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ఆనందపురం అక్టోబర్1, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని శొంఠ్యం, మామిడిలోవ గ్రామం లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం అవశ్యకత గురించి, మట్టి నమూనాలు సేకరణ, వాటి ఫలితాల విశ్లేషణ గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం విభాగం ఎన్ఎఫ్ఏ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పంటలను పండించే విధానం, పురుగులు, తెగుళ్ల నివారణకు కషాయాలు వినియోగం, మార్కెటింగ్ సౌకర్యాలపై అవగాహన కల్పించారు.శొంఠ్య అగ్రికల్చర్ అసిస్టెంట్ కే. వినూత్న, రైతులు పాల్గొన్నారు.

## స్పా, మసాజ్ కేంద్రాలపై దాడులు

### 83 కేంద్రాలపై 200 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు -నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్పా సెంటర్స్‌కు నోటీసులు -విధివిధానాలకు అనుగుణంగా కేంద్రాలను నడపకపోతే చర్యలే : విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో మసాజ్ కేంద్రాలు(స్పా)లలో అనైతిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందు నగర వ్యాప్తంగా పోలీస్ కమిషనర్డా శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు స్పా/ మసాజ్ కేంద్రాలలో కేంద్రాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. స్పా/ మసాజ్ కేంద్రాలలో మాదక ద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాలు, అక్రమ రవాణా, ఇతర అసాంఘిక చర్యలను పూర్తిగా నిర్వీర్యం చేయుటకు పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఆదివారం రాత్రి 83 స్పా/ మసాజ్ కేంద్రాల్లో 200 మంది సిబ్బందితో దాడులు జరిపారు. రాత్రి 7.45 నుండి 21.30 మధ్య చేపట్టిన ఈ తనిఖీలలో31 స్పా/ మసాజ్ కేంద్రాలు తెరచి ఉండగా, మిగిలిన 52 స్పా/ మసాజ్ కేంద్రాలు మూసి ఉండగా పలు కేంద్రాల్లో ఉల్లంఘనలను గుర్తించారు.. వాటిలో రెండు స్పా/ మసాజ్ కేంద్రాలకు లేబర్ సర్టిఫికెట్స్ లేనట్టు గుర్తించారు. 25 కేంద్రాలకు ఫైర్ అనుమతులు లేవనీ, 10 కేంద్రాలకు ట్రేడ్ లైసెన్స్ లేనట్టు,18 కేంద్రాలకు జీఎస్టీ లేకపోవడం, ఒక కేంద్రంలో సీసీటీవీకెమెరాలు లేకపోవడాన్ని, 2 కేంద్రాలకు సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ లేకపోవడాన్ని, ఒక కేంద్రములో 4గురు విదేశీ సిబ్బంది ఉన్నట్టు, మరో కేంద్రములో పశ్చిమ బెంగాల్ సిబ్బంది ఉన్నట్టు,3 కేంద్రాలకు తలుపులు గడియలు ఉన్నట్లు ఉల్లంఘనలు ఉన్నాయి

### ఉల్లంఘనలు గుర్తించిన స్పా/ మసాజ్ కేంద్రాలకు నోటీసులు ..

విశాఖ నగరంలో నిఘంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్పా/ మసాజ్ కేంద్రాలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోకపోవడం, పరిమితికి మించి కార్మికులను నియమించడం, జిఎస్టి సర్టిఫికెట్ లేకపోవడం ,పన్నులు కట్టకపోవడం తదితర నిబంధనలను ఉల్లగిస్తూ నడపబడుతున్న స్పా/ మసాజ్ కేంద్రాలకు నోటీసులు అందజేశారు. అలాగే ఆయా శాఖలకు సంబంధిత అధికారులకు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న స్పా/మసాజ్ కేంద్రాలపై తదుపరి చర్యలు తీసుకోవాలని నివేదికను పంపించారు.

### విధివిధానాలకు అనుగుణంగా స్పా/ మసాజ్ కేంద్రాలను నడపండి ..

విధివిధానాలకు అనుగుణంగా స్పా/ మసాజ్ కేంద్రాలను నడపాలని పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి నిత్వహులకు హెచ్చరించారు. స్పా/ మసాజ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించిన లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7995095799ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## భీమిలి క్రికెట్ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఎంపికైన గంటా రవితేజ

భీమిని పట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



ఎబీసీ నూతన కార్యవర్గం భీమునిపట్నంకి చెందిన అసోసియేషన్ ఆఫ్ భీమిలీ క్రికెటర్స్ (ఎబిసి) సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసారు. ఈ సంఘానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజను గౌరవ అధ్యక్షులుగా, అధ్యక్షులుగా సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి గొలగానినరేంద్ర కుమార్, కోశాధికారిగా సంతోష్, సహాయ కార్యదర్శిగా అడిదం అంజనీ కుమార్‌లను నియమించారు త్వరలోనే నియోజవర్గ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించాలని తీర్మానించారు.

## ఆనందపురంలో చెకుముకి సైన్స్ సంబరాలు




ఆనందపురం అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఆనందపురం ఉన్నత పాఠశాల మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాల స్థాయి పోటీలలో గెలుపొందిన మండలంలోని 18 పాఠశాలలకు చెందిన సుమారు 80 మంది హాజర య్యారు. ఇక్కడ నిర్వహించిన మండలస్థాయి పోటీల లో గిడిజాల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలోనూ, ఆనందపురం, బోయిపాలెం విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. వీరు ఈనెల 27న జరగబోవు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ పోటీలలో గెలుపొందినవారికి ప్రధానోపాధ్యాయులు ఆర్.కె.పట్నాయక్ బహుమతులు అందజేసారు. జనవిజ్ఞాన వేదిక, ఆనందపురం కన్వీనర్ పెద్దింటి త్రినాధరావు పాల్గొన్నారు.

## యువత స్వచ్ఛభారత్‌ను ఉద్యమంలా చేపట్టాలి



గాజువాక,అక్టోబర్ 01,ప్రభాతవార్త

యువత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని, పరిశుభ్ర భారతావని నిర్మాణంలో కీలక పాత్ర వహించాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఆవరణలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ 4.0 కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ - సెయింట్ ఆన్స్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథక వాలంటీర్లు ఒక్కొక్కరు మూడు కేజీల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న 60వ వార్డు శానిటరీ ఇన్స్ పెక్టర్ సతీష్ మాట్లాడుతూ- యువత ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడమే కాక ప్రజల్లో తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త పట్ల అవగాహన కలిగించాలని అన్నారు. విద్యార్థినులు చేపట్టిన కార్యక్రమాన్ని ప్రశంసించారు. కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లీన్, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల, ఇతర జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు అంజలీదేవి, సంధ్యారాణి, నదియా మరియు 200 మంది జాతీయ సేవా పథక కార్యకర్తలు పాల్గొన్నారు. గత పదిహేను రోజులుగా సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను శానిటరీ ఇన్స్ పెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి వాలంటీర్ కు మై భారత్ టోపీని, డైరీని, పెన్నును జాతీయ సేవా పథక సౌజన్యంతో అందజేశారు.

## కృష్ణశ్రీకిఉత్తమ జర్నలిస్ట్ అవార్డు



గాజువాక,అక్టోబర్ 01,ప్రభాతవార్త

ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టుల అవా ర్డుల ప్రదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశాఖ పట్నం, ప్రజా జ్యోతి. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ విశాఖపట్నం, మిరకిల్స్ మూవీ మేకర్స్, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ సం యుక్త ఆధ్వర్యంలో ఆదివారం విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రతిభా వంతులైన జర్నలిస్టులకు అవార్డులను అందజేశారు. ట్రస్ట్ ఫౌండర్, సినీ నిర్మాత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో వివిధ పత్రికలలో పనిచేసిన కృష్ణ శ్రీ కాంగ్రేగుల జర్నలిజంలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ప్రజా జ్యోతి దినపత్రికలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఆయనకు పుష్పగుచ్ఛనిచ్చి శాలువాకప్పి ఘనంగా సత్కరించి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ను ప్రధానం చేసారు. ప్రముఖ పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ విశిష్ట అతిథిగా పాల్గొని జర్నలిస్టుల సేవలను ప్రస్తుతించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రతినిధి గంట్ల శ్రీనుబాబు, ప్రముఖ కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్టు నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు . ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ,స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నృత్య కళాకారులు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమం పలువురు ప్రముఖులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఐటీఐ ప్రాంగణంలో స్వచ్ఛత హీ కార్యక్రమం

గాజువాక,అక్టోబర్ 01,ప్రభాతవార్త



గాజువాక ప్రభుత్వ న్యూ ఐటీఐ ప్రాం గణంలో స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు స్థానిక ప్రజలతో కలిసి శ్రమదానం చేశారు. ఏపుగా ఎదిగిన ముళ్ల కంచెలు, పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలను శుభ్రపరచి అనంతరం మొక్కలు నాటారు. వాటికి ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుతో ఒక్కసారిగా తరలివచ్చిన వికాస్ నగర్ గృహ యజమానులు,జేవీఎంసీ అధికారులు,శానిటరీ సిబ్బంది శుభ్రతలో తలో చేయివేసి స్వచ్ఛతకు శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలు నాటడం,వాటిని సంరక్షించుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆరోగ్య సమాజ స్థాపనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోలనీ ప్రతినిధులు,ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.చుట్టూ కొబ్బరి,బాదం,వేప చెట్లను నాటారు.

## ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యోగా మహిళా పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ చిన్నారికి పతకం

గాజువాక,అక్టోబర్ 01,ప్రభాతవార్త :



మల్కాపురం పోలీస్ స్టేషన్లో పనిచే స్తున్న హెడ్ కానిస్టేబుల్ చిన్నారి వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ విభాగం యోగా మహిళా పోటీల్లో పతకం సాధించారు. చండీగఢ్ రాష్ట్రంలోని బిలాయి పట్టణం అగ్రసేన్ భవనంలో సెప్టెంబరు 23 నుంచి 27 వరకు ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యోగా మహిళా పోటీల్లో చిన్నారి పాల్గొని ప్రతిభ కనబరచి మూడో స్థానంలో నిలిచారు. సోమవారం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఆఫీ సర్ రేణుకాభిరెడ్డి ఆధ్వర్యంలో డీజీపీ ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వ కంగా కలిసి అభినందలు అందుకున్నారు. చిన్నారి కాంస్య పతకం సాధించి రాష్ట్రస్థా యిలో జిల్లా పోలీస్ ప్రతిష్టను పెంచిందని విశాఖ సిటీ కమిషనర్ పోలీసుల ఉన్నతాధికారులు ప్రశంచించారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ సిఐ విద్య సాగర్ ఆమెను అభినందించి ఇక ముందు ముందు ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని హెడ్ కానిస్టేబుల్ చిన్నారిని ఆశీర్వదించారు.

## నాయిబ్రాహ్మణులకు త్వరలో సామాజిక భవనం ఏర్పాటు

### ఎమ్మెల్యే గణబాబు హామీ



జగదాంబ,అక్టోబర్ 1, ప్రభాతవార్త

నాయిబ్రాహ్మణుల కోసం సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరుతు పశ్చిమ నియో జకవర్గం ఎమ్మెల్యే గణ బాబును మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రంను సమ ర్పించారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నరవ పైడిరాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆరిపాక పెంటారావు, రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్‌చల్లపల్లి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్ష/ఉప్పలపు చంటి, మరియు మల్కాపురం ఏడు వార్డుల నాయిబ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం, మల్కాపురం అధ్యక్షుడు కిజంగి శ్రీనివాసరావు, పైడాడ శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, టెలిగ్రాఫ్‌రాజుపేకెట్ కుమారు శేషు మదుతూరు రమణచిన్నాజీ అలుగోలు ఆధ్వర్యంలో సుమారు 60 మంది ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఇంతమంది వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, వీలైనంత తొందరలో సామాజిక భవనం ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

మన రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పెన్నిదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఆయన మండలంలో నర్సీ పురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెల్లవారేసరికి పాల్గొని ఇంటింటికి వెళ్ళి తన చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఒకటి వెనువేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకి దిగ్విజయంగా సాగుతుందనానరు. పార్వతీపుం పట్టణం బెలగాం ఆగ్రహారంలో పేదలకు ఏవలో భాగంగా పించన్లు పంపిణీలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. మునిసపాలిటీలో మున్సిపల్ కమిషన్లు, పింఛన్లు పంపిణీ చేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చీపురుపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సన్నిది లో హిందువులంతా ఎంతో పవిత్రంగా స్వీకరించే శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉపయోగించడం బక్తుల మనోబావాలను దెబ్బతీశాయని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. జంతు అవశేషాలు వినియోగానికి నిరసనగా మంగళవారం స్థానిక ఆంజనేయపురంలో వెంకటేశ్వ రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం ప్రాంగణం చుట్టూ ఆలయం లోపల పలు దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవారి లడ్డు తయారీలో ఉపయోగించే నెయ్యిలో జంతు అవశేషాలు కలిపి అపపవిత్రం జరిగందనే వార్త తెలిసిన క్షణం భారతదేశంలో ఉన్నటువంటి హిందువులందరికి మనోభావాలు ఎంతగానో గాయపడ్డాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు పట్ల మన సనాతన దర్మం పట్ల ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించి సమాజ శ్రేయస్సు కోసం ఎవరి దర్మాన్ని వారు మతాన్ని వారు అదరిస్తూ పరమత్మని గౌరవించానలి ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి టిడిపి టౌన వైస్ ప్రిసిడెంట్ నాగరాజు, మెరకముడిదా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రౌతు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధుల తల్లిదండ్రులతో సమావేశం



**మక్కువ, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని ములక్కాయవలస ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లి దండ్రులతో పాఠశాల సిబ్బంది సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ఎం.రత్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ శాలకు వచ్చేటప్పుడు ఏవిధంగా నడవడికపై తల్లి దండ్రులు దృష్టి పెట్టా లని సూచించారు. ముఖ్యంగా ఇంటి దగ్గర పిల్లలు చదువుతున్నారా లేదా అనేది తల్లిదండ్రులుగా మీరు పరిశీలించాలని సూచించారు. విద్యాశాఖ నిర్వహిస్తున్న చెకుముకి పరీక్షగాను ఎనిమిదో తరగతి నుంచి పదోతరగతి వరకు ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రతి సంవత్సరం కింద ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఎంఎస్ పరీక్షలుగాను ఎనిమిదోతరగతి విద్యార్థులు 23 మంది ఎంతవరకు ఆప్ల చేశారన్నారు. మిగిలిన వారు కూడా అప్లయి చేసుకోవాని చెప్పారు. ఆదర్శ పాఠశాల పదోతరగతి ఫలితాలలో మంచి ఫలితాలు రావాలని సిబ్బందితో అన్నారు.

## విద్యార్ధి దశే భవిష్యత్‌కి పునాది




**గరివిడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

విద్యార్థి దశే భవిష్యత్‌కి పునాదని వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవు తుందని చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘువులు అన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజ నీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా సంకల్పం అనే కార్యక్రం కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తమ జీవిత లక్ష్యాలు సాధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసవకూడదని పేర్కొంటూ విద్యార్థులు సమాజానికి మాదకద్రవ్యాల అంశంలో మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు దగ్గరయ్యే ప్రమాదం ఉందన్నారు. చీపురుపల్లి సి.ఐ శంకరరావు, గరివిడి ఎస్.ఐ బి.లోకేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




**నెల్లిమర్ల, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

విజయనగరంలో ఈ నెల 6,7,8 తేదీల్లో జరుగునున్న ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు, రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ (1938) జిల్లా అధ్యక్షుడు మడక బలరామ్‌నాయుడు కోరారు. జిల్లాలో గల అన్ని విద్యాలయాల సిబ్బందిని ఆహ్వానించడంలో భాగంగా నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బందిని ఉద్దేశించి బలరామ్‌నాయుడు మాట్లాడుతూ గత 8 దశాబ్దాలుగా విద్యాభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎపిటిఎఫ్ అలుపెరగని పోరాటం చేసిందని, ఆ పోరాటాల ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి వెంకటనాయుడు,దత్తిరాజేరు మండల కమిటి ప్రధాన కార్యదర్శి బుడితి రవికుమార్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖరరావు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా బదిలీలను నిలుపుదల చేయాలి



**కురుపాం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

మన్యం జిల్లాలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో విధులను నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీ, విలేజ్ రెవెన్యూ అధికారులులను రాజకీయ ఒత్తులతో అంతర్ జిల్లా బదిలీ చేయడం చాలా దారుణమని వీరి నియామక జివోలో గిరిజన ప్రాంతంలోని గిరిజనులే పని చేయాలని ఉననప్పటికీ చట్టాలకు వ్యతిరేకంగా, రాజకీయానికి అనుకూలంగా బదిలీలు చేపట్టారు. అయితే ఇందులో 14 మంది గిరిజన మహిళా పంచాయతీ సెక్రటరీ ఉనానరని ఈ బదిలీలపై పాలకులు అధికారులు పునరాలోచన చేసి అంతర్ జిల్లాలకు పంచాయతీ సెరకటరీ విలేజ్ రెవెన్యూ అధికారులకు బదిలీలు నిలుపుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘాలు ఐకాస నాయకులు ఆరిక చంద్రశేఖర్,పల్లా సురేష్, ఇంటికుప్పల రామకృష్ణ, పాలవలస భగవాన్ తదితరులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దీనిపైన ప్రభుత్వం అధికారులపై పోరాటం తప్పదన్నారు.

## ప్రతిభ గల విద్యార్ధులకు అభినందనలు



**రామభద్రపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రదానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. దేశవ్యాప్తంగా పోటీలో పాల్గొన్న కర్రి గౌతమ్ గత విద్యా సంవత్సరంలో అట్ మారదన్ పోటీలో పాల్గొని పోటికిచ్చిన 500 ప్రాజెక్టులలో ఒకరుగా ఎంపిక య్యారు. గైడ్ టీచర్‌గా ఎం జనార్ధనరావు పిఎస్ అసిస్టెంట్‌గా వ్యవహరించారని ప్రదానోపాధ్యాయులు కామేశ్వరరావు, పాఠశాల సెక్రటరీ ఎం.మురళీధరరావు పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలు కూడా ఇదే రోజు పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కె.దాలినాయుడు, ఆర్.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**గజపతినగరం, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ కె.లక్ష్మణ రావు ఆధ్వర్యంలో గజపతినగరం పురిటిపెంట జంక్షన్‌లో వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. ప్రతి వాహ నాన్ని క్షుణ్ణంగా అనువణువు తనిఖీ చేశారు. ప్రధానంగా గంజాయి అక్రమ రవాణా నియంత్రణ కోసం ఈ తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడీ టీవీలు పంపిణీ



**శృంగవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

ఉమాదేవి ఆధ్వర్యంలో పోషకాహార మాసో త్సవాలు ముగింపు కార్యక్రమం మండల ఐసిడిఎస్ పిఓ ఉమాదేవి ఆధ్వర్యంలో మండ లంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఎంబివర పంచాయతి బొడ్డవర అలాగే కిల్తంపాలెం పంచా యతీ, కాపుసోంపురం అంగన్వాడీ కేంద్రాలకు సర్పంచ్‌లు దేవాపు రపు మీన సుంకర ఈశ్వరరావు చేతుల మీదుగా ఎల్ఈడీ టీవీలు వాటర్ ప్యూరిపై సామాగ్రి, ఆప్ మూన్ టేబుల్స్, ఛైర్స్‌లను అంద జేశారు. అనంతరం తల్లులకు పిల్లలకు ముగ్గులు పోటీలు నిర్వహిం చారు. బహుమతులను అందజేశారు. కార్యక్రమాలు ఆయా కేంద్రాల సూపర్‌వైజర్ నాగరత్నం సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోందిలో ప్రకృతి సేద్య స్టాల్



**పాచిపెంట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

గిరిజన రైతులు పూర్తిస్థాయి ప్రకృతి సేద్యాన్ని ఆచరించాలని ఎలాంటి రసయానాలు లేని చిరు ధాన్యాలకు మంచి గిరాకీ ఉందని ప్రభుత్వం ప్రకృతి సేద్య పద్ధతుల్లో పండించిన పంటల ఉత్ప త్తులకు అసైన్డ్‌లో మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తుందని సహయ వ్యవసాయ సంచాలకులు మధుసూధనరావు అన్నారు. మండలంలో బొర్ర మామిడి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవధాన్యాలు ప్రకృతి సేద్య స్టాల్‌ను పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా రైతులు కోసమే ఏర్పాటు చేశారని అన్నారు. వాటిపై తెలుసుకుని ఆచరించినట్లయితే ఎలాంటి ఖర్చు లేకుండా దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు. అనంతరం చెత్త నుంచి సందప సృష్టి కేంద్రంపై వివరిస్తూ పంటల వ్యర్థాలను తగులు పెట్టకుండా నాడేన్ కంపోస్టు పిట్లలో వేసుకుని నాణ్యమైన ఎరువులు తయారు చేసుకుని పొలాలకు వేసుకున్నట్లయితే నెలలో జీవ వైవిద్యం పెరుగుతుందని హ్యూమన్ పెరిగి నేలలు సారవంతం అయి స్థిరమైన దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, రగా పంచాయతీ సహయకులు బారతి ప్రకృతి సేద్య ప్రతినిధులు సురేష్ తిరుపతినాయుడు, విజయ్ సూర్యరావు, రాజు రైతులు పాల్గొన్నారు.

## 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

**విజయనగరం, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రభుత్వ మద్యం షాపులను రద్దు చేసి వాటిస్థానంలో ప్రైవేటు షాపుల విదానాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆసక్తిగల వారు ఈ నెల 9వ తేదీలోగా రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.వి.ఎన్.బాబ్జిరావు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కొత్త మద్యం పాలసీ విధానానికి సంబందించిన వివరాలను వెల్లడించారు. ఒక దరఖాస్తును రెండు లక్షల రూపాయల ప్రభుత్వ రుసుము చెల్లించి నాన్ రిఫండబుల్ ఒక వ్యక్తి పేరుపై ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని పేర్కొన్నార. రెండు సంవత్సరాలు కాలవ్యవధిగా జనాభా ప్రాతిపదికన షాపుల లైసెన్స్ ఫీజులు 50, 55, 65,85 లక్షలుగా విభజించినట్లు తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ చేసు కోవచ్చని విజయనగరం జిల్లా పరిధిలో పది ఎక్సైజ్‌స్టేషన్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో ఐదు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ఈ దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజయనగరం ఎక్సైజ్ 1 ఇన్‌స్పెక్టర్ మన్మధరావు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**లక్కవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని కొట్యాడ, వీరభద్రపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళ వారం వ్యవసాయశాఖ అదికారిణి స్వాతికుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు వరి పైరులో పోటాస్ లోపం ఉందని గమనించినట్లు తెలిపారు. లోపాన్ని నివారించేందుకు పోటాష్ -15.20 కేజి ఎకరాకి వేసుకోవచ్చని రైతులకే తెలియజేశారు. యూరియా వాడకం తగ్గించుకోవాలని లేకపోతే వరిలో సుడిదోమ ఆకుముడత, పోచాతగులు ఎక్కువ వ్యాపించే అవకాశం ఉందని తెలియజేయటం జరిగింది. ఎంఏఓ ప్రస్తుత పరిస్థితులుకి అనుగుణంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగంపై అలాగే వరిలో చీడపీలు వాటి యాజమాన్య పద్ధతులుపై రైతులకి తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రవిశేఖర్, వనజాక్షి



**నెల్లిమర్ల, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముఖాముఖిగా కొద్ది సేపు మాట్లాడారు. నెల్లిమర్ల నియోజకవర్గం, ప్రధానంగా నెల్లిమర్ల మండలంలో ప్రస్తుత పార్టీ పరిస్థితి,కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం, పార్టీ పటిష్టత, తీసుకోవల్సిన చర్యలు తదితర అంశాలపై చంద్రబాబునాయుడు ఆరా తీసినట్లు రవిశేఖర్ తదితరులు ఇక్కడి విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు జనపాల రవికుమార్ తదితరులు కూడా ఉన్నారు.

## కురుపాంలో ప్రాయశ్చిత దీక్ష



**కురుపాం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపడు తున్న ప్రాయశ్చిత దీక్షలో భాగంగా రెండవ రోజు ఓం నమో నారాయణ మంత్రి పఠనం కురుపాం నియోజకవర్గం కురుపాం మండలంలో గల పాత కురుపాం గ్రామంలో గల శ్రీ వెంకటే శ్వరస్వామి వారి కోవెల వద్ద మంత్ర పఠనం వేదపండితుల సమక్షంలో చేశారు. మంగళవారం స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు నేరేడుబిల్లి వంశీ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా కురుపాం జనసేన పార్టీ సమన్వయకర్త కద్రకమల్లేశ్వరరావు, జి.ఎంవలస మండల పార్టీ అధ్యక్షుడు వారణాసి శివకుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకులు అధికారి అనిల్‌కుమార్ ఉప సర్పంచ్ నీలం నాయుడు, మండల నాయకులు సుధా, అజయ్‌కుమార్, రాదాకృష్ణ, రవికుమార్, మురళి, గ్రామ పెద్దలు కౌలాటాలు ఆడే మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఘన సత్కారం

**నెల్లిమర్ల, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

స్వచ్ఛతా హే సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుద్య విభాగంలో ఉత్తమ సేవలు అందించినటువంటి పారిశుద్య కార్మికులకు నెల్లిమర్ల నగర పంచాయితీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, కమీషనర్ కె.అప్పలరాజు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేనేజర్ ఎం.వి.రమణ, శానిటరీ ఇనస్పెక్టర్ ఉమాభాస్కర్, నగరపంచాయితీ సిబ్బంది,శానిటేషన్ కార్య దర్శులు పాల్గొన్నారు.

## యువతను మాదర ద్రవ్యాలకు దూరం చేయడమే పోలీసుల సంకల్పం




**బొబ్బిలి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

యువతకు మాదక ద్రవ్యాలకు దూరం చేయడమే పోలీసుల సంకల్పమని సినీహీరో సాయికుమార్ అన్నారు. పోలీసులు నిర్వహించిన సంకల్ప కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. డ్రగ్స్ వాడకం శృతిమిం చితే ప్రాణాలు కోల్పోయే అకకాశం ఉందని యువతను హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారానిన అందించేందుకు కళాశాల డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థుల్లో మమేకమై ప్రత్యేక ఆకర్షణగా సాయికుమార్ నిలిచారు. జిల్లా ఎప్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో పోలీసులకు మంచి గుర్తింపు రావడానికి సినీ హీరో సాయికుమార్ చేసిన పోలీసు పాత్రలేనన్నారు. సమాజంలో యువత పాత్ర క్రియాశీలకమైందన్నారు. కళాశాలల్లో చేరిన తరువాత యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక పర్యవేక్షణ కొరడుతుందని కొత్తగా ఏర్పడిన స్నేహాలు, పరిచయాలు యువతను పక్కదారి పట్టించే అవకాశం ఉందన్నారు. డ్రగ్స్ సరదాగా తీసుకున్నపుపడు తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చినప్పటికీ, తరువాత కాలంలో సరదా అలవాటుగా మారుతుందన్నారు. ఇలా అలవాటు పడిన వారు తమ ఆర్థిక అవసరాల కోసం అప్పులు చేస్తూ, వాటిని తీర్చేందుకు చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కి, న్యాయమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ జీవితాలు జైళ్లో గడుపుతున్నారన్నారు. సంకల్పం కార్యక్రమం ప్రారంభ సూచికంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సినీ హీరో సాయికమార్, ఇతర ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అదే సంకల్పం పెద్ద బెలూన్ ఎగరవేశారు. ఎస్.ఎస్.ఎస్ డిగ్రీ వ్యవస్థాపకులు వాసుదేవరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, బొబ్బిలి సిఐ సతీష్‌కుమార్, సిఐలు నారాయణరావు, లీలారావు, జి.ఎ.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పింఛన్ల పంపిణీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గజపతినగరం, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

మండలంలోని పురిటిపెంట సచివాలయం పరిధిలో మగళవారం చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు సచివాలయ సిబ్బందితో పాటు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేపడుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ అంబేద్కర్ పురిటిపెంట పంచాయితీలోని కాలనీలో కలియతిరగడంతో అధికారులు పరుగులు తీశారు. ఈ సందర్భంగా పింఛనుదారులతో కలెక్టర్ అంబేద్కర్ కొద్ది సేపు మాట్లాడారు. తొలి రోజు సాయంత్రం కల్లా వందశాతం పింఛన్లు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడీఓ కె.కిషోర్‌కుమార్ కుమార్,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**చీపురుపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అవ్వాతాతలకు ఒకటో తేదీకి నాలుగు వేలు పింఛన్ అందజేసి వారిలో ఆనందం నింపుతోం దని ఎమ్మెల్యే టీడీపీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి పట్టణం జి.ఆగ్రహారంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి పట్టణం జి.ఆగ్రహారంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తేదీన పేదలకు పింఛన్లు అందజేస్తున్నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ మాజీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తులరాజు, పౌర సరఫరాలశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ గద్దేబాబూరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రౌతుకామునాయుడు, ఆర్ఇసిఎస్ మాజీ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వృద్ధుల చెంతకు పింఛన్



**సాలూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ 26వ వార్డు వెంకటేశ్వర కాలనీలో చంద్రన్న పింఛన్లు పండుగ కార్యక్ర మంలో మంత్రి సంధ్యారాణి స్వయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం అక్కడకు చేరుకున్న మంత్రికి వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం సంధ్యా రాణి అర్హులైన లబ్దిదారుల ఇంటింటికి వెళ్ళి వృద్దులకు స్వయంగా ఆమె చేతుల మీదుగా పింఛన్ డబ్బులు అందించడంలో వారు చాలా అనందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పెన్షన్లు అందుకుంటున్న వృద్దులు వారి ముఖంలో ఎంతో ఆనందం కనబడుతుంద న్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు పాలనతోనే సాధ్యమని స్పష్టం చేశారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, చంద్ర, శైలజ, శోభారాణి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలమాంబకు శరన్నవరాత్రి మహోత్సవాలు



**మక్కువ, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

శంబర గ్రామంలో వేంచేసి ఉనన ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత కోరిక కోర్కెలు తీర్చే కల్పవల్లి పోలమాంబ అమ్మ వారి దేవాలయంలో శ్రీ క్రౌదినామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల ప్యాడమి గురువారం ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ శనివారం వరకు శరన్నవరారతి మహోత్స వాలు వైభవంగా జరుగుతాయి. ఈ దసరా ఉత్సవాలు రపతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు విశేష హోమాలు నిర్వహిస్తారు. కాబట్టి భక్తులంతా శరన్నవ రాత్రి మోత్సవాల్లో ప్రతి రోజు పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాల్సిందిగా కార్యనిర్వాహక అధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు.

## రాణిస్తున్న డ్వాక్రా మహిళా మార్ట్



**శృంగవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

శృంగవరపుకోటలోని డ్వాక్రా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ బాగా రాణిస్తున్నది. గత రెండేళ్ల క్రితం మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశారు. మండలంలో సుమారు 1950 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. ఇక మహిళా మార్ట్ ఏర్పాటు కోసం ప్రతీ సంఘంలో ఉన్న ఒక్కొక్క మహిళ సభ్యురాలు 300 రూపాయిలు వంతున మార్ట్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విధంగా మహిళ సంఘాల ద్వారా వచ్చిన మొత్తం సుమారు 30 లక్షల రూపాయిలతో మార్ట్‌ను ఏర్పాటుచేశారు. మార్ట్‌లో నాణ్యమైన సరుకులతో పాటు పేద,మధ్యతరగతి, సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడంతో మార్ట్‌లో అమ్మకాలు బాగా సాగుతున్నాయి.. రోజుకు సుమారు 25 నుంచి 35 వేల రూపాయిలకు పైగా వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం. మరి మార్ట్ నిర్వహణలో భాగంగా సరుకులు అమ్మకాలు చేపట్టడం కోసం రోజుకు ఐదుగురు డ్వాక్రా మహిళలతో పాటు ఒక సేల్స్ మేనేజర్ (పురుషుడు)ను ఏర్పాటు చేశారు. వారిఆరుగురు జీతాలు కోసం నెలకు రూపాయిల వరకు ఖర్చు చేయనున్నట్లు తెలుస్తుంది. అలాగే ఏర్పాటు చేసిన మార్ట్ షాపు కరెంటు బిల్లు తదితర వాటితో కలిపి నెలకు మొత్తం సుమారు 80 వేల రూపాయిల వరకు ఖర్చులు జరుగుతున్నట్లు సమాచారం.అయితే డ్వాక్రా సంఘాలు మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు ఇంకా పబ్లిక్ లో లోతైన ప్రచారం చేపడితే అమ్మకాలు ఇంకా జోరందుకుంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో ఎస్.కోటలో మాత్రమే మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశారు. ఇక మండల వెలుగు సమాఖ్య అధికారి (ఎ.పి.ఎం)సురేష్ మహిళా మార్ట్ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్నారు. మొత్తం మీద ఏర్పాటు చేసిన మహిళ మార్ట్ వలన కొంత వరకు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నట్లు తెలుస్తుంది.



# మండల స్థాయి చెకుముకి పోటీల్లో విజేతలు వీరే



వీరఘట్టం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం మండలస్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీలలో నిర్వాహకులు విజేతలను ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల కేటగిరిలో ఎస్.మేఘన, ఎస్.రక్షిత, పి.రక్షితలతో కూడిన టీమ్ (జిల్లా పరిషత్ హైస్కూల్, నర్సిపురం గోర) మరియు ప్రైవేటు పాఠశాలల కేటగిరిలో వి.శివ, జి.ఆశ్రిత, కె.సుశ్మితలతో కూడిన టీమ్ (మహర్షి హైస్కూల్, వీరఘట్టం) ప్రథమ స్థానంలో నిలిచాయని వారు తెలిపారు. అక్టోబర్ 27న పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగే జిల్లాస్థాయి పరీక్షకు వీరఘట్టం మండలం తరపున ఈ రెండు టీమ్‌లు అర్హత సాధించినట్లు వారు వివరించారు. జిల్లాస్థాయి పరీక్షకు ఎంపికైన నర్సిపురం హైస్కూల్ మరియు మహర్షి హైస్కూల్ విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ఎంఈఓలు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొండపల్లి గౌరునాయుడు, ప్రధాన కార్యదర్శి సార్తి మహేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.ఎం.గౌరీశ్వరరావు, వీరఘట్టం మండల ఇన్‌చార్జ్ సూరు సతీష్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంబురులు అభినందనలు తెలిపారు.

# పింఛన్లతో పేదల ఆర్థిక పరిపుష్టి

## - మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని

ఆమదాలవలస, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

పింఛన్లతో పేదలకు ఆర్థిక పరిపుష్టి లభిస్తుం దని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మంగళవారం 13వ వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. మున్సిపాలిటీలో పార్టీలకు అతీతంగా పింఛన్లు పంపిణీ జరుగుతుందని అన్నారు. సామాజిక బాధ్యతగా అందిస్తున్న పింఛన్లతో నిరుపేదలకు నెలంతా సౌఖ్యంగా ఉండగలుగుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు 3వేలు నుంచి 4వేలు వరకు పెంచిన ఘనత టీడీపీకే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తేదీనే పేదలకు పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. ఆసరా లేని వృద్ధులకు, నిరాశ్రయులకు పింఛను అందజేసి వారిని టీడీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, కూన భరత్, విజయ్, బి.బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానానికి రూ.లక్ష విరాళం



కోటబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

కొత్తమ్మతల్లి ఉత్సవాలు సందర్భంగా మూడవరోజు ఏర్పాటు చేయనున్న భారీ అన్నదాన కార్యక్రమానికి శ్రీకాకుళంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అందవరపు సంతోష్‌కుమార్, కోటబొమ్మాళికి చెందిన రాష్ట్ర కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు మంగళవారం లక్ష రూపాయల చెక్కును రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, నరసన్నపేట ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, స్థానిక నేతలు ఉన్నారు.

# రోడ్డున పడిన మద్యం దుకాణాల ఉద్యోగులు



పాతపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

గత ప్రభుత్వం మద్యం పాలసీ ముగిసిపోవడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మద్యం కొత్త పాలసీ విధి విధానాలపై టెండర్ ప్రకటనలు జరిగాయి. దీంతో గత ప్రభుత్వ హయాంలో మద్యం దుకాణ ఉద్యోగులు రోడ్డున పడ్డారు. సర్కిల్ పరిధిలో సుమారు 34 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరికి నెలసరి వేతనం సూపర్‌వైజర్లకి 19,500 సాధారణ ఉద్యోగికి 16,500 ఇస్తుండేవారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మద్యం దుకాణాల్లో పని చేసిన ఉద్యోగులు నిరుద్యోగులు కావడంతో మా పరిస్థితి ఏమిటని మద్యం దుకాణాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు. పాతపట్నం ఎక్సైజ్ సర్కిల్ వద్ద దుకాణదారుల ఉద్యోగ సంఘ అధ్యక్షుడు టి.సోమేశ్వరరావు నాయకత్వంలో ఈ నిరసన సెగలు కార్యక్రమం జరుగుతుంది.



# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

కంచిలి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కంచిలి మండలం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశంలో పాల్గొన్నారు. డీజీపురం, ముండల, ఎంఎస్‌పల్లి, మోడల్ స్కూల్ ఎంఎస్‌పల్లి, మకరాంపురం పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో కామేష్‌రెడ్డి, షన్ముఖరావు, రాజేష్‌కుమార్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

## - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, అక్టోబరు 1, ప్రభాతవార్త :

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండలం లోని నడుకుదిటిపాలేంలో ఎన్ఇఆర్ క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించనున్న మెగా రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కోరారు. అన్నిదానాల్లో రక్తదానం గొప్పదని భావించి అధిక సంఖ్యలో యువత ఈ రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## మండల స్థాయి చెకుముకి పరీక్షలో

# విజ్ఞాన్ విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ



నరసన్నపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

నరసన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక వారు మండలస్థాయిలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాటశాలల నుంచి స్కూల్‌స్థాయిలో ఎంపిక చేయబడిన విద్యార్థులకు చెకుముకి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన ఎంపిక కాబడిన పిల్లలు పాల్గొన్నారు. ఈ పరీక్షలో స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన మూకళ్ల చరిష్మ, వారణాశి తేజ, మొయ్యి జాహ్నవిలు ప్రథమస్థానంలో నిలిచారు. సామాన్య ప్రజానీకంలో విజ్ఞాన శాస్త్ర ప్రచారం, శాస్త్రీయ ఆలోచనా ధృక్పదం పెంపొందించడానికి కృషి చేస్తూ మూఢ నమ్మకాలు, ఛాందస భావాలను అరికట్టేందుకు విస్తృత ప్రచారం చేస్తున్న జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్షలో రాణించాలంటే విద్యార్థుల్లో విజ్ఞాన సామర్థ్యాలు, మానసిక పరిపక్వత ఉండాలని, ప్రథమ స్థానాన్ని సాధించిన తమ విద్యార్థులను విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా గ్రామ దేవతకు పూజలు





సంతకవిటి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :

మండలంలో సోమన్నపేట గ్రామంలో మంగళవారం గ్రామ దేవతకు పూజలు చేయడం జరిగింది. ఈ సంవత్సరం దమ్ములు బాగా జరగడంతో పంటల కూడా పరిశుభ్రంగా ఉండడంతో గ్రామమంతా చల్లగా చూడడంతో ఆ దేవతకు కోళ్లు గొర్రెపోతులతో ముర్రాట్లు ఇవ్వడం జరిగింది. పులి వాలకాలతో వేషధారణతో ఇంటింటికో గతంతో గ్రామ దేవతను పూజలు చేయడం జరిగింది.

# సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో ఎస్‌బిఐ కార్డ్ భాగస్వామ్యం

టెక్కలి, అక్టోబర్ 1, ప్రభాత వార్త :

సింగపూర్ జాతీయ రాయబరి అయిన సింగపూర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ (ఎస్ఐఏ) భాగస్వామ్యంతో భారతదేశపు అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీచేసే ఎస్‌బిఐ కార్డ్, ఈ రోజు క్రిస్‌ప్లైయర్ ఎస్‌బిఐ కార్డ్‌ను ప్రారంభించింది. ఈ రకమైన ట్రావెల్ కి సంబందించిన కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ సూపర్ ప్రీమియం కార్డ్ హోల్డర్‌లకు అనుకూలంగాలేఖ రూపొందించబడింది. ఇది ఎస్ ఐ ఏ గ్రూప్‌తో గాలిలో మరియు భూమిలో ప్రత్యేక అధికారాలను అందిస్తోంది ఈ ఎస్ఐఏ గ్రూప్లో సింగపూర్ ఎయిర్‌లైన్స్, స్కూట్ ఎయిర్‌లైన్స్ క్రిష్ షాప్ డాట్ కామ్, క్రిస్ ప్లస్ జీవనశైలి యాప్ మరియు పెలాగో ఉన్నాయి. కొత్తగా ప్రారంభించబడిన క్రెడిట్ కార్డ్ క్రిస్‌ప్లైయర్ ఎస్‌బిఐ కార్డ్ మరియు క్రిస్‌ప్లైయర్ ఎస్‌బిఐ కార్డ్ అపెక్స్ అనే రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది.

# వైభవంగా ప్రారంభమైన కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు

## - అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



కోటబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

భక్తుల పాలిటీ కల్పవల్లిగా పేరొందిన కోట బొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ ఉత్సవాలను రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ కె.వి.మహేశ్వర్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతక ముందు వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ ఆలయ మేనేజర్ వాకచర్ల రాధాకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ స్వాగతం పలకగా వేద పురోహితులు సుసరాపు గణపతిశర్మ లక్ష్మీకాంతం శర్మలు, అరసవెల్లి ఆలయ పురోహితులు పూర్ణ కుంభంతో వేద మంత్రోచ్చరణల మధ్య ఆలయంలోకి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ముఖ మండపంలో పురోహితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఇచ్చి కొత్తమ్మతల్లి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో అంబికా దర్బార్ బత్తి సంస్థ ఏర్పాటు చేసిన ఐదు అడుగుల అగరబత్తిని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కొత్తమ్మతల్లి కృపా కటాక్షాలతో తమ కుటుంబం రాజకీయంగా ఇంత స్థాయికి ఎదిగామని, కొత్తమ్మతల్లి అండ ఉంటే ఎంతటి పనైనా చేయించుకుని ముందుకు సాగగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కొత్తమ్మతల్లి ఆలయం నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా మంత్రి, ఎంపీలు నడుచుకుంటూ మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన దుర్గా విగ్రహం వద్ద పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల కోటదుర్గమ్మ తల్లిని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వారితోపాటు నరసన్నపేట, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు లక్ష్మణరావు, గొండు శంకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీయే పాలనలోనే సంక్షేమం సాధ్యం : ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, అక్టోబరు 1 ప్రభాతవార్త :

ఎన్డీయే పాలనలోనే సంక్షేమ పాలన సాధ్యమౌతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మంగళవారం ఉదయం 6గంటలకే మండలంలో అర్జునవలస, జెఆర్ పురం గ్రామాల్లోని లబ్ధిదారులకు ఇళ్ల వద్ద ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో బాపూ చిత్రం



రణస్థలం, అక్టోబరు 1 ప్రభాతవార్త

బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని కొండములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో 600 మంది విద్యార్థులు కలసి కూర్చొని 200 అడుగులు పొడవు, 120 అడుగుల వెడల్పుతో బాపూ చిత్రం వచ్చేలా ప్రదర్శన చేశారు. విద్యార్థుల ప్రదర్శించిన బాపూ చిత్రం అబ్బురపరిచి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

స్థానిక స్వర్ణభారతి స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు నిర్వహిచారు. స్కూల్ చైర్మన్ చాట్ల తులసీ దాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు దేవి అవతారాల్లో అలరించారు. శరన్నవరాత్రుల నృత్యరూప ప్రదర్శన, మైశాసుర మర్ధని ఆకట్టుకున్నాయి. కోఆర్డినేటర్ చాట్ల నీలిమారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# అగ్నివీర్‌కు ఎంపికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



శ్రీకాకుళం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

కోటబొమ్మాళిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఆర్మీ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. 2023వ సంవత్సరంలో రిలీవ్ అయిన కె.కుమారస్వామి (కస్తూరిపాడు), సిహెచ్ రామకృష్ణ (మాల నర్సాపురం), కె.లీలాధర్ (కురుడు), కె.సాయి (హరిశ్చంద్రపురం)లు ఎంపికయ్యారు. ఆర్మీ అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ టి.సంతోషి, అధ్యాపకులు పి.రాజసురేష్, ఎం.సూర్యనారాయణ, ఎస్‌కె.ప్రసాదరావు, ఎం.సత్యశ్రీలు అభినందించారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో

# సత్తా చాటిన కాకినాడ శ్రీ ఆదిత్య విద్యార్థులు



శ్రీకాకుళం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ విద్యార్థులు వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచి తమ ప్రతిభను చాటారని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణు గోపాల్ తెలిపారు. తమ కళాశాలకు చెందిన మహమ్మద్ యాస్మిన్ సూర్ భాష డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని హిందీ కవిత పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అదే విధంగా కవితల విభాగంలో బి.త్రివేణి ద్వితీయ స్థానం, ఎం.ఊర్మిళ జానపద నృత్యంలో తృతీయ స్థానం మరియు జానపద సంగీతంలో బి.రూపావతి, తృతీయ స్థానం, ఉపన్యాసంలో జె.లోలాక్షి తృతీయస్థానంలో నిలిచి తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లా డుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అన్నింటా ప్రోత్సహించి మంచి శిక్షణ అందిస్తామని తద్వారా వారు అన్నీ రంగాల్లో ముందుండగలుగుతున్నారని తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు డిగ్రీతో పాటు అత్యుత్తమ శిక్షణతో డిగ్రీతో పాటు ఉద్యోగం సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అనంతరం విజేతలకు కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి.సుబ్రహ్మణ్యం, అధ్యాపకురాలు టి.పద్మావతి అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

కవిటికి చెందిన నాగభూషణం అనే వ్యక్తి ఊపిరితిత్తుల వ్యాధితో బెంగుళూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సుమారు 20లక్షల రూపాయల వరకు అప్పు చేసి ఖర్చు చేశారు. మరో 20లక్షల రూపాయలు అవసరమని తెలియడంతో ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-95 పదవ తరగతి విద్యార్థుల బృందం 30వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసింది.

# అమ్మవారి జంగిడికి ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం ఉదయం ప్రారంభించిన సందర్భంగా అమ్మతల్లి గుడిలో ఉన్న అమ్మవారి జంగిడిని ఆసాదీల కుటుంబీకులు పెద్ద తలపై పెట్టుకుని అమ్మతల్లికి నిలయమైన రెడ్డికవీధికి చెందిన కమ్మకట్టు చిన్నఅప్పలనాయుడు ఇంటి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మేళ, తాళాలతో పెద్దఎత్తున పేరంటాలు జంగిడి వెనుక పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మాజీ సర్పంచ్ కల్లి లక్ష్మణరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి తదితర పెద్దలు ఈ ఊరేగింపులో తరలి వెళ్లారు. ఈ జంగిడి గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు రెడ్డికవీధి నుంచి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి మళ్లీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఉంచి పూజలు నిర్వహించి అమ్మవారి దండకం చదివి కొత్త చీరను మొక్కుగా చెల్లిస్తారు.

# ప్రభుత్వ అనుమతులు మేరకు ఇసుక తరలించాలి



బూర్జ, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు మేరకు ఇసుకను తరలించాలని శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. బూర్జ మండలం ఖాండ్యం ఇసుక ర్యాంపును మంగళవారం ఆయన సందర్శించారు. ఇసుక ర్యాంపు పరిస్థితిని గూర్చి ఆరా తీశారు. మరికొన్ని విషయాలను తహశీల్దార్ ఈశ్వరమ్మను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సోమవారం శ్రీకాకుళంలో నిర్వహించిన కలెక్టర్ గ్రీవెన్స్‌లో అక్రమ ఇసుక తరలింపు జరుగుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు జాయింట్ కలెక్టర్ సందర్శించారని తహశీల్దార్ తెలిపారు. జెసి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు మేరకే ఇసుకను రవాణా చేయాలని, ఫిర్యాదులకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని తహశీల్దార్ ఈశ్వరమ్మకు ఆదేశించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుక తరలించాలని అన్నారు. ఆయనతో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



# జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచేశాడు

## - గత ప్రభుత్వంలో పన్నెండున్నర లక్షల కోట్లు అప్పులు
## - ప్రస్తుతం రాష్ట్రాన్ని వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ వరకు తీసుకొచ్చాం
## - సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా నడిపిస్తాం
## - ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో మంత్రి అచ్చెన్నాయుడు





సంతబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

జగన్ తన హయాంలో రూ.12.5 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్నాడని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం నరసాపురం గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పంపిణీలో పాల్గొన్న మంత్రి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. తన ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు కోసం కేవలం 3లక్షల కోట్లు ఖర్చు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ అప్పు చేసిన మిగతా సొమ్ము ఏమి చేశారని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులపై శాఖల వారీగా సమీక్ష చేస్తున్నారని త్వరలో నిజాలు నిగ్గు తేల్చుతారని చెప్పారు. గ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి తప్పితే జగన్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కటీ జరగలేదన్నారు. అందుకే మీలో ఒకడిగా ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేస్తానని మంత్రి తెలిపారు. జగన్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్లరాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందని కేంద్రం సహకారంతో ప్రస్తుతం రాష్ట్రాన్ని వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ అందే వరకు తీసుకుని వచ్చామని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేర్చుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా నడిపిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలలో భాగంగా దీపావళికి మహిళలు కోసం ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఉచిత బస్సు సౌకర్యం కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. టెక్కలి నియోజకవర్గం ఈ ఐదేళ్ల ఎంతో వెనుకబడి పోయిందని తాను గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మూలపేట పోర్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఎంతో పురోగతి సాధిస్తుందని తెలిపారు. పోర్టు, కోస్టల్ కారిడార్ రమదారి పూర్తయితే ఈ ప్రాంతం పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతుందన్నారు. అప్పుడే ఈ ప్రాంత వాసులు నిరుద్యోగ సమస్య కూడా నెరవేరుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ మోడీ రామచంద్రరావు, తెలుగుదేశం నాయకులు సుగ్గ శాంతి స్వరూప్‌రెడ్డి, రెడ్డి అప్పన్న, పంగ అసిరినాయుడు, ఆళ్ల బైరాగి, ఎంపీడీఓ ప్రేమలీల, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి

# ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ విరాళం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ విరాళం అందజేసింది. లక్షా 4వేల రూపాయలను ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దక్కత కృష్ణమూర్తిరెడ్డి, మండల అధ్యక్షులు చిరంజీవి, నియోజకవర్గ కార్యదర్శి రామారావు, మార్కండేయులు, రమేష్‌బాబు, వల్లభరావు, ప్రసాదరావు, బాలు, కింగ్, రమేష్, వాసుదేవరావు, జోహార్‌ఖాన్, కృష్ణమూర్తి, వెంకటరమణ, ఢిల్లేసు, చాట్ల నీలిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హెల్త్ డే భారీ ర్యాలీలో

# పాల్గొన్న సిక్కోలు సైనిక్స్ సేవా సంస్థ



ఆమదాలవలస, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మంగళవారం శ్రీకాకుళంలో యునైటెడ్ ఎన్జీఓస్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో సిక్కోలు సైనిక్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సిక్కోలు సైనిక్స్ సేవా సంస్థ ముఖ్య సభ్యులు జోగి చందు మనోహర్, శివ, దాసిర సురేష్, జనపాల సతీష్, సంఘంశెట్టి తేజ, ఎల్లాటి గౌతమ్, గంగాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. సిక్కోలు సైనిక్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు, ఆమదాలవలస నియోజనవర్గం జనసేనపార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉన్నతి, ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా మనందరి మానసిక ఆరోగ్యం కోసం కలిసి నడుద్దాం..మనసుని జయద్దామనే నినాదంతో ఈరోజు మనందరం కలిసి ప్రజలందరికీ ఒక మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఈ భారీ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. అలాగే కొందరు పెద్దలు కూడా ఒత్తిడిని జయించేందుకు మద్యపానం, డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడుతున్నారని చాలా మంది చెబుతున్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు కూడా మత్తు పదార్దాల బారిన పడి, మరిన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఒత్తిడిని తట్టుకోలేక చిన్నవయస్సులోనే తనువు చాలిస్తుండడం బాధాకరమైన విషయమని చెప్పారు. వీటన్నింటికి పరిష్కారం ఒకటే, ప్రతి ఒక్కరు కూడా తూచా తప్పకుండా ప్రతీరోజు ధ్యానం, వ్యాయామం ఒక గంట పాటు చేసి వీటి ద్వారా మానసిక ఒత్తిడిని జయిద్దాం, అందరం కూడా మన కుటుంబాలతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# త్వరితగతిన గృహ నిర్మాణాలు చేపట్టండి



వీరఘట్టం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మండలంలోని గృహనిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సాయి కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని విక్రమపురం గ్రామంలో నిర్మిస్తున్న కాలనీ గృహాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. లబ్ధిదారులు తమకు మంజూరు చేసిన ఇళ్లలను తొందరగానే పూర్తి చేయాలని బిల్లులు చెల్లింపులో కూడా ఆలస్యం ఉండదని ఆయన అన్నారు. గృహాలకు పటిష్టంగా, నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని కూడా పరిశీలించారు. అక్కడసిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈయనతో పాటు ఎంపీడీఓ వై.వెంకటరమణ, గృహనిర్మాణశాఖ ఏఈ వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు



జలుమూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మండలంలోని లింగాలవలస జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్షను హెచ్ఎం అప్పల సూర్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంచేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో దోహదపడతాయని, వాటిని వినియోగించుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు పేర్కొన్నారు. ఎంఈఓ బమ్మిడి మాధవరావు మాట్లాడుతూ మూఢ నమ్మకాలు వీడి శాస్త్రీయ దృక్పదంతో పని చేసినప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక మండల సెక్రటరీ వెంబడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యక్రమంలో 16 పాఠశాలల నుంచి 35 టీంలు పాల్గొన్నాయని వారితో పాటు ఆయా పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారని తెలిపారు. ప్రథమ స్థానం ఎపీ ఎంఎస్, కరవంజి విద్యార్థులు ఆర్.హేమ శిరీష, ఆర్.ఎర్రంనాయుడు, టి.ధరణి, ద్వితీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ ఎస్.లింగాలపాడు విద్యార్థులు పి.ధనరాజ్, సిహెచ్.సుధీర్, పి.కుసుమిత టీంలు గెలుపొందారు. జిల్లాస్థాయికి వీరు ఎంపికైనట్లు తెలిపారు. బహుమతులు ఎంఈఓలు బి.మాధవరావుర, రవిప్రసాద్, కెవిఎన్‌జిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాలరావు విద్యార్థులకు అందజేశారు.




## మురుగప్ప గోల్డ్ కప్ హాకీ విజేతగా ఇండియన్‌నరైల్వేస్

**ఢిల్లీ:** భారత్‌లో అతి పురాతన హాకీ టోర్నమెంట్‌లలో ఒకటైన ఎంసీసీ-మురుగప్ప గోల్డ్ కప్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియన్ రైల్వేస్ జట్టు టైటిల్ విజేతగా నిలిచింది. ఫైనల్లో రైల్వేస్ జట్టు 5-3 గోల్స్ తేడాతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జట్టుపై ఘన విజయం సాధించింది. 1901లో తొలిసారి మొదలైన ఈ టోర్నీ ఇప్పటి వరూ 95 సార్లు జరిగింది. ఈ నేపథ్యంలో జరిగిన తదుపరి టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇండియన్ రైల్వేస్ తరపున యువరాజ్ వాల్మీకి 18వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోసించాడు. ముందుగా గుర్‌సామిబ్‌జిత్ సింగ్ 7వ నిముషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి జట్టుకు శుభారంభమిచ్చాడు. రెండు నిముషాల వ్యవధిలోనే సిమ్రన్‌జ్యోత్ సింగ్ 9వ నిముషంలో ఫీల్డ్ గోల్ చేసి రైల్వేస్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. తర్వాత కాసేపటికి యువరాజ్ చేసిన గోల్‌తో 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఎట్టకేలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన ఆటగాడు తల్వీందర్ సింగ్ 23వ నిముషంలో చేసిన గోల్‌తో జట్టు కాతా తెరిచింది. ఆరు నిముసాల వ్యవధిలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గుజిందర్ సింగ్ మలచడంతో రెండు క్వార్టర్లు ముగిసే సరికి ఇండియన్‌నఆయిల్ కార్పొరేషన్ 2-3తో ఇండియన్ రైల్వేస్ ఆధిక్యానికి గండికొట్టింది. అయితే మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే ముకుల్ శర్మ 35వ నిముషంలోను, చివరి క్వార్టర్‌లో యువరాజ్ చేసిన గోల్స్‌తో రైల్వేస్‌కు విజయం ఖాయమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తరపున రాజ్‌బిర్ సింగ్ 58వ నిముషంలో గోల్ చేసినా లభాం లేకపోయింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు మరో 2 కాంస్యాలు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ ఎఫ్) జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ యువ షూటర్లు పత కాల మోత మోగిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ షూటింగ్ పోటీల్లో మంగళవారం భారత్‌కు మరో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ యువ షూటర్లు 2 స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకాన్ని గెలిచింది. తాజాగా మరో 2 కాంస్య పతకాలు భారత్ ఖాతలో జమ అయ్యాయి. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ యువ షూటర్లు గౌతమి భానోత్, అజయ్ మాలిక్ మూడో స్థానంలో నిలవడంతో వారు కాంస్య పతకాలను సంపాదించారు.



## ఆస్ట్రేలియా అండర్ 19ను మెరుగ్గా ఆరంభించిన ఇండియా

ఢిల్లీ: ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో తొలి అనధికారిక టెస్టును ఇండియా అండర్-19 టీమ్ మెరుగ్గా ఆరంభించింది. చెన్నైలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 13 ఏండ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 81 పరుగులు చేశాడు. దీనికి తోడు బౌలర్లు మహ్మద్ ఇనాన్ 3/48, సమర్థ్ నాగరాజ్ 3/49తో సత్తా చాటారు. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఆస్ట్రేలియా 71.4 ఓవర్లలో 293 పరుగులు స్కోరుకే ఆలౌట్ అయింది. ఐడన్ ఒకానో 61 పరుగులు, రిలీ కింగ్‌సెల్ 53 పరుగులు, క్రిస్టియన్ హోవె 48 పరుగులతో రాణించారు. తర్వాత బ్యాటింగ్‌కు ఇండియా 14 ఓవర్లలో 103 పరుగుల స్కోరుతో తొలి రోజు ఆటను ముగించింది. సూర్యవంశీతో పాటు, విహాన్ మల్హోత్ర బ్యాటింగ్‌లో 21 పరుగులతో క్రీజులో ఉన్నాడు.

# టెస్టు సిరీస్ భారత్ కైవసం

## 2-0తో క్లీన్‌స్వీప్

## బంగ్లాదేశ్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం




ఆట

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. 7 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై జయభేరి మోగించింది. తద్వారా మంగళవారం జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌తో 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఫలితంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని మరింత పదిలపరచుకుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనులో భాగంగా టీమిండియా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు ఆడింది. చెన్నై మ్యాచ్‌లో 280 పరుగులతో బంగ్లాను మొదటి టెస్టులో మట్టికరిపించి శుభారంభం అందుకున్న టీమిండియాను, ఐదు రోజుల పాటు జరగాల్సిన రెండో టెస్టుకు కాన్పూర్‌లో వరుణుడు వెంటాడాడు. వర్షం కారణంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్కు స్టేడియంతో తొలిరోజు కేవలం 35 ఓవర్లలో ఆట సాగగా, రెండు, మూడో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే రెండు మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్-బంగ్లా రెండో టెస్టు డ్రాగా ముగిసిపోతుందనుకునే సమయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ టీమిండియా బజ్‌బాల్ క్రికెట్‌ను తలదన్నే పార్ములాతో అద్భుతం చేసింది. వర్షం లేకపోవడం, మైదానం పొడిగా ఉండటంతో నాలుగో రోజును పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. కాగా బాంగ్లాదేశ్ సోమవారం తమ తొలి ఇన్నింగ్స్ స్కోరు 107/3ను మొదలుపెట్టగా, ఆది నుంచే భారత్ బౌలర్లు విజృంభించారు. బంగ్లాను 233 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత్ యువ పేసర్ ఆకాశ్ దీప్ బాంగ్లా ఓపెనర్లను ఔట్ చేయగా, పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా 3 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు కూల్చారు. స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ 2 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన రోహిత్ సేన ఆకాశమే హద్దుగా బంగ్లా బౌలింగ్‌ను చితకొట్టింది. సమయం లేదు మిత్రమా అన్నట్లుగా బజ్‌బాల్ క్రికెట్‌కే వణుకు పుట్టించే వేగంతో 50, 100, 200 పరుగుల మైలురాళ్లను దాటింది. వచ్చిన ప్రతీ బ్యాటరూ దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై వత్తిడి పెంచి వీలనైనన్ని పరుగులు పిండుకున్నారు. ఈ క్రమంలో 34.4 ఓవర్లలోనే 9 వికెట్లు నష్టానికి టీమిండియా 285 పరుగులు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ మీద 52 పరుగుల ఆధిక్యత సంపాదించింది. ఈ క్రమంలో బంగ్లా నాలుగో రోజే తమ రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టి సోమవారం నాటి ఆట పూర్తయ్యే సరికి రెండు వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది. ఇక ఆఖరి రోజు ఆలస్యానికి తావిస్తే మొదటికే మోసం వస్తుందని భావించిన టీమిండియా ఆది నుంచే వికెట్ల వేట మొదలుపెట్టింది. నైట్ వాచ్‌మన్ మొమినుల్ హక్ 2 వికెట్లు తీసి శుభారంభం అందించగా, క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 50 పరుగులు చేసే టప్పటికి ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదికారిగా మారే అవకాశం ఉన్న ముష్పికర్ రమీం 37 పరుగుల వద్ద బుమ్రా ఔట్ చేశాడు. మొత్తంగా బుమ్రా, అశూ, జడ్డూ 3 వికెట్లు కూల్చగా, ఆకాశ్ దీప్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతా కలిసి రెండో ఇన్నింగ్స్‌లో బాంగ్లాదేశ్‌ను 146 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో టీమిండియా తొలి న్నింగ్స్ మీద బంగ్లాదేశ్ ఆధిక్యం 94 పరుగులు కాగా, రోహిత్ సేన విజయ లక్ష్యంగా 95 పరుగులుగా మారింది. ఇక త్వరితగతిన మ్యాచ్‌ను ముగించాలని భావించిన టీమిండియా దూకుడుగానే ఛేంజింగ్ మొదలుపెట్టింది. దీంతో రోహిత్ శర్మ 8 పరుగులకే ఇనష్క్రమించగా, యశస్వి జైస్వాల్ 51 పరుగులతో మరోసారి ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. శుభ్‌మన్ గిల్ 6 పరుగులకే పరిమితం కాగా, కోహ్లీ 29 పరుగులతో అజేయంగా నిలిచాడు. రిషబ్ పంత్ ఫోర్ బాది విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో డ్రా అవుతుందని అందరూ ఊహించిన ఈ మ్యాచ్ టీమిండియా పక్కా ప్రణాళికతో గెలుపొందింది.

## అన్‌క్యాప్డ్ కోటాలో సీనియర్లు

## కోట్లు కురిపిస్తున్న ప్లేయర్లు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించిన మెగా వేలం త్వరలో జరగనుంది. కొత్త నిబంధనల మేరకు ఐపీఎల్ ఫ్రాంచైజీలు తమ టీముల్లోని ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు అనుమతినిచ్చింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కలిసి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో క్యాప్డ్ ప్లేయర్లు, అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా ఆడటానికి అవకాశం కల్పించింది. 2021లో రద్దు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ల విధానాన్ని ఈ ఐపీఎల్ సీజను నుండి మళ్లీ అమల్లోకి తెచ్చింది. ఇలా అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా వేలంలోకి వస్తే అటువంటి ఆటగాళ్లకు కనీసం కోటి రూపాయలుగా ఉంటుంది.గతఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూ, ఆ సమయంలో టీమిండియాకు ఆడని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్ట్‌లోని ప్లేయర్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. ఈ రూల్ టీమిండియాలోని ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇలా అటువంటి వారిలో లెజండరీ ఎంఎస్ ధోనితో పాటు, పలువురు ప్లేయర్లు కూడా అన్‌క్యాప్డ్ కోటాలో బరిలో దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ధోనీ చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. చెన్నైను ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపాడు. చివరిసారిగా 2019లో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ సెమీ ఫైనల్లో టీమిండియా తరపున ఆఖరి మ్యాచ్ ఆడాడు. తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పడంతో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలో ధోనీని చెన్నై సూపర్ కింగ్స్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకోనుంది. అలాగే టిమిండియా పేసర్ మోహిత్ శర్మ ఐపీఎల్ సీజన్ 2023 నుండి గుజరాత్ టైటాన్‌స తరపున ఆడాడు. ఆ సీజనులో డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి టీమ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ముఖ్యంగా మోహిత్ వేసిన స్లో బంతులకు బ్యాటర్ల పెద్ద షాట్లను ఆడేందుకు ఇబ్బందిపడ్డారు. ఈ పేసర్ టిమిండియా తరపున 2015లో ఆడినా ఆ తర్వాత భారత్ జట్టు జెర్సీ ధరించ లేదు. ఇక రైట్ ఆర్మ్ పేసర్ సందీప్ శర్మ ఐపీఎల్‌లో గత కొన్నేళ్లుగా కీలకంగా రాణిస్తున్నాడు. కొత్త బంతిని స్వింగ్ చేసి ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన సందీప్ అదరగొట్టాడు. ఈ ప్లేయర్ కూడా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ సందీప్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా తీసుకోనుంది. టీమిండియా తరపున లెగ్ స్పిన్నర్ పీయూశ్ చావ్లా గత రెండు ఐపీఎల్ సీజన్లలో ముంబాయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే టిమిండియా తరపున 2012లో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఇతరు కూడా అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోటాలో బరిలో దిగనున్నాడు. కాగా ఆల్ రౌండర్ విజయ్ శంకర్ గుజరాత్ టైటాన్స్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. 2019లో టీమిండియా తరపున చివరిసారిగా మ్యాచ్ ఆడాడు. తర్వాత అతడికి టీమిండియాలో చోటు దక్కలేదు. దాదాపు విజయ్ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడి 5 ఏళ్లు దాటిపోయింది. దీంతో అతను గుజరాత్ అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కేటగిరి కింద ఉంచుకోనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.